ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 22.12.2024 | సంపుటి : 11 సంచిక : 159 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్






## డ్రగ్స్ కలకలం

**హైదరాబాద్‌లో వరుసదాడుల్లో భారీగా మాదకద్రవ్యాల పట్టివేత**

**హైదరాబాద్(జనంసాక్షి):**మరికొద్ది రోజుల్లో న్యూఇయర్ రాబోతోండగా హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం రేపాయి. ఇటీవలి కాలంలో వరుసగా డ్రగ్స్ పట్టివేతలు కలకలం రేపుతున్నాయి. అయితే న్యూఇయరే టార్గెట్‌గా కొందరు డ్రగ్ ఫెడ్లర్లు.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగానికి ప్రయత్నిస్తుంటారు.

మిగతా 2లో..



## ఉద్రిక్తంగా తైవాన్ జలసంధి

**అమెరికా భారీ రక్షణ సాయం**

**తైపీ(జనంసాక్షి):**త్వరలో అమెరికా అధ్యక్షపదవి నుంచి వైదొలగనున్న బైడెన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ద్వీప దేశం తైవాన్‌కు భారీ రక్షణ సాయం అందించాలని బైడెన్ ప్రభుత్వం నిర్ణయించిందిఈ మేరకు 571.3 మిలియన్ డాలర్ల

మిగతా 2లో..

## తొక్కిసలాటకు కారణమై.. ఓ కుటుంబంలో విషాదం నింపి..

# పరామర్శకు సమయంలేదా?

### మానవత్వం లేకుండా రోడ్‌షోగా వెళతారా..!

**'రీల్' హీరోపై మండిపడ్డ సీఎం రేవంత్**

- హీరోయిజం అంటే తెరపైన కాదు.. నిజజీవితంలో చూపాలి
- సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటన ఎంతో కలిచివేసింది
- హీరోలను అరెస్టు చేయకుండా ఏమైనా చట్టాలు ఉన్నాయా..?
- తల్లి చనిపోయి.. కుమారుడు ఆస్పత్రిలో ఉంటే కనీసం ఒక్కరూ చూడలేదు
- అసెంబ్లీలో ఘటనపై చర్చ సందర్భంగా భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి



**నల్లగొండ(జనంసాక్షి):** కొన్నికొన్ని సంఘటనలు చూస్తే మనసు చలించిపోతుందని, అసలు సమాజం ఎటువైపు పోతుందని బాధేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీలో సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అసెంబ్లీ సమావేశంలో భాగంగా పుష్పా-2 సినిమా బెన్‌ఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రస్తావన సందర్భంగా సీఎం మాట్లాడారు. పుష్పా-2కు సంబంధించి టిక్కెట ధరలు విషయంలో, బెన్‌ఫిట్ షోకు సంబంధించి ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. కానీ బెన్‌ఫిట్ షోకు వస్తే జనం కిక్కిరిసి ఉంటారని, కనీసం జ్ఞానం లేకుండా లేకుండా, పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకుండా థియేటర్‌కు రావడంతో ఒక మహిళ చనిపోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మార స్థితిలో ఉన్నాడని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో..

### డిసెంబర్ నెల అత్యంత ప్రాధాన్యం

ఏసు ప్రభువు జన్మించిన.. సోనియా గాంధీ పుట్టిన నెల

ఎల్బీస్టేడియంలో ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్



2లో

**గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా...**

## రాళ్లూరప్పలకు రైతుభరోసా ఇవ్వం

- కేవలం అర్హులైన రైతులకే పథకం వర్తింపు
- సంక్రాంతి తరవాత పథకాన్ని అమలు చేస్తాం
- అప్పులతో రాష్ట్రాన్ని దివాళా తీయించిన కేసీఆర్
- పదేళ్ల పాలనలో వెయ్యేళ్ల సంపాదన
- అబద్దాలతో ప్రజలను మోసం చేసిన ఘనుడు
- కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం కట్టారు
- ఆర్థిక విధ్వంసంతో అభివృద్ధికి పాతర
- రైతుభరోసాపై చర్చలో బిఆర్ఎస్‌ను కడిగేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** రైతులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా అర్హులైన రైతులందరికీ భరోసా కల్పిస్తామని ప్రకటించారు. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉందన్నారు. భూమి చుట్టూనే రైతు జీవితం, వారి కుటుంబాలు ఆధారపడి

మిగతా 2లో..

**తెలంగాణోళ్లు సినిమాలు చూడాలా.. వద్దా..?**

## షూటింగ్‌లకు ఏపీకి రండి..

తెలంగాణ దర్శక, నిర్మాతలకు ఏపీ డిప్యూటీసీఎం పవన్ కల్యాణ్ పిలుపు



**అమరావతి(జనంసాక్షి):** తెలంగాణలో సినిమా పరిశ్రమపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో కలకలం రేపుతుండగా మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌షూటింగ్‌లకు ఏపీకి రావాలని పిలుపునివ్వడం ప్రాధాన్యత సంతరించు కుందిపుష్ప -2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్‌లో బెనిఫిట్

మిగతా 2లో..

## తెలంగాణలో ఇకపై బెనిఫిట్ షోలు రద్దు

టిక్కెట్ల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరణ

రేవతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆర్థిక సాయం

అసెంబ్లీలో ప్రకటించిన కొమటిరెడ్డి వెంకటరెడ్డి

ఆస్పత్రిలో బాలుడి తండ్రిని పరామర్శించిన మంత్రి



**హైదరాబాద్(జనంసాక్షి):**సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షలు అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ..

మిగతా 2లో..

## రైతుబంధు ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర

అందుకే పథకంపై ప్రభుత్వం లేనిపోని అసత్య ప్రచారాలు చేస్తోంది

24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే రాజీనామా చేస్తా .. సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్




**హైదరాబాద్(జనంసాక్షి):** రైతులకు ఇచ్చే రైతు బంధ పథకంలో వివిధ కారణాలతో ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకం లబ్ధిదారులకు ఉన్నది ఉన్నట్టు ఇచ్చే ఉద్దేశం ఉంటే రైతుబంధుపై చర్చ ఎందుకు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నిలదీశారు. రైతుభరోసాపై ప్రభుత్వం చేపట్టిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు.

మిగతా 2లో..

## మళ్లీ జీఎస్టీ బాదుడు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**రాజస్థాన్ లోని జైసల్మేర్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బీమా ఉత్పత్తులకు జీఎస్టీ కి సంబంధించిన నిర్ణయంపై చర్చను వాయిదా వేశారు. అనంతరం పన్నుల ఫ్రేమ్ వర్క్ కు పలు అప్ డేట్స్ ను ప్రవేశపెట్టారు. 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వివిధ రంగాలలో పన్ను రేట్లను సర్దుబాటు చేశారు. యూజ్డ్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలపై చిన్న పెట్రోల్/డీజిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా పాత, ఉపయోగించిన కార్ల అమ్మకాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది ఉప్పు, మసాలాలతో కూడిన పాప్ కార్న్ (అన్ ప్యాకేజ్డ్ అయితే) 5% జీఎస్టీ





ని, ప్రీ-ప్యాకేజ్డ్ పాప్ కార్న్ పై 12% జీఎస్టీ, క్యారమెల్-కోటెడ్ పాప్ కార్న్ పై 18% పన్ను విధించాలని నిర్ణయించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ తుది వినియోగంతో సంబంధం లేకుండా జీఎస్టీ రేటును మునుపటి 18% నుండి 5% కు తగ్గించారు. ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఎసిసి) బ్లాక్స్: 50% కంటే ఎక్కువ ఫ్లైయాష్ ఉన్న ఏసీసీ బ్లాకులపై ఇప్పుడు 18% నుండి 12 శాతానికి తగ్గించారు. వివిధ వస్తు వులపై పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలని సిఫార్సు చేసింది. హానికరమైన పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై పన్ను

**పలు వస్తువులపై భారీగా పెరిగిన ట్యాక్స్**
**పాత కార్ల అమ్మకాలపై 18శాతం పెంపు**
**పాప్‌కార్న్‌పై కొత్త పన్ను రేట్ల విధింపు**

- రూ.1500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ
- ఆపై రూ.10వేల వరకు వస్త్రాలపై 18% ..
- అంతకంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% పన్ను
- షూస్, వాచీలపై 28%కి పెంచాలని సిఫార్సు
- ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పై 5%కి తగ్గించే యోచన
- సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై 5%కి తగ్గించాలని సిఫార్సు
- బడ్జెట్‌పై కేంద్రం కేంద్రప్రభుత్వం ముమ్మర కసరత్తు..
- 2025-26 సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన
- రాజస్థాన్‌లో కేంద్రమంత్రి నిర్మల అధ్యక్షతన సమావేశం

రేటును 28% నుంచి 35%కి పెంచాలని ప్రతిపాదించింది. అదేవిధంగా దుస్తులపై ప్రతిపాదిత కొత్త రేట్లు ఈ కింది విధంగా ఉండనున్నాయి. రూ. 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ, రూ.1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ, రూ.10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ, రూ.1,500 పైబడిన షూస్, రూ.25,000 పైబడిన వాచీలపై పన్ను రేటును 18% నుంచి 28%కి పెంచాలని సిఫార్సు చేసింది. నిత్యావసర వస్తువులపై పన్ను భారాన్ని తగ్గించాలని కూడాజీఓఎం సిఫార్సు చేసింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ లేదా

మిగతా 2లో..

## భారాస పనులకు సీఎం ప్రారంభోత్సవాలు

ఏడాది పాలనలో కాంగ్రెస్ గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది: హరీశ్‌రావు



**హైదరాబాద్(జనంసాక్షి):** అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఒక్క నిజం కూడా చెప్పలేదని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అబద్ధాలు చెప్పడంలో సీఎం..గిన్నిస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కారని ఎద్దేవా చేశారు. రెండు గంటల సీఎం ప్రసంగంలో రైతుభరోసా ఎప్పుడిస్తారో చెప్పలేదన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి గంగుల కమలాకర్, పార్టీ నేతలతో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. "రూ.2 లక్షలపైన ఉన్న వడ్డీని చెల్లించండి.. రుణమాఫీ వర్తిస్తుందని సీఎం చెప్పారు. సీఎం మాటలు నమ్మి ఎంతో మంది రైతులు రూ.2లక్షలకు పైన ఉన్న అప్పును చెల్లించారు. అయినా.. ఎవరికీ రైతు రుణమాఫీ వర్తించలేదు. సభలో విపక్షాలకు మైక్ ఇవ్వకుండా సీఎం అబద్ధాలు చెప్పారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది. భారాస ప్రభుత్వం పూర్తి చేసిన పనులకు ఈ సీఎం..

మిగతా 2లో..



## ట్రూడోపై అవిశ్వాసానికి..

**అంతా సిద్ధం**

**ఒట్టావా(జనంసాక్షి):**కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోను ఖలిస్థానీ మద్దతుదారు, నేషనల్ డెమోక్రటిక్ పార్టీ (ఎన్‌డీపీ) నేత జగ్మీత్‌సింగ్ మరో షాకిచ్చారు.ట్రూడో లిబరల్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని పేర్కొన్నారు. కెనడియన్లను ఉద్దేశిస్తూ ఆయన ఓ లేఖ రాసి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'జస్టిన్ ట్రూడో ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించడంలో విఫలమయ్యారు. ప్రజల కోసం కాకుండా.. శక్తిమంతుల కోసం పనిచేస్తున్నారు. ఈ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఎన్‌డీపీ సిద్ధంగా ఉంది. కెనడియన్లకు తమ కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకొనే అవకాశం కల్పిస్తాం. హౌస్ ఆఫ్ కామన్స్ తదుపరి సమావేశంలో అవిశ్వాస

మిగతా 2లో..

## రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు

కజాన్ విమానాశ్రయం తాత్కాలికంగా మూసివేత

అమెరికా డబ్ల్యూటీసీ సెంటర్ ఘటనను తలపించిన దాడులు

**మాస్కో(జనంసాక్షి):**రష్యాలోని కజాన్ నగరంపై శనివారం ఉక్రెయిన్ డ్రోన్లతో దాడులకు పాల్ప డినట్లు అంతర్జాతీయ వార్తా సంస్థలు వెల్లడించాయి. నగరంలోని పలు నివాస సముదాయాలపై ఎనిమిది డ్రోన్ దాడులు జరిగినట్లు గుర్తించామని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో కజాన్‌లోని విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు రష్యా ఏవియేషన్ వాచ్‌డాగ్ రోసావియాట్సియా ప్రకటించింది. విమానాల రాకపోకలను సైతం నిలిపివేసినట్లు పేర్కొంది. ఉక్రెయిన్ ప్రయోగించిన పలు డ్రోన్‌లను కూల్చివేశామని..నివాస సముదాయాలపై జరిగిన దాడుల్లో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని స్థానిక అధికారులు పేర్కొన్నారు.కాగా



కొద్ది రోజులుగా రష్యా వరుస దాడులతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడుతోంది. ఇటీవల 93 క్రూజ్, బాలిస్టిక్ క్షిపణులు, 200లకు పైగా డ్రోన్లతో ఉక్రెయిన్‌పై దాడులకు దిగింది. వాటిలో 72 డ్రోన్లను

మిగతా 2లో..



## కోటాలో కొనసాగుతున్న మరణ మృదంగం


**తాజాగా మరో విద్యార్థి బలవన్మరణం**

**ఈ ఏడాదిలో 17కి చేరిన మరణాల సంఖ్య**

**కోటా(జనంసాక్షి):** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. ఐఐటీ- జేఈఈకి సిద్ధమవుతున్న ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు.ఈ ఏడాది ఇది

మిగతా 2లో..

## టెల్‌అవీవ్‌పై హౌతీల క్షిపణిదాడులు



విఫలమైన ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థ

**జెరూసలెం(జనంసాక్షి):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఇజ్రాయెల్- హమాస్ ల మధ్య ప్రారంభమైన పోరు క్రమంగా విస్తరిస్తోంది.రోజుకో దాడి, ప్రతి దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. గురువారం యెమెన్‌పై ఇజ్రాయెల్ దళాలు వైమానిక దాడులు చేశాయి. దీనికి బదులుగా నేడు హౌతీ తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌పై ప్రొజెక్టైల్ క్షిపణిని ప్రయోగించారు. అయితే ఆ క్షిపణిని అడ్డుకోవడంలో తాము విఫలమవడం వల్ల 14 మందికి తీవ్ర గాయాలైనట్లు ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పేర్కొంది.గాజాలో యుద్ధం మొదలైనప్పటినుంచి

మిగతా 2లో..

## కేజ్రీవాల్‌కు భారీ షాక్

**మాజీ సీఎంను విచారించేందుకు ఈడీకి గవర్నర్ అనుమతి**

**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్ తగిలింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీని విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో డిసెంబర్ 5న మాజీ సీఎంను విచారించేందుకు ఈడీ అనుమతి కోరగా.. అందుకు ఎల్జీ తాజాగా పర్మిషన్ ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఎల్జీ కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసినట్లు సదరు వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మే 10 నుంచి జూన్ 1 వరకు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరైంది. జూన్ 2న ఆయన మళ్లీ జైలులో లొంగిపోగా, జూన్ 20న ట్రయల్ కోర్టులో బెయిల్ దక్కింది. బెయిల్‌ను ఈడీ సవాల్ చేయడంతో జూన్ 25న హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. జూన్ 26న ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. జూలై 12న ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ సీబీఐ

మిగతా 2లో..



## కువైట్ పర్యటనలో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ప్రధాని మోదీ రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లారు. భారత్, గల్ఫ్ దేశాల మధ్య శాంతి, భద్రత, స్థిరత్వం ముఖ్యమన్నారు. సిరియాలో అసద్ బాషర్ ప్రభుత్వం నిర్వీర్యం కావడం, గాజాలో ఇజ్రాయిల్ దాడులు పెంచిన నేపథ్యంలో.. ప్రధాని మోదీ గల్ఫ్ పర్యటన చేపట్టడం ఆసక్తిని పెంచింది. కువైట్ టాప్ నేతలతో చర్చలు జరపనున్నామని, రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని

మిగతా 2లో..

# ఉమామహేశ్వర ప్రాజెక్టును నిలిపివేయాలని రైతుల ఆవేదన

- ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండించిన ముంపు బాధిత రైతులు
- కృష్ణానది జలాలు మాకొద్దు మా భూములు మాకు ముద్దు



**అచ్చంపేట డిసెంబర్ 21 (జనంసాక్షి)** నియోజకవర్గ పరిధిలోని బల్మూరు మండలానికి చెందిన ఉమామహేశ్వర ప్రాజెక్టు కు దళిత వర్గాల భూములను బలవంతంగా లాక్కొని ప్రాజెక్టు నిర్మాణం చేయమని ఎవరు చెప్పారు.. ఆ ప్రాజెక్టు నిర్మాణ సర్వే పనులు పూర్తయ్యాయి ప్రాజెక్టును త్వరలో నిర్మిస్తామని, అందుకు రైతులందరూ సుముఖంగా ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రెండు రోజుల క్రితం బల్మూరు లో ఒక నాయకుని ఇంటి వద్ద చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రాజెక్టు ముంపు బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం బల్మూరు మండల కేంద్రానికి చెందిన సుమారు 100 మందికి పైగా రైతులు గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద బయటయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా టెండర్లను ఉపసంహరణ జరిగిందని ఈ క్రమంలోనే నాగర్ కర్నూలు జిల్లాలో కూడా ఏడువేల కోట్ల టెండర్లను రద్దు చేసిందని, కానీ స్థానిక ఎమ్మెల్యే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆంజనేయస్వామి ఆలయంలో ఉమామహేశ్వర ప్రాజెక్టు ముంపులో మీ భూములు కోల్పోకుండా నేను రైతులకు హామీ ఇచ్చి ప్రమాణం చేసిన విషయాన్ని మర్చిపోయి... ఆ రైతులకు అన్యాయం చేయాలని నిర్ణయాలు తీసుకోవడం ఎమ్మెల్యే పునరాలోచన చేయాలని రైతులు కోరారు.

**కృష్ణానది జలాలు మాకొద్దు మా భూములు మాకు ముద్దు..**


రైతులు సమ్మతంగా ఉన్నారని అబద్ధ ప్రచారాన్ని చేస్తూ ఈ ఉమామహేశ్వర ప్రాజెక్టుతో బల్మూరు అనంతవరం మైలారం గ్రామాలకు చెందిన 50% ఎస్సీ ఎస్టీల భూములు 20% బీసీల అభూములు ఇతర వర్గాలకు చెందిన 10 శాతం అంటే దాదాపు బీద బడుగు రైతుల భూములు సర్వం కోల్పోతున్నారని కావున ఆ కృష్ణా నది నీళ్లు మాకు వద్దు.. మా భూములు మాకే ముద్దు భూములు కోల్పోకుండా ప్రతాన్మయ ఏర్పాట్లతో మరోసారి సర్వే చేసి స్థానిక ఎమ్మెల్యే రైతులకు అండగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం నాలుగు టిఎంసిల ద్వారా 4.5 యొక్క లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పినప్పటికీ ఈ ప్రభుత్వం 3.7 టిఎంసిలను కేవలం 50 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందని ప్రకటిస్తూ.. మా మూడు గ్రామాల రైతులకు అన్యాయం చేసేందుకు ఈ ప్రభుత్వం చేసే కుట్రలు వెనక్కి తీసుకోవాలని వారు ఆరోపించారు. ఉమామహేశ్వర ప్రాజెక్టును 0.6 టీఎంసీలకు గొలుసుకట్టు కాలువల ద్వారా చెరువులకు నిరంధించి సులభంగా సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు.

**ఎమ్మెల్యేకు దండం మా ప్రాణాలు కాపాడండి..**

ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఉమామహేశ్వర ప్రాజెక్టు ముంపు రైతులు అందరం మీకు చేతులెత్తి దండం పెడుతున్నాము.. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి మా ప్రాణాలను కాపాడాలని... మా ప్రాణాలు పోయిన ఊరుకోం పోరాటానికి సిద్ధమవుతామని మరో లగచర్ల గ్రామ మాదిరిగా పిల్లాపాపలతో ఉద్యమానికి పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతులు ఇంద్రారెడ్డి,సీతారాంరెడ్డి , రఘుమారెడ్డి, చంద్రయ్య, కాశమ్మ, లింగమ్మ, వెంకటమ్మ, , బక్కమ్మ, పుష్పమ్మ. పిట్టల బాలమ్మ లతోపాటుబాధిత రైతులు పాల్గొన్నారు.

# స్వీట్ షాపులోకి దూసుకెళ్లిన డీసీఎం వ్యాన్

- ముగ్గురు మృతి



**నల్లగొండ, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** నల్లగొండ జిల్లా దేవరకొండలో రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున దేవరకొండ శివార్లలోని పెద్ద దర్గా వద్ద వేగంగా దూసుకొచ్చిన డీసీఎం అదుపుతప్పి స్వీట్ షాప్‌లోకి దూసుకెళ్లింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతులను అబ్దుల్ ఖాదర్, హాజీ, నబీనగా గుర్తించారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణంగా తెలుస్తున్నది. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**సత్యసాయి జిల్లాలో..**

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలో శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోగా, మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. గుడిబండ, అమరాపురం మండలాలకు చెందిన 14 మంది మినీ వ్యాన్‌లో ఇటీవలే తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. మళ్లీ తమ స్వగ్రామాలకు తిరిగి వస్తున్న క్రమంలో శనివారం తెల్లవారుజామున.. మడకశిర మండలం బుళ్లసముద్రం వద్ద ఆగి ఉన్న లారీని వారి వాహనం ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్‌లో ప్రయాణిస్తున్న 14 మందిలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను బెంగళూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. క్షతగాత్రుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. క్షతగాత్రుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## మర్రి జనార్దన్‌రెడ్డి ఇంట్లో విషాదం



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఇంట్లో విషాదం నెలకొన్నది. ఆయన తండ్రి మర్రి జంగిరెడ్డి (80) తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన జూబ్లీహిల్స్‌లోని అపోలో దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి వారి స్వగ్రామం తిమ్మాజీపేట మండలం నేరేళ్లపల్లికి తీసువెళ్లనున్నారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## కానిస్టేబుల్ ఇంట్లో 40 కేజీల వెండి లభ్యం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 21 (జనంసాక్షి) :** మధ్యప్రదేశ్‌లోని భూపాల్‌లో భారీగా వెండి స్వాధీనం చేసుకున్నారు. లోకాయుక్త జరిపిన తనిఖీల్లో సుమారు 40 కిలోల వెండి లభ్యమైంది. రవాణా శాఖలో కానిస్టేబుల్‌గా చేసిన వ్యక్తి ఇంట్లో లోకాయుక్త తనిఖీలు చేపట్టింది. అయితే ఆ సెర్చ్‌లో వెండి చిక్కింది. దీంతో పాటు కొంత నగదును కూడా సీజ్ చేశారు.

## అరబిష్ భాషలో రామాయణం, మహాభారతం

- కువైట్‌లో బుక్ రిలీజ్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 21 (జనంసాక్షి) :** భారతీయ ఇతిహాస గ్రంథాలు రామాయణం, మహాభారతం పుస్తకాలను అరబిష్ భాషలో తర్జుమా చేశారు. ఆ ట్రాన్స్‌లేట్ చేసిన పుస్తకాలను కువైట్‌లో ఇవాళ ప్రచురణకర్తలు ప్రదర్శించారు. ప్రధాని మోదీ కువైట్‌లో పర్యటిస్తున్న నేపథ్యంలో.. ఆ రెండు బుక్స్‌ను పబ్లిషర్స్ మీడియాకు ప్రజెంట్ చేశారు. రామాయణం, మహాభారత గ్రంధాలను అరబిక్ భాషలో రాసేందుకు రెండు ఏళ్లు పట్టినట్లు బుక్ పబ్లిషర్స్ పేర్కొన్నారు. రెండు పుస్తకాల నుంచి భారతీయ సంస్కృతిని అర్థం చేసుకున్నట్లు ట్రాన్స్‌లేటర్ తెలిపారు.

## ఉజ్జయిని మహాకాళేశ్వర దేవాలయంలో విషాదం

**భువనేశ్వర్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గల ఉజ్జయిని మహాకాళేశ్వర దేవాలయంలో విషాదం చోటు చేసుకుంది. ఆలయంలోని ఫుడ్ సెంటర్ లో గల యంత్రంలో దుపట్టా చిక్కుకుని మహిళ మృతి చెందింది. శనివారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రజనీ ఖత్రీ అనే 30 ఏళ్ల మహిళ శనివారం ఉదయం ఆలయంలోని అన్న క్షేత్రంలోగల వంటగదిలో పనిచేస్తోంది. ఆ సమయంలో ఆమె మెడకు ఉన్న దుపట్టా బంగాళాదుంపలు కట్ చేసే యంత్రంలో చిక్కుకుపోయింది. అనంతరం దుపట్టా ఆమె మెడకు బిగుసుకుపోవడంతో ఊపిరాడక ప్రాణాలు కోల్పోయింది. గమనించిన సిబ్బంది రజనీ ఖత్రీని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. నివేదిక తర్వాత ఆమె మృతికి గల కచ్చితమైన కారణాలు వెల్లడవుతాయని అధికారులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందే

- మండలి చైర్మన్

**హైదరాబాద్,డిసెంబర్ 21 (జనంసాక్షి) :** భూభారతి బిల్లుపై స్వల్పకాలిక చర్చ జరుగుతున్నది. ఈ సందర్భంగా భూభారతి చట్టం అమల్లోకి రాకముందే పేపర్లలో ప్రకటనలు వచ్చాయని విపక్ష సభ్యులు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దృష్టి తీసుకొచ్చారు. అదేవిధంగా ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి చైర్మన్ సూచించారు. అదేవిధంగా ప్రొటోకాల్ అమలులో అలసత్వం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రొటోకాల్‌పై ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కాగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 2024 బిల్లును, తెలంగాణ పంచాయతీరాజ్ బిల్లును మండలిలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ప్రస్తుతం రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ కొనసాగుతున్నది.


# టవర్ ఎక్కిన హోంగార్డు

- ఎన్నికల హామీని నెరవేర్చాలంటూ డిమాండ్



**హైదరాబాద్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి తమకు ఉద్యోగాలివ్వాలని ఓ మాజీ హోంగార్డు ఆందోళనకు దిగారు. స్పష్టమైన హామీ ఇచ్చేవరకు దిగేది లేదంటూ హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియం వద్ద టవర్‌పైకి ఎక్కి భీష్మించుకు కూర్చున్నారు. రోడ్డుమీద పడ్డ తమ జీవితాలను ఆదుకోవాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో హోంగార్డుగా విధులు నిర్వహించిన వీరాంజనేయులు.. టవరెక్కి ఆందోళనకు దిగారు. తాను ఉమ్మడి రాష్ట్రంలో విధులు నిర్వహించానని చెప్పారు. 250 మంది హోంగార్డులను సమైక్య పాలకులు అన్యాయంగా తొలగించారని తెలిపారు. పదేండ్లపాటు విధులు నిర్వహించామని వెల్లడించారు. అప్పట్లో అన్ని డిపార్ట్‌మెంట్లలో విధులు నిర్వహించామని, తమకు గుర్తింపుగా సర్టిఫికెట్లు, బ్యాంక్ అకౌంట్లు, హెల్త్ కార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. అప్పట్లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని తమపై కక్షగట్టిన ప్రభుత్వం విధుల నుంచి తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే అధికారంలోకి రాగానే తమను విధుల్లోకి తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. ఏడాది గడుస్తున్నా తమను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. తమ గురించి అసెంబ్లీలో చర్చించాలని, తొలగించిన 250మంది హోంగార్డులను విధుల్లోకి తీసుకొని తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# కేటీఆర్‌కు చెక్ పెట్టేందుకు హరీశ్‌ను వాడుకుంటున్నారా?



**హైదరాబాద్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** సిఎం రేవంత్ రెడ్డి కేటీఆర్- హరీశ్‌రావు మధ్య చీలిక తెచ్చే ఆట మొదలు పెట్టారా? హరీశ్ రావుతోనే కేటీఆర్‌కు చెక్ పెట్టే ప్లాన్ వేస్తున్నారా? అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం? హరీశ్‌రావు కోరిక మేరకే ఒఆర్‌ఆర్ లీజ్ టెండర్ల విచారణ జరిపిస్తున్నారా.? రేవంత్ వాఖ్యల వెనుక వ్యూహం అదేనంటూ పొలిటికల్ సర్కిల్స్‌లో పుకార్లు చక్కర్లు కొడుతోంది. ఏడాది క్రితం వరకు తిరుగులేని పార్టీగా ఉన్న బీఆర్‌ఎస్ ఇప్పుడు అష్టకష్టాలను ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయం, ఆ తర్వాత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వలసలు.. వరుస ఎదురుదెబ్బలతో గులాబీ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు కేసులు, విచారణలు కూడా విరుచుకుపడుతున్నాయి.

గులాబీ బాస్ కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారు. పీకల్లోతు కష్టాల్లో ఉన్న కారు స్టీరింగ్‌ను కేటీఆర్ తన చేతుల్లోకి తీసుకున్నారు. ఇంతలో ఈ-కారు రేస్ కేసు స్పీడ్ బ్రేకర్‌లా అడ్డొచ్చిపడింది. ఈ-కారు రేసును మించిన వేగంతో కేసు దర్యాప్తు మొదలైంది.. కేటీఆర్‌ను ఎ-1 గా చేర్చి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసింది ఏసీబీ. మరోవైపు ఈడీ కూడా రంగంలోకి దిగి వివరాలు ఇవ్వాలంటూ ఏసీబీకి లేఖ పంపించింది. ఈ పరిణామాలు చూస్తుంటే.. ఏ క్షణంలోనైనా కేటీఆర్ అరెస్ట్ కావచ్చనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఓ వైపు ఈ-కారు రేస్ కేసు రైజింగ్‌లో ఉన్న టైమ్‌లో హఠాత్తుగా ఔటర్‌రింగ్ రోడ్డు లీజు టెండర్ల అంశం తెరపైకి రావడంతో రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఔటర్ రింగ్ రోడ్డును గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేవలం 7వేల కోట్ల రూపాయలకు ఓ ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ అంశంపై విచారణ జరిపిస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో ఇది ఎక్కడికీ దారితీస్తోందోనన్న చర్చ జరుగుతోంది. ఒ.ఆర్.ఆర్ లీజ్ టెండర్లపై విచారణ జరిపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి పదే పదే హరీశ్‌రావు పేరును ప్రస్తావించడమే బిగ్ డిబేట్ పాయింట్‌గా మారింది. హరీశ్‌రావు కోరిక మేరకే ఒ.ఆర్.ఆర్ టెండర్లపై సిట్ విచారణ జరిపిస్తామని నొక్కి మరీ చెప్పడం వెనుక రేవంత రెడ్డి ఆంతర్యమేంటనే చర్చ పొలిటికల్

సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది.. ఓఆర్‌ఆర్ లీజుపై అభ్యంతరాలుంటే.. రద్దు చేయండని హరీశ్‌రావు కామెంట్ చేస్తే.. హరీశ్‌రావు కోరిక మేరకు విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చెప్పడంలో ఏదో స్టాట్రజీ ఉందనే అనుమానాలు బీఆర్‌ఎస్ కేడర్‌ను వెంటాడుతున్నాయి. సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యల్ని రాజకీయ వర్గాలు గుర్తు చేసుకుంటున్నాయట. తెలంగాణలో కేసీఆర్ ఉనికి లేకుండా చేస్తామని.. కేసీఆర్‌ను రాజకీయంగా మర్చిపోయేలా చేస్తామని రేవంత్ రెడ్డి చాలాసార్లు అన్నారు. హరీశ్‌రావును వాడుకొనే కేటీఆర్‌కు చెక్ పెడతామని హింట్ కూడా ఇచ్చారు. ఇప్పుడు హరీశ్‌రావు కోరిక మేరకే అని అనడంతో.. అప్పటి రేవంత్ మాటల్ని రివైండ్ చేసుకుంటున్నారట. చెప్పినట్టే.. హరీశ్‌రావును వాడుకొని రేవంత్ తన పొలిటికల్ గేమ్ స్టార్ట్ చేశారనే చర్చ ఊపందుకుంది. బావ-బావమరుదులకు మధ్య మనస్పర్ధలు సృష్టించే రాజకీయ చదరంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి మొదలు పెట్టారన్న టాక్ వినిపిస్తోంది. ఔటర్‌రింగ్ రోడ్డు లీజ్ టెండర్లు హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో జరిగాయి. అప్పుడు కూడా మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నారు. కాబట్టి ఒ.ఆర్.ఆర్ టెండర్ల తీగ లాగితే.. అది మళ్లీ కేటీఆర్‌కే ఉచ్చులా బిగుసుకునేలా చేస్తుందని టాక్.

# విరాట్ కోహ్లీకి చెందిన పబ్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందిన ఓ పబ్‌కు అధికారులు నోటీసులు జారీ చేశారు. బెంగళూరులోని ఎమ్‌జీ రోడ్డులో ఉన్న కోహ్లీకి చెందిన వన్ 8 కమ్యూన్ పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహానగర పాలిక అధికారులు గుర్తించారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం సమీపంలోని ఎమ్‌జీ రోడ్డులో గల రత్నం కాంప్లెక్స్‌లో ఆరవ అంతస్తులో ఉన్న ఈ రెస్టారెంట్ అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ సహా ఎలాంటి అనుమతులూ లేకుండానే నిర్వహిస్తున్నారని సామాజిక కార్యకర్త వెంటకేష్ బెంగళూరు సివిల్ బాడీకి ఫిర్యాదు చేశారు. ఫైర్ సేఫ్టీ చర్యలు లేకపోవడం వల్ల ప్రమాదం పొంచి ఉందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరిపిన బీబీఎంపీ అధికారులు.. ఆ ఫిర్యాదు నిజమేనని తేల్చారు. ఈ మేరకు నవంబర్ 29న కోహ్లీకి చెందిన ఆ పబ్‌కు నోటీసులు జారీ చేశారు. అయితే, పబ్ యాజమాన్యం నోటీసులకు స్పందించకపోగా దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో విఫలమైంది. దీంతో అధికారులు కోహ్లీ పబ్‌పై మరోసారి చర్యలకు పూనుకున్నారు. ఈ మేరకు తాజాగా నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లోగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన ఎన్‌వోసీని సమర్పించాలని ఆదేశించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, ఈ ఏడాది జులైలో కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదైన విషయం తెలిసిందే. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఏడో రోజు ప్రారంభమైన శాసన సభ సమావేశాలు

- రైతు భరోసాపై చర్చ



**హైదరాబాద్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** ఏడో రోజు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటలకు శాసనసభ ప్రారంభం కాగా, స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ ప్రారంభించారు. రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు. శాసనమండలి ముందుకు నాలుగు సవరణ బిల్లులు వచ్చాయి. జీహెచ్‌ఎంసీ, మున్సిపాలిటీల సవరణ బిల్లులు, పంచాయతీ రాజ్ సవరణ బిల్లు, భూ భారతి సవరణ బిల్లులు వచ్చాయి. ఇక హైదరాబాద్ అభివృద్ధిలో ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. హైదరాబాద్‌లో ఏడాదిలో మౌలిక వసతుల కల్పనపై చర్చించాలని తీర్మానం ఇచ్చింది. మహాలక్ష్మీ పథకంపై చర్చించాలని బీజేపీ వాయిదా తీర్మానం ఇచ్చింది.

# రాబిన్ ఊతప్పకు అరెస్ట్ వారెంట్

- పీఎఫ్ అంశంపై మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు



**బెంగుళూరు, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్పకు అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు పీఎఫ్ ఇచ్చే అంశంలో అతను మోసానికి పాల్పడినట్లు తేలింది. అతనికి చెందిన బట్టల కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల ఖాతాల్లోకి పీఎఫ్ జమ చేయలేదు. అయితే 27వ తేదీ వరకు అతని టైం కల్పించారు. ఒకవేళ 24 లక్షల బకాయి చెల్లించకుంటే అతన్ని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి. బెంగుళూరుకు చెందిన సెంటౌరస్ లైఫ్ స్టయిల్ బ్రాండ్స్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నాడు. ఆ కంపెనీ సుమారు 24 లక్షలు చెల్లించాల్సి ఉంది. కానీ ఆ డబ్బులు అతను చెల్లించలేదని ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ సదాక్షరి గోపాల్ రెడ్డి తన అరెస్టు వారెంట్‌లో పేర్కొన్నారు. డిసెంబర్ నాలుగవ తేదీన ఆ వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు చెందిన పీఎఫ్ అమౌంట్‌ను విత్‌డ్రా చేసినట్లు ఊతప్పపై ఆరోపణలు ఉన్నాయి. అయితే అతను ఉద్యోగుల అకౌంట్లలోకి నిధులను డిపాజిట్ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. పేద కార్మికుల పీఎఫ్ అకౌంట్లను సెటిల్ చేయని ఊతప్పను అరెస్టు చేయాలని లేఖలో కోరారు. భారత జట్టు తరపున 59 అంతర్జాతీయ మ్యాచ్‌లను ఆడాడు. ఐపీఎల్‌లో అతను పాపులర్ ప్లేయర్. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఊతప్ప 1183 రన్స్ చేశాడు. దాంట్లో ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్



- బీజేపీలోకి కీలక నేతలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** అసెంబ్లీ ఎన్నికల ముందు దేశ రాజధాని ఢిల్లీలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలు బల్బీర్ సింగ్, సుఖ్‌బీర్ దలాల్ రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ, పార్టీ జనరల్ సెక్రెటరీ ఆశీశ్ సూద్, కేంద్ర మంత్రి హర్ష మల్హోత్ర సమక్షంలో ఆ ఇద్దరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బల్బీర్ సింగ్ ఏకంగా ఆరు పర్యాయాలు ఢిల్లీ సిక్ గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. బీజేపీ ప్రభుత్వం తన సూచనను పరిగణలోకి తీసుకోవడం లేదని, ఢిల్లీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే స్కూళ్లలో పంజాబీ టీచర్‌లను నియమించడం లేదని ఆయన ఆరోపించారు. ఢిల్లీ సర్కారు ఏ పనీ సరిగా చేయడం లేదని సుఖ్‌బీర్ దలాల్ విమర్శించారు. కాగా, ఢిల్లీలో వచ్చే ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బీజేపీ కూడా త్వరలో తమ జాబితాను వెల్లడించే అవకాశం ఉంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ నుంచి, ముఖ్యమంత్రి అతిషి కల్కాజీ నుంచి, మంత్రులు సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాస్ నుంచి, గోపాల్ రాయ్ బాబర్‌పూర్ నుంచి బరిలో దిగనున్నారు.

# నేనెక్కడ అన్న పెద్దమనిషి ప్రధాని ఎక్కడ?



మహానుభావుడు, మహనీయుడు, మహోన్నతుడు. యుగపురుషుడు, మహాపురుషుడు, చారిత్రకపురుషుడు. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, భారత జాతి ముద్దుబిడ్డ, బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లేకుంటే.. నేనెక్కడ అన్న పెద్దమనిషి ప్రధానమంత్రి..నిజంగా మీరెక్కడ? ఆ మహానుభావుడు అంబేద్కర్‌ని..మీసహచరుడు, దోస్త్, కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా.. రాజ్యసభలో వ్యంగ్యంగా, వెటకారంగా.. అవహేళనగా, అవమానకరంగా, అగౌరవంగా, జుగుప్సాక రంగా "అంబేద్కర్.. అంబేద్కర్...అంబేద్కర్" అని ఒకలా, హేళనభావంతో అనుచితంగా, అమర్యాదగా సంబోధించి, వ్యాఖ్యానించి పెద్ద వివాదాన్ని, అగాధాన్ని సృష్టిస్తే.. ఎక్కడ వున్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ? నిజంగా మీరు దేశానికి ప్రధానమంత్రిననే భావన మీలో ఉందా? వుంటే.. అతన్ని అమిత్ షా ను పిలిపించి మందలించేవారు. మీరు ఇంతవరకు ఆ పని చేయలేదు అంటే.. మీరు ప్రధానమంత్రి బాధ్యతల్లో లేనట్లుగా దేశ ప్రజలు భావించాల్సి వస్తుంది. భారత రాజ్యాంగం ఆమోదంపొంది.. జాతికి, దేశానికి అంకితంచేసి, 75 వసంతంలోకి అడుగిడిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని.. పార్లమెంటు ఉభయసభల్లో.. ప్రత్యేక సమావేశాలు జరుపుకొని, ప్రత్యేక చర్చలు కూడా చేపట్టి ..ఇలా అంబేద్కర్ గారిని అవమానపరచడం, అగౌరవ పరచడం.. తగునా, సరైనదేనా? ఈ ప్రత్యేక చారిత్రక సమయంలో, సందర్భంలో ఆ మహనీయుడు అంబేద్కర్ గారు చేసిన త్యాగాలు, పోరాటాలు మరియు సాధించిన విజయాలను జ్ఞాపకంచేసుకొని.. స్మరించుకోవాల్సిందిపోయి, ప్రశంసించాల్సిందిపోయి, కొనియాడాల్సింది పోయి.. ఘోరంగా అవమానపరచడం ఎంత దారుణం, దుర్మార్గం, అన్యాయం. ఇదేనా మీ సంస్కారం, మర్యాద, గౌరవం?ఆ మహోన్నతుడు అంబేద్కర్ గారే లేకుంటే.. మీరు ఈ రోజు ప్రధానిగా కొనసాగేవారా? మీరే కాదు.. త్రివర్ణంలో భాగమైన వైశ్య సామాజిక వర్ణంకు చెందిన మీ దోస్తు అమిత్ షా.. రాజ్యంలో, పరిపాలనలో, అధికారంలో భాగస్వామి అయ్యిండేవాడా? మీ ధర్మాలు, నియమాలు.. ఆచారవ్యవహారాల ప్రకారం.. మీ స్థితిగతి ఏంటో ఒకసారి వెనక్కు చరిత్రలోకి వెళ్లి ఆలోచించుకోండి, పరిశీలించుకోండి మరియు తెలుసుకోండి.

మీరేకాదు.. ఇప్పుడు అధికారంలో భాగస్వాములుగా వున్న, ద్విజులు, సవర్ణులు.. ముఖ్యంగా బ్రాహ్మణ, వైశ్య సామాజిక వర్ణం సహా నూటికి 90 శాతంగా, 95 శాతంగా మరియు 98 శాతంగా వుంటున్న "నాటి శూద్రులు వారే నేటి మహాజనులు" (మహిళలు మొత్తం సహా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీతో పాటు వెలమ, కమ్మ, రెడ్డి, కాపు, బలిజ, తెలగ మరియు ఒంటరి కుల సమూహాలు) ఒక్క క్షత్రియ సామాజిక వర్ణం, సమూహం తప్పా.. పాలకులుగా అర్హత, యోగ్యత లేదన్న సంగతి.. మీతండ్రులను, తాతలను, ముత్తాతలను మరియు పూర్వీకులను అడిగితే తెలుస్తుంది. ఇది వాస్తవం, ఇది నిజం, ఇదే సత్యం.

అంబేద్కర్ లేకుంటే.. ప్రధానమంత్రి సహా ఇప్పుడున్న పాలకులు వారు.. త్రివర్ణాలైన, ద్విజులైన, సవర్ణులైన (క్షత్రియ వర్ణం తప్పా.. యుద్ధవీరులు అయివుంటే తప్పా.. యుద్ధంచేసి గెలవగలిగే సత్తా వున్న బలాఢ్యులు, బలవంతులు, శక్తివంతులు). లేక నూటికి 90 శాతంగా, 95 శాతంగా, 98 శాతంగా వుంటున్న "మహాజనులైనా/శూద్రులైనా" ఎవ్వరూ కూడా రాజ్యాధికారంలో భాగస్వాములు కాలేరన్న సంగతిని, విషయాన్ని.. పూర్వపు చరిత్రను ఊరూవాడా విస్తృతంగా చాటుదాం, తెలియజేద్దాం...

నూతన ప్రజాస్వామిక విప్లవ జైభీములు, బుద్ధవందనాలతో..

**సంగటి మనోహర్ మహాజన్**
వ్యవస్థాపక జాతీయ సమన్వయకర్త మరియు ఉద్యమ నిర్మాత భారతరత్న, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి
CONSTITUTIONAL RIHGTS PROTECTION COMMITTEE (CRPC);
వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, మహాజన రాజ్యం పార్టీ/ MAHAJANA RAJYAM PARTY (MRP);
వ్యవస్థాపక చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, సౌత్ ఇండియా మీడియా/SOUTH INDIA MEDIA;
కడప, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 9849509416

# రిటైర్డ్ బొగ్గు గని కార్మికులకు అన్యాయం



*బొగ్గు గని కార్మికులకు పాలకులు అన్యాయం చేస్తున్నారు. మన పక్కా తెలంగాణ ఎంపీ కిషన్ రెడ్డి ఎంపీ గా, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి గా ఉన్న కాడ కూడ అన్యాయం జరుగడం ఆందోళనకరం!గ్రాట్యుటీ దయాదాక్షిణ్యాలపై ఇచ్చేది కాదు. అది ఉద్యోగుల హక్కు. మనోడే బొగ్గు శాఖ మంత్రి అయితే ఎమన్నా సింగరేణికి ఉపయోగపడుతాడంటే మనోళ్ళకే అన్యాయం చేస్తున్నాడు. విశ్రాంత కార్మికులకు పెన్షన్ పెంచుతాడని ఆశగా ఎదురు చూస్తుంటే రావాల్సిన గ్రాట్యుటీ కే పొగబెడుతున్నాడు.*

2016, జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు రూ.10 లక్షలున్న గ్రాట్యుటీని రూ.20 లక్షలకు పెంచుతు బిల్లును ఆమోదించింది. దీని ప్రకారం బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ వర్తింపజేయాలని నిర్ణయించారు. పెరిగిన గ్రాట్యుటీ అమలులో అధికారులకు, కార్మికులకు తేడాలున్నాయి. ఒకే బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు వేరు వేరుగా అమలు చేస్తున్నారు. దీంతో కార్మికులు 14 నెలలు నష్టపోయారు. అధికారులకు ఒక తేదీ నుంచి అమలు చేస్తుంటే కార్మికులకు మాత్రం 14 నెలలు నష్టపోయేలా తేదీని ఖరారు చేశారు. దీంతో ఆ సమయంలో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారు. వారికి కూడా అధికారుల మాదిరి అమలు చేస్తే 14 నెలల కాలంలో ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు పెరిగిన గ్రాట్యుటీ వర్తించనుంది.

అధికారులకు 2017, జనవరి నుంచి పెంచిన గ్రాట్యుటీని అమలు చేస్తోంది. కార్మికులకు 2018, ఫిబ్రవరి తర్వాత ఉద్యోగ విరమణ పొందిన వారికి వర్తింపజేస్తున్నారు. ఉద్యోగులకు కూడా అధికారుల మాదిరి 2017, జనవరి నుంచి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటివరకు దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. బొగ్గుగని కార్మికుల పదో వేతన సవరణ 2016, జులై 1 నుంచి అమలు కావాల్సి ఉండగా దీనిపై 2017, అక్టోబరు 10న ఒప్పందం కుదిరింది. గ్రాట్యుటీ మాత్రం 2018, ఫిబ్రవరి తర్వాత అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. అధికారుల వేతన సవరణ 2017, జనవరి నుంచి అమలు కావడంతో అప్పటి నుంచే పెంచిన గ్రాట్యుటీని వారికి వర్తింపజేస్తున్నారు. కార్మికులకు వేతన సవరణ తేదీతో సంబంధం లేకుండా మధ్య నుంచి వర్తింపజేస్తుండటంతో ఆర్థికంగా నష్టపోతున్నారు.

4000 మందికి నష్టం : సింగరేణిలో 4000 మంది విశ్రాంత కార్మికులు నష్టపోతున్నారు. 2017, జనవరి నుంచి 2018, ఫిబ్రవరి వరకు సింగరేణిలో పని చేసిన 4000 మంది వరకు కార్మికులు ఉద్యోగ విరమణ పొందారు. వీరంతా రూ.10 లక్షల గ్రాట్యుటీని మాత్రమే తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.20 లక్షల గ్రాట్యుటీ వారికి వర్తించలేదు. అసలు కేంద్ర ప్రభుత్వం గ్రాట్యుటీని పెంచుతూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు తేదీ నుంచి అమలు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 2016, జనవరి నుంచి అమలు చేస్తే కార్మికులకు లాభం జరుగుతుందని భావిస్తున్నారు

అసలు కేంద్ర ప్రభుత్వం గ్రాట్యుటీ పెంచుతూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు లోని తేదీ (01.01.2016)నుంచి అమలు చేయవసి ఉన్నది . అధికారులు, కార్మి కులు అనే భేదం లేకుండా పెరిగిన గ్రాట్యుటీ 2016, జనవరి నుంచి అమలు చేస్తే అందరికి న్యాయము చేసినట్లు అవుతుంది. ముఖ్యమైన విషయము ఏమిటంటే ఈ పెంచిన గ్రాట్యుటీ చెలింపులో సింగరేణి సంస్థ పై ఎటువంటి ఆర్థిక భారము పడదు. గ్రాట్యుటీ చెలింపు ఇన్సూరెన్సు కంపెనీ చేయవలసి ఉంటుంది. సింగరేణి కంపెనీ చేయవలసింది పెరిగిన మొత్తమును.ఇన్సూరెన్సు కంపెనీ నుంచి క్లెయిమ్ చేసి కార్మికులకువు చెల్లించటమే. కావున కంపెనీ వారు సదరు మొత్తమును ఇన్సూరెన్సు కంపెనీ నుంచి రాబట్టి కార్మికులకు చెల్లించటానికి అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారు.

విశ్రాంత కార్మికులకు ఓటు హక్కు లేదని వారిని వదిలి వేయడం సరి కాదు. వారు చేసిన సేవల వలనే ఈ రోజు సింగరేణి ఈ స్థితిలో ఉన్నది అనేది మర్చిపోకూడదు. మనోడే మనోళ్ల గురించి పట్టించుకోకుంటే ఎట్లా? కిషన్ రెడ్డి జీ జరా మానవీయ కోణం లో రిటైర్డ్ బొగ్గు గని కార్మికుల కోసం అలోచించి న్యాయం చేయండి.



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# భారత రాజకీయాల మీద చౌతాలా ప్రభావం

*ఓం ప్రకాశ్ చౌతాలా జీవితం ఒక నాయకుడిగా సాహసోపేతమైన కథగా నడిచింది. రైతుల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. ముఖ్యమంత్రిగా, హర్యానాలో రైతులు మరియు గ్రామీణ ప్రజల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారు. అయితే, ఆయన పాలనలో చోటుచేసుకున్న వివాదాలు కూడా రాజకీయ జీవితంలో ఉన్న సవాళ్లను ఎత్తి చూపాయి.*



హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు ఓం ప్రకాష్ చౌతాల కన్నుమూశారు. మాజీ ఉప ప్రధాని దేవీలాల్ కుమారుడైన 89 ఏళ్ళ చౌతాలాకు శుక్రవారం గుండెపోటు రావడంతో వెంటనే దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మరణించారు. ఆయన గత కొంతకాలంగా అస్వస్థతో బాధపడుతున్నారు .1989 నుంచి 2005 వరకు ఐదుసార్లు ఆయన హర్యానా ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు సంతానం.ఆయన భార్య స్నేహలత ఐదేళ్ల క్రితమే మరణించారు.చౌతాలా మృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంతాపం వ్యక్తం చేశారు.


ఓం ప్రకాశ్ చౌటాలా, హర్యానా రాజకీయాల్లో ఒక ప్రముఖ నాయకుడు, రైతుల పక్షపాతిగా భారత రాజకీయాల్లో తనదైన ప్రత్యేక ముద్రను వేశారు. అయన జీవితం, ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలు, రాష్ట్రాభివృద్ధి కోసం చేసిన కృషి ఆయనను ఒక ఘనమైన నాయకుడిగా నిలిపాయి. ఐదు సార్లు హర్యానా ముఖ్యమంత్రిగా పనిచేసిన చౌతాలా, తన రాష్ట్రం మీద అలాగే భారత రాజకీయాల మీద విలక్షణమైన ప్రభావాన్ని చూపించారు.

**ప్రారంభ జీవితం, రాజకీయ ప్రస్థానం**

1935 జనవరి 1న హర్యానా రాష్ట్రం చౌటాలా గ్రామంలో జన్మించిన ఓం ప్రకాశ్ చౌటాలా ఒక రాజకీయ కుటుంబంలో పెరిగారు. ఆయన తండ్రి చౌధరి దేవి లాల్ భారతదేశానికి ఉపప్రధానిగా పనిచేసిన గౌరవనీయ వ్యక్తి. తండ్రి యొక్క రాజకీయ సిద్ధాంతాలు, గ్రామీణ వాతావరణం చౌటాలాకు ప్రేరణగా మారి, రైతుల హక్కుల కోసం పోరాడటానికి ఆయనను ప్రేరేపించాయి. 1960లలో రాజకీయ రంగ ప్రవేశం చేసిన చౌటాలా, మొదట తండ్రి రాజకీయ కార్యక్రమాలకు తోడ్పాటునిచ్చారు. కాలక్రమేణా, ఆయన తన స్వంత గుర్తింపును ఏర్పరుచుకున్నారు, ముఖ్యంగా రైతుల సమస్యలను ప్రాధాన్యతగా గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేశారు. ఆయన తండ్రి స్థాపించిన ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్ డి) పార్టీలో నాయకత్వం వహిస్తూ, గ్రామీణ హర్యానాను ఒక సాధారణ వేదిక మీద ఏకం చేయడంలో విజయవంతమయ్యారు.

**రైతు నాయకుడిగా చౌతాలా పాత్ర**

చౌతాలా రాజకీయ జీవితంలో రైతుల హక్కులు, గ్రామీణాభివృద్ధి అతని ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. ఆయన తండ్రి దేవి లాల్ పద్ధతిలో నడిచిన రైతు ఉద్యమాన్ని కొనసాగించారు. రైతుల కోసం చౌటాలా అనేక చర్యలు తీసుకున్నారు, ముఖ్యంగా పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్ పి) పెంపు, వ్యవసాయ యంత్రాలకు సబ్సిడీలు, మరియు గ్రామీణ ప్రాజెక్టులకు ప్రాధాన్యం. ఉదాహరణకు, హర్యానాలో కాలువల నిర్మాణం, సాగునీటి వనరుల విస్తరణ, మరియు గ్రామీణ సహకార వ్యవస్థల ప్రోత్సాహం ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చారు. అంతేకాకుండా, రైతులకు మార్కెట్ ఆక్సెస్‌ను మెరుగుపరచడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ విధానం హర్యానాలో రైతుల జీవితాలను మళ్లీ తీర్చిదిద్దింది.



**ముఖ్యమంత్రిగా సేవలు**

ఓం ప్రకాశ్ చౌతాలా ఐదు సార్లు హర్యానా ముఖ్యమంత్రిగా పనిచేశారు (1989-2005 మధ్య కాలంలో). ఆయన పాలనలో అనేక ప్రగతిశీల కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి, అయితే కొన్నింటి మీద వివాదాలు కూడా తలెత్తాయి.

**ఆయన విజయాలు:**

1. వ్యవసాయ అభివృద్ధి పరంగా చూస్తే హర్యానాలో సాగునీటి ప్రాజెక్టుల విస్తరణ, కాలువల నిర్మాణం, మరియు నీటి పొదుపు సాంకేతికతల పరిచయం చేశారు. విద్యా రంగ అభివృద్ధిని చూస్తే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్య మరియు అమ్మాయిల విద్యను మెరుగుపరిచేందుకు పాఠశాలలు, కాలేజీలు ప్రారంభించారు.గ్రామీణ విద్యుదీకరణ విషయంలో హర్యానాను ముందంజలో ఉంచి, వ్యవసాయ ఉత్పత్తికి సహాయపడ్డారు. అయన పాలనపై కొన్ని వివాదాలు కూడా ఉన్నాయి.

చౌతాలా పాలనకు మచ్చ తెచ్చిన ప్రధాన అంశం జెబిటి టీచర్ల నియామక కుంభకోణం. ఈ కేసులో ఆయన శిక్ష అనుభవించారు. ఈ వివాదాలు ఆయన రాజకీయ జీవితంపై ప్రభావం చూపినా, ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా తూడ్చివేయ లేవు.

**హర్యానా రాజకీయాల మీద ప్రభావం:**

హర్యానా రాజకీయాలలో చౌతాలా ప్రభావం ఎనలేనిది. ఆయన నాయకత్వం రాష్ట్ర రాజకీయాల్లో గ్రామీణ అంశాలు, రైతు సమస్యలను ముందుకు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది.జాట్ సముదాయాన్ని ఏకం చేసి, హర్యానాలో ఓటు బ్యాంకు రాజకీయాల్లో ముఖ్య పాత్రధారులుగా నిలిపారు.చౌతాలా పాలన దశాబ్దాల పాటు కొనసాగి హర్యానా రాజకీయాలను ప్రభావితం చేస్తూనే ఉంది. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, గ్రామీణాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల మద్దతును పొందాయి.

**భారత రాజకీయాల మీద చౌతాలా ప్రభావం:**

ఓం ప్రకాశ్ చౌతాలా పాత్ర హర్యానా వరకు మాత్రమే పరిమితం కాలేదు. జాతీయ స్థాయిలో రైతుల సమస్యల మీద ఆయన గట్టిగా స్పందించారు. ఐఎన్ఎల్ డీ (ఐఎన్ఎల్ డి) పార్టీ జాతీయ కూటముల్లో కీలక పాత్ర పోషించింది. ఇతర ప్రాంతీయ నాయకులతో కలిసి, రాష్ట్రాలకు అధిక స్వాతంత్ర్యం ఇవ్వాలన్న అభిప్రాయాన్ని సమర్థించారు.

ఆయన స్థాపించిన గ్రామీణ ప్రాతినిధ్యం మీద ఆధారపడిన నాయకత్వం, దేశంలోని ఇతర ప్రాంతీయ నాయకులకు స్ఫూర్తినిచ్చింది. అయితే, న్యాయపరమైన వివాదాలు మరియు కోర్టు కేసుల కారణంగా జాతీయ రాజకీయాలలో ఆయన ప్రభావం కొంత కాలానికే పరిమితమైంది.

**నిజానిజాలు చూస్తే:**

ఓం ప్రకాశ్ చౌతాలా జీవితం ఒక నాయకుడిగా సాహసోపేతమైన కథగా నడిచింది. రైతుల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. ముఖ్యమంత్రిగా, హర్యానాలో రైతులు మరియు గ్రామీణ ప్రజల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారు. అయితే, ఆయన పాలనలో చోటుచేసుకున్న వివాదాలు కూడా రాజకీయ జీవితంలో ఉన్న సవాళ్లను ఎత్తి చూపాయి. ఈ రోజు, చౌతాలా వారసత్వం ఐఎన్ఎల్‌డీ పార్టీ ద్వారా, అలాగే ఆయన మనవడు దుశ్యంత్ చౌటాలా ద్వారా కొనసాగుతోంది. గ్రామీణాభివృద్ధి, రైతు హక్కుల కోసం ఆయన చేసిన కృషి ఆయనకు మరింత గుర్తింపును తీసుకువచ్చింది.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**


# అన్నదాతల జీవితాలకు భరోసా ఏది?



*వ్యవసాయం చేస్తే అప్పులు కూడా తీరక, పంటలు సరిగా పండక, ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పెట్టుబడికి చేసిన అప్పుకు వడ్డీ కూడా రాకపోవడం వల్ల క్షణికావేశంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.రైతు పచ్చగా ఉంటేనే మన దేశం పచ్చగా ఉంటుంది.*

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, గ్రామీణ శ్రేయస్సుకు గణనీయమైన సహకారి రైతులు.సమాజానికి చేసిన కృషికి బాధ్యత వహించే రైతులందరినీ గౌరవించడం, ప్రశంసించడం కోసం, ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటారు.దేశానికి రైతు వెన్నుముక. ఈరోజున కడుపు నిండా అన్నం తింటున్నామంటే అది రైతు చలువే.అలాంటి రైతు పగలు ,రాత్రి శ్రమించి పంట పండించినా అది చేతికి అందుతుందనే నమ్మకం లేదు.అయినా సరే రైతులు మాత్రం కుంగిపోకుండా ఈ ఏడు కాకపోతే వచ్చే ఏడాది ప్రకృతి కరుణించకపోతుందా, పంట చేతికందక పోతుందా అనే ఒక చిన్న ఆశతో జీవనం సాగిస్తున్నారు.అందుకే ఆ రైతు కోసం ప్రతి ఏటా డిసెంబర్ 23 వ తేదీని దేశవ్యాప్తంగా రైతు దినోత్సవాన్ని జరుపుకుంటాం.'రైతు రాజు కాదు, దున్నేవాడిది భూమి కాదు,వర్షం రాదు, కరువు పోదు, కష్టం తరగదు, నష్టం తీరదు, అప్పులు, పేదరికం, నిరాశ, నిస్సహాయం, కన్నీళ్ల తడి ఆరదు, కానీ ఆశ చావదు,తాను నమ్ముకున్న మట్టి మోసం చేయదని, శరీరాన్ని తాకట్టుపెట్టి, మనసుని బందీ చేసి, ఆత్మని పొలంలోనే పాతిపెట్టే రైతన్న'ఈ రోజున వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేసే దుస్థితి నెలకుంది.ఓవైపు అతివృష్టి, మరోవైపు అనావృష్టి అనునిత్యం వెంటాడుతూనే ఉన్నాయి.అన్నదాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితి.ఒకవేళ ప్రకృతి కరుణించి దిగుబడి బాగున్నా, పండిన పంటకు సరైన ధరలేక నిస్సాహయుడిగా మిగిలిపోయే పరిస్థితి.దేశాన్ని రక్షించే జవాన్‌లకు ఎంత ప్రాముఖ్యత ఉందో అన్నం పెట్టే రైతన్నకు అంతే ప్రాముఖ్యత ఉంది.అందుకే జై జవాన్,జై కిసాన్ అనే నినాదం యావత్ భారత దేశంలో వినిపిస్తుంది.ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం ఒక జూదంగా మారింది.ఒక రోజు వర్షాల కోసం, ఇంకోరోజు విత్తనాల కోసం,మరో రోజు ఎరువుల కోసం,బ్యాంకు రుణాల కోసం ఇలా ప్రతి విషయంలోనూ ఒత్తిళ్లకు గురి కావాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడుతోంది.

భారత ఐదో ప్రధాని చౌదరి చరణ్ సింగ్ చేసిన పలు ఉద్యమాల ఫలితంగా జమీందారీ చట్టం రద్దయి,కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది.రైతులకు బ్యాంకు ఋణాలు అందించే విధానం ప్రవేశపెట్టారు.రైతుల గురించి, వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించి,వారి సమస్యల పరిష్కారానికి చరణ్ సింగ్ కృషి చేశారు.దీంతో చరణ్ సింగ్ రైతు బంధుగా గుర్తింపు తెచ్చుకున్నారు.చౌదరి చరణ్ సింగ్ 1902లో ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలోని నూర్‌పూర్‌లో ఒక రైతు కుటుంబంలో జన్మించారు.అతను 28 జూలై 1979 నుండి 14 జనవరి 1980 వరకు భారతదేశ ఐదవ ప్రధానమంత్రిగా పనిచేశాడు.వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన అతను గ్రామీణ మరియు వ్యవసాయ అభివృద్ధికి ప్రతిపాదకుడు.భారతదేశానికి ప్రణాళికాబద్ధంగా వ్యవసాయాన్ని కేంద్రంగా ఉంచేందుకు ఆయన నిరంతర కృషి చేశారు.పార్లమెంట్‌ని ఎదుర్కోలేకపోయి తాత్కాలిక ప్రధానిగానే 1980 లోనే ఆయన పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.చరణ్ సింగ్ రైతు నాయకుడిగానే 1987 మే 29న కన్నుమూశారు.రైతు కుటుంబం నుంచి వచ్చిన చరణ్ సింగ్,రైతులకు చేసిన సేవలకు గుర్తుగా ఆయన జన్మదినం డిసెంబర్ 23న కిసాన్ దివస్ జాతీయ రైతు దినోత్సవంగా భారత దేశంలో జరుపుకొంటారు.చరణ్ సింగ్ సమాధిని కిసాన్ ఘాట్ అని పిలుస్తారు.రైతు లేనిదే ఈరోజు మనిషి లేడు.రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మన కంచంలోకి అన్నం రాదు.ఈరోజు దేశమంతా ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం తింటుంది అంటే అది రైతు వల్లే.అలాంటి రైతు ఆరు నెలలు కష్టపడినా, శ్రమ అంతా చేతికి దక్కుతుందనే నమ్మకం లేదు.అయినా సరే రైతులు మాత్రం అటు ప్రకృతి మీద,ఇటు ప్రభుత్వం మీద భారం వేసి జీవనం సాగిస్తున్నారు.కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం, కరోనా మహమ్మారి నుండి భయపడి ఎవరు తమ విధులు నిర్వర్తించకుండా ఒక రైతు మాత్రమే తన విధులు నిర్వర్తిస్తూ, వ్యవసాయం చేస్తూ, పంటలు పండించి ప్రజలకు అందించడం జరిగింది.భారతదేశం వ్యవసాయ మిగులు దేశంగా ప్రసిద్ధి చెందింది.అలాగే, దాదాపు 50% మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. దేశంలోని గ్రామీణ జనాభాలో ఎక్కువ మంది ఉన్నారు.రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలు, డిబేట్లు, సెమినార్లు,క్విజ్ పోటీలు,చర్చలు,వర్క్‌షాప్‌లు, ఎగ్జిబిషన్‌లు,వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుంది. ఇతర రంగాలు పుంజుకున్నంతగా వ్యవసాయం పుంజుకోలేకపోవడం ఆందోళన కలిగించే అంశం. రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. వ్యవసాయాన్ని కష్టంతో కాకుండా ఇష్టంగా చేసే పరిస్థితులు కల్పించినప్పుడు మాత్రమే రైతు ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా నిలదొక్కుకొని వ్యవసాయం చేస్తాడు.చైనా,అమెరికా కంటే మన దేశంలోనే పండే భూమి విస్తీర్ణం ఎక్కువగా ఉంది.రైతుల సంక్షేమంలో వెనుకబడి ఉంది.స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి రైతులకు మేలు జరిగేలా చూడాలి.అప్పుడే భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది.వ్యవసాయంతో పాటు శ్వేత విప్లవం,నీలి విప్లవం కూడా ముఖ్యం. గతంలో మన పెద్దవారు ఇంట్లో అన్ని జంతువులను పెంచుకునేటువంటివారు. ప్రతి ఇంట్లో ఒక ఆవు,ఒక గేదె , మేకలు, గొర్రెలు,కోళ్లు పెంచుకునేవారు.వాటితో వారు కొంతమేరకు ఆర్థికంగా ఎదిగేవారు.ఇప్పుడు కూడా చాలావరకు బ్యాంకులు పశువుల పెంపకం కోసం, డైరీల నిర్వహణ కోసం రైతులకు సబ్సిడీ ఇచ్చి, ప్రోత్సహిస్తున్నారు. కానీ అలా పనిచేసేటువంటి రైతులు 10 శాతం కూడా ఉండడం లేదు.రైతులు కొన్ని రకాల పెరటి కోళ్ల పెంపకం ద్వారా,చేపల పెంపకం ద్వారా, మేకలు, గొర్రెల పెంపకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.కానీ అందరూ ఇలా చేయడం లేదు. వ్యవసాయం అంటే పంటలు పండించడమే కాకుండా ఇలాంటివి చేసినప్పుడు మాత్రమే రైతు ఆర్థికంగా బలపడగలుగుతాడు.ప్రభుత్వాలు రైతులు పండించినటువంటి పంటలకు సరైన గిట్టుబాటు ధరను కేటాయించి, వాటిని కొనుగోలు చేసినప్పుడే సుభిక్షంగా ఉండగలుగుతాడు. లేకపోతే వ్యవసాయం చేస్తే అప్పులు కూడా తీరక, పంటలు సరిగా పండక, ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పెట్టుబడికి చేసిన అప్పుకు వడ్డీ కూడా రాకపోవడం వల్ల క్షణికావేశంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.రైతు పచ్చగా ఉంటేనే మన దేశం పచ్చగా ఉంటుంది. రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ వంటి ప్రభుత్వ పథకాలు ఎన్ని ప్రవేశపెట్టిన, రైతు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర రానప్పుడు రైతు నిరాశ, నిస్పృహలకు లోనవుతాడు.రైతు ఎంతో కష్టపడి పంటను పండిస్తేనే అది ఆహారం అవుతుంది.ఆ ఆహారాన్ని వృధా చేస్తే రైతు శ్రమను వృధా చేయడమే అవుతుందని మర్చిపోవద్దు.అందుకే అందరికీ అన్నం పెట్టే రైతులు,నిస్వార్ధంగా వ్యవసాయం చేస్తున్న రైతులే అసలు హీరోలు.



**డాక్టర్ మోటె చిరంజీవి,**
**సామాజిక వేత్త,విశేషకులు**
**సెల్ : 9949194327**

## తుపాను

నీకు ఓటిచ్చాం
నీకు కుర్చీ యిచ్చాం
నీకు రేపు చౌరస్తాలో చోటిస్తాం

నీకు వంశావ్యాపారానికి
బాటలు పరిచాము...
నీవు మాకు ఏమిచ్చావు
నీ గుండెపై చెయ్యి వేసుకుని చెప్పు
మమ్మల్ని ఇంకా కింది మెట్టుపైన ఉంచావు

జనంసాక్షి

నీలో మార్పు రాక పోతే
మాలోని ఓట్లతుపాను చవిచూస్తావు

**రేడియమ్**
**9291527757**

# మంత్రి ప్రకటనతో సాదాబైనామాలపై ఆశలు..




- ఫలించనున్న దరఖాస్తుదారుల నిరీక్షణ
- పాత నిబంధనలను మారిస్తేనే ప్రయోజనం

**వనపర్తి, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** సాదాబైనామాలను క్రమబద్ధీకరిస్తామని భూభారతి బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడంతో దరఖాస్తు దారుల్లో మళ్ళీ ఆశలు చిగురించాయి. సాదాబైనామాలను క్రమబద్ధీకరిస్తామని భూభారతి బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడంతో దరఖాస్తుదారుల్లో మళ్ళీ ఆశలు చిగురించాయి అదే జరిగితే గత నాలుగున్నరేళ్ళుగా కొనసాగుతున్న నిరీక్షణకు తెరపడనుంది. సాదా కాగితాలపై అగ్రిమెంట్లు రాయించుకొని భూములు ఖరీదు చేసిన రైతుల కల ఫలించనున్నది. గత ప్రభుత్వ హయాంలో ఆర్‌వోఆర్ చట్టం-2020 ద్వారా తీసుకవచ్చిన ధరణి పోర్టల్‌ను ప్రక్షాళన చేసి రూపొందించిన నూతన ఆర్‌వోఆర్ చట్టం తెలంగాణ భూభారతి ద్వారా సాదాబైనామాలను పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని రైతాంగం ఆహ్వానిస్తోంది. సాదాబైనామాల ద్వారా భూములను కొనుగోలు చేసి వాటి క్రమబద్ధీకరణ కోసం చేసుకున్న దరఖాస్తులు డాన్ని రైతాంగం ఆహ్వానిస్తోంది పరిష్కారం కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో స్వీకరించిన దరఖాస్తులను పట్టించుకోలేదు. దీంతో ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలను రైతులు కోల్పోవాల్సి వచ్చింది. తమ అవసరాల కోసం భూములను విక్రయించుకోవాలనుకున్న వారికి ఆ అవకాశం లేకుండా పోయింది. గత ప్రభుత్వం అమలుచేసిన రైతుబంధు, కేంద్రం అమలుచేస్తున్న ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధి, ఇతరత్రా సబ్సిడీ పథకాలకు రైతులు నోచుకోవడం లేదు. 2014 జూన్ 2వ తేదీలోపు సాదాబైనామాల ద్వారా భూములను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్లు చేసుకోలేని వారి భూములను ఆర్‌వోఆర్ చట్టం ద్వారా ఆ భూములను క్రమబద్ధీకరించి పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేసేందుకు ప్రభుత్వం 2020 అక్టోబరు 1 నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానించింది. ఆ తర్వాత నవంబరు 10వ తేదీ వరకు పొడిగించారు. మ్యానువల్‌గా కాకుండా మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. అప్పటి ప్రభుత్వం రూపొందించిన ఆర్‌వోఆర్ చట్టం-2020 ద్వారా అక్టోబరు 24వ తేదీన ధరణి పోర్టల్‌ను తీసుచ్చింది. నవంబరు 2వ తేదీ నుంచి ఈ పోర్టల్ అమల్లోకి తెచ్చింది. సాదాబైనామా దరఖాస్తులను పరిశీలించి రైతులకు ఆ భూములకు హక్కులను కల్పిస్తూ పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేయాల్సిన గత ప్రభుత్వం కోర్టులో కేసు కారణంగా పెండింగులో పెట్టింది. కోర్టులో దాఖలైన పిటిషన్‌కు కౌంటర్ పిటిషన్ వేయని కారణంగానే జాప్యం జరిగి దరఖాస్తులు పరిశీలనకు నోచుకోలేదు.

**ప్రయోజనాలకు దూరం**

దరఖాస్తులన్నీ మండల తహసీల్దార్ కార్యాలయాల్లో మూలుగుతున్నాయి. ఆ దరఖాస్తులను పరిశీలించని కారణంగా రైతులు ప్రభుత్వం అమలుచేస్తున్న రైతుబంధు పథకం ద్వారా వచ్చే సాయం, ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా అందే సాయాన్ని కోల్పోతున్నారు. అలాగే రైతుబీమాకు నోచుకోవడం లేదు. బ్యాంకుల ద్వారా వడ్డీ లేని పంట రుణాలను, ఇతరత్రా రుణాలను పొందలేక పోతున్నారు. సాదాబైనామా దరఖాస్తులను ఎప్పుడు పరిశీలిస్తారా అని ఎదురుచూస్తున్న రైతులు రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లి ఆరా తీయడం ప్రారంభించారు. గత ప్రభుత్వం దరఖాస్తులను పరిశీలించకపోవడంతో భూములను విక్రయించిన పట్టాదారులు, వారి వారసులు అక్కడక్కడ వివాదాలు సృష్టించారు. ఈ భూములు తమవేనని, తాము విక్రయించలేదంటూ తిరగబడుతున్నారని చెబుతున్నారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ధరణి పోర్టల్‌ను ఎత్తివేస్తామని, నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుక వస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ధరణి పోర్టల్‌పై ఒక సబ్ కమిటీని వేసి అధ్యయనం చేయించింది. అందులో ఉన్న లోపాలను సవరించేందుకు పలు సూచనలు చేసింది. వాటిని పరిశీలించిన ప్రభుత్వం ఆర్‌వోఆర్ చట్టం-2020ని ప్రక్షాళన చేసి నూతన ఆర్‌వోఆర్ చట్టం-2024 భూభారతిని తీసుకవచ్చింది. దీనిని అసెంబ్లీలో కూడా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రవేశపెట్టారు. దీని ద్వారా సాదాబైనామాలను క్రమబద్ధీకరిస్తామని పేర్కొన్నారు. దీంతో పెండింగులో ఉన్న దరఖాస్తులు మరి కొద్ది రోజుల్లో పరిష్కారం కానున్నాయి.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం తగదు

- వెంటనే రెగ్యులర్ చేయాలి
- బిజెపి రాష్ట్ర నేత నాగురావు నామాజి




**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి నేడు వారు చేస్తున్న ఆందోళనను పట్టించుకోక పోవడం తగదని వెంటనే ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ డిమాండ్ చేశారు. గత పది రోజులుగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్లో సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరాన్ని శనివారం బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజి, బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రఘురా మయ్యా గౌడ్, వెంకట్రాములు, కెంచి శ్రీనివాసులు,టీడీపీ నేత ఓంప్రకాష్ లు సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నేత నాగురావు నామాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే విధానంలో రాష్ట్ర ప్రభుత్వాలకి పూర్తి స్వేచ్ఛనిచ్చాయని కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని అంతవరకు వారికి పేస్కేల్ అమలు చేయాలని అలాగే ఈ కస్తూర్బా పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలు మరియు అనాథ పిల్లలు చదువుకుంటారని ఉద్యోగుల ఉద్యమంతో విద్యార్థినిలు గత కొన్ని రోజులుగా చదువుకు దూరం అయ్యారని కావున ఆ పిల్లలకు చదువు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కావున సమ్మె లో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే విషయంలో తొందరగా ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు.బీజేపీ నారాయణ పేట జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నారని వారు శ్రమ దోపిడీకి గురవు తున్నారని కావున ప్రభుత్వం వారి యొక్క డిమాండ్లను సమీక్షించి వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు అలాగే ఇన్ని రోజులుగా వాళ్ళు సమ్మె చేస్తున్న పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.పదవ రోజుసమ్మెలో ఉన్న ఉద్యోగులకు అయ్య వారి పల్లి మాజీ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి మధ్యాహ్న భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

# గుర్లపల్లిలో భారీ అగ్నిప్రమాదం

- 5 లక్షల నగదు, అర తులం బంగారం, వంద తులాల వెండి వస్తువులు దగ్ధం





**మక్తల్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** మక్తల్ మండలంలోని గుర్లపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించగా రెండు గుడిసెలు కాలి బూడిద అయ్యాయి. రెండు గుడిసెలకు తాళం ఉండటంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ప్రమాదంలో ఐదు లక్షల నగదు, అర తులం బంగారం, వంద తులాల వెండి వస్తువులు, నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి కాలి బూడిద అయ్యాయి. ఇటీవల మేకలు అమ్మగా వచ్చిన 2,60,000 నగదును సందప్ప తన గుడిసెలోని ట్రంకు పెట్టెలో పెట్టిన నోట్ల కట్టలు కాలి బూడిద అయ్యాయి. మొగులప్ప గుడిసెలో రెండు లక్షల పదివేల నగదు, అర తులం బంగారం 100 తూలాల వెండి వసూలు కాలి బూడిద అయ్యాయి. వీటితోపాటు నిత్యవసర వస్తువులు కట్టుకుని బట్టలు వంట పాత్రలు మంటలో కాలి బూడిద అయ్యాయి. శనివారం కావడంతో ఇంటి దేవుడైన శ్రీ పడమటి ఆంజనేయ స్వామికి గండ జ్యోతి నైవేద్యం చేయాలని ఉదయం నుంచి గోళ సందప్ప, మొగులప్ప అన్నదమ్ములు కుటుంబ సభ్యులు గుడిసెలకు తాళం వేసి వెళ్లడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటిసి గవినోళ్ల లక్ష్మారెడ్డి ఇతర నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ సతీష్ కుమార్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

# ఖిల్లాలో సర్కార్ బస్సులో డీజిల్ చోరి

**ఖిల్లా ఘనపురం, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం వనపర్తి డిపోకు చెందిన రెండు బస్సుల నుండి డీజిల్ దొంగతనం చేసిన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై సురేష్ గౌడ్ కథనం ప్రకారం బస్సు నెంబర్స్ TS32Z0020, TS32Z0024 గల బస్సులు నైట్ షిఫ్ట్ లో భాగంగా శుక్రవారం నాడు రాత్రి 10:30 గం.ల సమయంలో స్థానిక బస్టాండ్ దగ్గర ప్రయాణికులను దింపేసి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ దగ్గర బస్సులను రోజు లాగే అపి అక్కడే డ్రైవర్స్ శాంతయ్య,కొత్తకాపు శ్రీనివాస్ రెడ్డి, ఇద్దరు కుండక్టర్లు అయిన సత్యం, వెంకటేష్ బస్సులో పడుకున్నారు, శనివారం తెల్లవారు జామున 4 గంటలకు నిద్ర లేచి వాళ్ళు టైర్ చెక్ చేసుకుంటుండగా డీజిల్ ట్యాంక్ మూత తెరిచి ఉన్నదని గమనించడం జరిగింది, పరిశీలించి చూడగా రెండు బస్సులలో అందాజా 372 లీటర్ల డీజిల్ దాని యొక్క విలువ 36,672/-రూ డీజిల్ ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించినారని ఆర్టీసీ డ్రైవర్ అయినటువంటి కావలి శాంతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



**నంగునూరు, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. శనివారం నంగునూర్ మండల కేంద్రం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇండ్ల దరఖాస్తు దారులదారుల ఫోటో కార్యక్రమం లో పాల్గొని మాట్లారు. అరుహులైన పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. పేదోడి సొంతింటి ఇంటికళ నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని ఇండ్లు లేనివారికి రాష్ట్రము లో ఎప్పుడైన పక్క ఇండ్లు కట్టించి అండగా నిలిచి ఒక ధైర్యంన్ని అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.ప్రజా పాలనా లో దరఖాస్తులు పెట్టిన ఆన్ లైన్ లో పేర్లు రానివారి తిరిగి పేర్లు చేర్చే చేందుకు త్వరలోనే సైట్ ఓపెన్ చేసి వారికి కూడా ఇదే సమయం లో ఫోటోలు తీసి పేర్లు వచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలుతీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెలికాని యాదగిరి, దాసరి కిషన్,తుపాకుల లావణ్య శ్రీనివాస్,దేవులపల్లి కనకవ్వ,మరియు పంచాయతీ కార్యదర్శి చెంద్రకళ, కమిటీ ఇంద్రోలార్లు మల్లేశం, నర్సింగరావు, నరేష్, అశోక్, మరియు కాంగ్రెస్ నాయకులు గుంటి పల్లి శ్రీనివాస్,అనరాజు నాగరాజు,రాగుల కృష్ణ,,గౌరబోయిన సంపత్, గోనేపల్లి శివ గౌడ్, సాయి శ్యామ్ దేవులపల్లి చింటూ,దేవులపల్లి శ్రీకాంత్,నీల రాకేష్,నీలా చెందు, ఎడ్ల అఖిల్ పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్లపై ఉక్కుపాదం మోపుతాం..

**మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదు..**

**సీపీ సుధీర్ బాబు**



**మల్కాజ్‌గిరి, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** చైన్ స్నాచర్లపై ఉక్కు పాదం మోపుతున్నామని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో ఈ సంవత్సరంలో మొత్తం 25 చైన్ స్నాచింగ్ కేసులు నమోదు కాగా క్రైమ్ సిబ్బంది, సిసిఎస్ ఎల్బీనగర్, ఐటీ సెల్ సహకారంతో అన్నిటినీ త్వరితగతిన విచారణ జరిపి అన్ని కేసులను పరిష్కరించిన అధికారులు మరియు 18 మంది సిబ్బంది కి నేరెడ్ మెట్ లోని రాచకొండ కమిషనరేట్ లో ప్రత్యేకంగా అభినందించి సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా అహర్నిశలు కృషి చేస్తున్నామని, మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో సీసీటీవీలను విస్తృతంగా వినియోగించడం కూడా కేసుల విచారంలో అధికారులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిని మరియు చైన్ స్నాచర్లనను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కమిషనర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, ఎస్ఓటి డిసిపి మురళీధర్, ఎస్ఓటి అడిషనల్ డీసీపీ నంద్యాలనరసింహారెడ్డి, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, వనస్థలిపురం,మీర్ పెట్ డిఐలు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాల ఎదుట తల్లిదండ్రుల ఆందోళన

- మద్దతు తెలిపిన విద్యార్థి సంఘాలు



**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. వారికి విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయి. గత పది రోజుల నుంచి తమ సమస్యను పరిష్కరించి తమను రెగ్యులరేషన్ చేయాలని చెప్పి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో కస్తూర్బా గాంధీ బాలికల, కళాశాల పాఠశాలలో గత పది రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పది రోజులలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించిన పరిస్థితి లేదనేది స్పష్టంగా అర్థం అయితున్నదన్నారు. ఈ రోజు 3వ శనివారం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అంతా హాస్టల్ దగ్గరకు తమ పిల్లలను కలుసుకోవడానికి వచ్చారు. ఉదయం 10:30 నుంచి పేరెంట్స్ అంతా అక్కడనే వెయిట్ చేసినా వాళ్ల పిల్లలతో మాట్లాడడానికి విద్యార్థులను బయటికి వదలకపోవడంతో తల్లిదండ్రులంతా కోపంతో మా పిల్లల్ని మమ్మల్ని కలవనివ్వరా మాట్లాడ నివ్వరా అని, హాస్టల్ ముందు యాదిగిరి మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు.ఈ రాస్తారోకోకు విద్యార్థి సంఘా లు మద్దతు తెలపడం జరిగింది. దాదాపు గంటసేపు రాస్తారోకో నిర్వహించిన విద్యాశాఖకు సంబంధించిన అధికారులు ఎవరూ రాకపోవడంతో అలాగే కూర్చుంటామని మొండికేసి కూర్చున్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు. విద్యార్థుల్ని కలవాలంటే పర్మిషన్లు కావాలి అనుమతి తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులతో దురుసుగా ప్రవర్తించడం జరిగింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు కోపంతో వారు మమ్మల్ని రమ్మనలేదు స్వచ్ఛందంగా మేమే వచ్చి కూర్చున్న మా పిల్లల్ని కలవడానికి మాకు పర్మిషన్లు కావాలని పోలీసులని నిలదీశారు. దీనితో పోలీసులు చేసేది ఏమీ లేక విద్యాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో రాస్తారోకు విరమించారు. ఇప్పటికే టెన్త్ క్లాస్ ఎగ్జామ్ షెడ్యూల్ కూడా వచ్చి ఉన్నది. విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నది.తక్షణమే సర్వశిక్షన్ అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి ,విద్యార్థులకు క్లాసులు బోధించే రకంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యుజిల్లా అధ్యక్షులు ఎస్.సాయికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి అన్నారు. పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ ,నాయకులు సురేష్, నాయకులు పవన్ పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- ట్రైని కలెక్టర్ గరీమా నూరుల్లా




**మఖ్తల్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు నారావిద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన బాల బాలికలకు సీఎం కప్పు రోడ్డు స్పీడ్ సైకలింగ్ పోటీలను నిర్వహించారు. అందులో గెలుపొందిన విజేతలకు శనివారం మక్తల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ట్రైని కలెక్టర్ గరీమా నూరుల్లా ద్వారా గెలుపొందిన సైకిలింగ్ రైడర్స్‌కు మెడల్స్‌ను అందజేశారు. అనంతరం ట్రైని కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. స్పోర్ట్స్ కాటాలో రెండు శాతం ఉద్యోగాలు లభిస్తాయి. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన సైకలింగ్ రైడర్స్ ఈనెల 27వ తేదీ నుండి 30వ తేది వరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం లో జరుగు రాష్ట్ర స్థాయి సైకిల్ క్రీడల్లో పాల్గొంటారని గోపాలం తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ట్రైని కలెక్టర్ గరీమ నరోళ్ళ ను, కమిషనర్ భోగేశ్వరులను ఘనంగా సన్మానించారు. ట్రైని కలెక్టర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి గోపాలం ను, పీడీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ చంద్రకళ, పీడీలు విష్ణువర్ధన్, ఈశ్వర్, విద్యాసాగర్, రాకేష్, రమేష్ కుమార్, మీనా కుమారి, సౌమ్య, అమ్రేష్ దామోదర్, దీప, నరేష్, వెంకట్ రాములు క్రీడాకారులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
22 డిసెంబర్ 2024

# అంబేద్కర్‌కు కాంగ్రెస్‌తో అపూర్వ గౌరవం

- అంబేద్కర్‌ను అవమాన పరిచిన అమిత్ షా రాజీనామా చేయాల్సిందే
- టీపీసీసీ అధ్యక్షులు జగ్గారెడ్డి






**సంగారెడ్డిప్రతినిధి, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** అంబేద్కర్‌కు కాంగ్రెస్ అపూర్వమైన గౌరవం ఇచ్చిందని టీపీసీసీ అధ్యక్షులు జగ్గారెడ్డి పేర్కొన్నారు. శనివారం జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి లో భారీ ర్యాలీ పాల్గొన్న ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, వేలాది మంది కార్యకర్తలతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంబేద్కర్ ను గొప్ప మేధావిగా గుర్తిస్తే.. బీజేపీ అవమాన పరుస్తుందన్నారు. అంబేద్కర్ ను తలచుకోవడం ఈ దేశ ప్రజల బాధ్యతన్నారు. అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్ అయిందని కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అనడం అత్యంత బాధ్యత రాహిత్యమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు. ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం వారి భవిష్యత్ కు బాటలు వేసేందుకు సమాన హక్కులు కల్పించాలని ఎంతో కృషి చేశారన్నారు. ఈ రోజు మోడీ, అమిత్ షా లు ప్రధానిగా, హెూమ్ శాఖ మంత్రిగా పని చేస్తున్నారంటే అది ఆ దేవుడి దయ వల్లనేనని గుర్తు చేశారు. అంబేద్కర్ జపం కాదు దేవుడి జపం చేసుకొమ్మని అమిత్ షా అనడం బీజేపీ అహంకారపు రాజకీయాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేసి నియంతృత్వ రాజకీయాలు చేయాలని చూస్తుందని దుయ్యాబట్టారు. అంబేద్కర్, నెహ్రూ, మహాత్మా గాంధీ ల చరిత్రను, వారి త్యాగాలను నేటి తరానికి తెలియకుండా చేయాలని, చరిత్రను మార్చేసి కుట్ర చేస్తున్నారన్నారు. ఈ విషయం లో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారని తెలిపారు. భారత్ జోడో, భారత్ న్యాయ యాత్రల పేరుతో రాహుల్ గాంధీ వేలాది కిలోమీటర్లు పాదయాత్ర లు చేసి రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని రాజ్యాంగ విలువల గురించి చెప్పారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం గురించి అంబేత్కర్ గురించి ప్రజలకు వివారిస్తుంటే బీజేపీ భయపడుతుందని, అందుకే బీజేపీ రాహుల్ గాంధీని అడ్డుకొని అణచివేసే కుట్ర చేస్తుందన్నారు. అందుకే బీజేపీ నేత అమిత్ షా అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా దుర్భాష లాడరని తెలిపారు. అంబేత్కర్ ను గౌరవించుకోవడం మన సాంప్రదాయం.. మన విధి అని పేర్కొన్నారు. అంబేద్కర్ ను రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రదర్శిస్తుంటే బీజేపీ ఎందుకు భయపడుతుందని, బీజేపీ అంబేత్కర్ ను అవమాన పరచడమే కాకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే విదంగా మాట్లాడుతుందని మండిపడ్డారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానపరిచిందని అంటున్నారన్నారు. అంబెద్కర్ ఆలోచన విధానాన్ని, ఆయనకు ఉన్న ప్రపంచ జ్ఞానాన్ని గుర్తించింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. అందుకే అంబెద్కర్ మొదటి పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీపై పోటీ చేసి ఓటమిపాలైన కూడా ఆయనను మొదటి కేంద్ర మంత్రి వర్గంలో న్యాయ శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చి ఆయనను ఎంతో గౌరవించిందన్నారు. రాజ్యాంగ నిర్మాణ బాధ్యతలు కూడా అంబెద్కర్ కు అప్పగించి, ఈ దేశ నిర్మాణానికి సంబంధించి గొప్ప పనిని అంబెద్కర్ కు అప్పగించి ఎంతో గౌరవించింది కాంగ్రెస్ అని తెలిపారు. అంబెద్కర్ ను అవమాన పరిచిన అమిత్ షా రాజీనామా చేయాల్సిందేనన్నారు. అందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తోంటే పార్లమెంట్ సాక్షిగా ఆయనపై బీజేపీ నాయకుకు బౌతిక దాడులు చేయడం హేయమైన చర్య అని, దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ దేశం ఉన్నంత కాలం, ఈ రాజ్యాంగం ఉన్నంత కాలం దేశ ప్రజల గుండెల్లో అంబేత్కర్ చిరస్థాయిగా ఉంటారన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి దేశం యావత్తు అండగా ఉంటుందన్నారు. టిజిఐఐసి చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, గ్రంథాలయ మాజీ అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## నిలువు రాళ్ళను సందర్శించిన ట్రైనీ కలెక్టర్ గరిమ నరులా



**కృష్ణ, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో చారిత్రక నిలువురాళ్లను శనివారం నారాయణపేట జిల్లా ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల్లా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిలువురాల చరిత్ర గురించి మన తెలంగాణ రాష్ట్రంలో భారతదేశంలోని ప్రపంచ దేశాలు తెలంగాణ రాష్ట్ర వైపు తొంగి చూసే విధంగా ప్రపంచాన్ని అద్భుత పరిచే నిలువురాలు చరిత్రను చూడాలని వినాలని తనివి తీర కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ జనం అలాంటి చరిత్రను తీసుకోవడానికి ఈనాడు అనేకమంది శాస్త్రవేత్తలు మేధావులు అనేకమంది నాయకులు ఎంతో తమ శక్తుల మేర కృషి చేస్తున్నరని అన్నారు . ప్రపంచాన్ని అబ్బుర్ పరిచే నిలువురాలు చరిత్రకు నిదర్శనమని అన్నారు.

నేడు జిల్లాలో గవర్నర్ పర్యటన

### ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** రాష్ట్ర గవర్నర్ జీష్ణు దేవ్ వర్మ ఆదివారం కొల్చారం మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులతో మాట్లాడనున్నారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన దృశ్య విద్యాలయం లో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. విద్యాలయంలో వంట గది, భోజనశాల, గ్రంథాలయం, డయస్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి లు అనంతలక్ష్మి, సక్రు నాయక్ , జోనల్ అధికారులు రజని, ప్రత్యూష, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్, కొల్చారం తహసిల్దార్ మమ్మద్ గఫర్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, పాఠశాల ప్రిన్సిపల్ సత్య కుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొగుడంపల్లిలో పడకేసిన పారిశుద్ధ్యం..!



**మొగుడంపల్లి, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ పాలకమండలి పనితీరు రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమం ప్రవేశపెట్టి నెలనెలా కావలసిన నిధులు ఇస్తుండడంతో మారుమూల పల్లెలు కూడా అభివృద్ధి పథంలో ప్రయాణిస్తున్నాయి. పరిశుభ్రత పచ్చదనంతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. కానీ మండల పరిధిలోనే మొగుడంపల్లి లో నిర్లక్ష్యంతో పారిశుధ్యం పడకేసింది ఎక్కడ చూసినా చెత్తాచెదారం అడుగడుగున పారిశుధ్య లోపం కనిపిస్తుంది. మొగుడంపల్లి కాలనీలో మురికి కాల్వల వ్యవస్థ లేక ఇళ్ల మధ్య నుండే మురుగునీరు ప్రవహిస్తుంది. గుంతలు లోతట్టు ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉండి దోమలకు ఆవాసంగా మారాయి. లోతట్టు ప్రాంతంలో మురికి నీరు నిల్వ ఉండి కంపు కొడుతుందని గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు చెప్పినప్పటికి పాటించడం లేదని కాలనీవాసులు గొల్ల అంజన్న, అరవింద్ గౌడ్ తదితరులు ఆరోపించారు.

## 85 శాతం ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి



**ఝరాసంగం, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** మండల పరిధిలోని వనంపల్లి గ్రామంలో 85 శాతం ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపట్టినట్లు ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్ తెలిపారు. శనివారం వనంపల్లి గ్రామంలోని పలు వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల నుండి తగిన సమాచారం సేకరించి ఎప్పటికప్పుడు ప్రత్యేక చరమడములో నమోదు చేస్తున్నట్లు వివరించారు. ఈ గ్రామంలో 192 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా ఈ సర్వే సందర్భంగా 162 కుటుంబాల దగ్గరకు వెళ్లి వివరాలు సేకరించి చరమడములో చేర్చడం జరిగిందని ఆయన తెలియజేశారు. మిగతా 30 కుటుంబాల అభిప్రాయాలు కూడా త్వరలోనే చేపట్టి వనంపల్లిలో 100 శాతం సర్వేను పూర్తి చేయడం జరుగుతుందని గ్రామ కార్యదర్శి రవీందర్ పేర్కొన్నారు.

# నాలుగో రోజుకు చేరిన న్యాయవాదుల నిరాహార దీక్ష




**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా అనంతపురం గ్రామ గుట్టలలో కోర్టును నిర్మించరాదని గత నాలుగు రోజుల నుండి న్యాయవాదులు నిరాహార దీక్షలు చేపట్టారు. శనివారము నిరసన దీక్షలో న్యాయవాదులు జయసింహారెడ్డి, వెంకటేష్, డికె రాజు, సిరాజ్ లు కూర్చున్నారు. వీరికి మద్దతుగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రజాఫ్రంట్ రాష్ట్ర కోకన్వీనర్ శంకర ప్రభాకర్, పాలమూరు అధ్యయన వేదిక గద్వాల జిల్లా శాఖ కన్వీనర్ డాక్టర్ ఇగ్బాల్ పాషా హాజరై న్యాయవాదుల దీక్షకు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకుడు టీచర్ బాబు, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకుడు ఆర్.మోహన్, రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్ యాదవ్ 4వ రోజు దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, గ్రంథాలయ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది ఖాజి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

- మేనేజర్‌కు వినతిపత్రం ఇచ్చిన కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్



**బోడుప్పల్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని ఒకటవ డివిజన్ మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని తక్షణమే సమస్యను పరిష్కరించాలని జలమండలి మేనేజర్ కు కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జంగయ్య యాదవ్ మాట్లాడుతూ మూడు,నాలుగు రోజులకోసారి కాలనీలకు మంచి నీటిని వదులుతున్నారని నీళ్లురాక నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. డివిజన్ లో నివసించే ప్రజలందరు కష్టం చేసుకొని బ్రతుకును వెళ్లదీసేవారని సమయానికి నీరు రాక ఉద్యోగానికి పోవడం ఆలస్యమైతుందని వాపోయారు. రోజు మార్చి రోజు వాటర్ సప్లై చేయవలసిందిగా అధికారులు కోరినట్లు తెలిపారు. అలాగే క్రాంతి కాలనీలోని వాటర్ ట్యాంక్ నిండిన ప్రతిసారి వాటర్ కిందపడి స్థానిక వాసులకు ఇబ్బందికరంగా మారిందని,నిండగానే వాటర్ పోవాడనికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అదికారులు,కాలనీల వాసులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- జనగామ డీసీసీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి



**చేర్యాల, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం బచ్చన్నపేట, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట ఐదు మండలాల చెక్కులు పంపిణీ చెక్కులను చేర్యాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల మండలంలోని విద్య వైద్యం పేదలకు వరం లాంటివి దీనిపైన రాజకీయం చేయకూడదన్నారు. గత పాలకులు సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో చెక్కుల పంపిణీ మంజూరు విషయంలో రాజకీయాలు చేశారన్నారు. చెక్కులు మంజూరైనా నేటికీ లబ్ధిదారులకు అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో జనగామమార్కెట్ కమిటీ చైర్మన్ బానుకా శివరాజ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు కొమ్మురవి, మాహాదేవుని శ్రీనివాస్, నూకల బాల్రెడ్డి, కోల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగు పద్ధతులపై వ్యవసాయ విద్యార్థుల అవగాహన



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** కృషి విజ్ఞాన కేంద్రం తునికిలో కేటాయించిన (ఆర్ఏడబ్ల్యూఈ) కార్యక్రమంలో 4వ సంవత్సరం బిఎస్సి చదువుతున్న విద్యార్థినీలకు వ్యవసాయం చేయడంలో అవంచ గ్రామానికి కేటాయించారు. ఈ కింది పద్ధతుల్లో సాగు ద్వారావరి పంట సాగులో వివిధ ప్రయోజనాలను కలిగి ఉన్న గ్రామంలోని రైతులతో వరి విత్తన శుద్ధి సూడోమోనాస్ ఫ్లూరెసెన్స్: ఇది బ్యాక్టీరియా వ్యాధికారక నిర్వహణకు ఉపయోగపడే బయో-పెస్టిసైడ్ పంటల తెగుళ్ల జీవనియంత్రణలో సంభావ్య పాత్రతో మొక్కల పెరుగుదలను ప్రోత్సహించే రైజోబాక్టీరియం. ఇది నేల నాణ్యత, పారగమ్యత మరియు మూల వ్యవస్థకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది. ఇది మొక్కలను విల్ట్, మెత్తని తెగులు, డంపింగ్ ఆఫ్ మరియు పేలుడు తెగులు నుండి సమర్థవంతంగా రక్షిస్తుంది.

### ఎలా ఉపయోగించవచ్చు:

విత్తన శుద్ధి - కిలో విత్తనానికి 10 మి.లీ సూడోమోనాస్ మరియు పూర్తిగా కలపాలి. శుద్ధి చేసిన విత్తనాలను నీడలో ఎండబెట్టి, విత్తడానికి ఉపయోగించాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పూజిత, సాత్విక, శిరీష, శివాని, స్నేహ, శ్రావ్య మరియు చందన అనే ఈ విద్యార్థినులు చేసే ఇటువంటి కార్యకలాపాలు రైతులకు ఆదాయాన్ని పొందడంలో మరియు వ్యవసాయ ఫలితాలను మెరుగుపరచడంలో మరియు తద్వారా సమాజానికి మేలు చేయడంలో సహాయపడతాయని తెలిపారు.

# పాఠశాల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

- వేరుశనగ పంటకు పెట్టిన విద్యుత్ వైర్లు తగిలి విద్యార్థి మృతి
- ఆందోళన చేసిన విద్యార్థి సంఘాలు, ఆయా పార్టీల నాయకులు
- కన్నీరు మున్నీరైన తల్లిదండ్రులు




**వనపర్తి క్రైమ్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఓ ప్రవేటు పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఒక విద్యార్థి నిండుప్రాణాన్ని బలిగొంది. బిడ్డపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు కడుపు కోతను మిగిల్చింది. బంగారు భవిష్యత్తు ఉన్న ఓ విద్యార్థి శనివారం విద్యుదాఘాతానికి గురై క్షణాల్లో ప్రాణాలను కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దమారు గ్రామానికి చెందిన శిరీష భాస్కర్ రావు కుమారులు హరీష్ (15), గౌతమ్ లు వనపర్తి శివారులోని తిరుమలయ్య గుట్ట వద్ద ఉన్న రెడియంట్ పాఠశాల హాస్టల్ లో ఉండి చదువుతున్నారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న హరీష్, లోకేష్ లు ఎవరికీ తెలియకుండా ఉదయాన్నే పక్కనే ఉన్న వేరుశనగ పొలం వద్దకు వెళ్లారు. పొలానికి పెట్టిన కరెంట్ వైర్లు గమనించని హరీష్ వేరుశనగ కోసం దాటేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అది చూసిన మరో విద్యార్థి వెంటనే పాఠశాల యాజమాన్యానికి సమా చారం అందించారు. అప్పటికే విద్యార్థి మృతి చెందాడు. విద్యార్థి మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు బిడ్డను చూసి కన్నీరుమున్నీరుగా విల పించారు. ఈ సంఘటనతో మిగిలిన విద్యార్థులను లోపల ఉంచి ఉపాధ్యాయులు పాఠశాలకు తాళాలు వేసి వెళ్లిపోయారు.

### రేడియం స్కూల్‌లో కరెంట్ షాక్‌తో చనిపోయిన విద్యార్థికి న్యాయం చేయాలి

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో రేడియంట్ స్కూల్ దగ్గర విద్యార్థి మృతికి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఏబీవీపీ కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ రేడియంట్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి హరీష్ కరెంట్ షాక్ తో మరణించడం జరిగిందని. రేడియంట్ స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం బల్లి కొన్నారని తెలిపారు. సుమారు 5 గంటలకు విద్యార్థి స్కూల్ దగ్గర ఉన్న వేరుశనగ పొలంలోకి వెళ్లిన కారణంగా మరణించాడు అని చెప్పడం సిగ్గుచెటు అని విమర్శించారు, స్కూల్ యాజమాన్యం, సంబంధిత సిబ్బంది విద్యార్థి బయటకు వెళ్తుంటే ఎంచేస్తున్నారని ప్రశ్నించారు , ఇంత జరుగుతా ఉన్నా విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచెటాని, వెంటనే విచారణ జరిపించి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటి, జ్ఞానేశ్వర్, పవన్, విష్ణు, భాస్కర్, గణేష్, శ్రీకాంత్, చరణ్, సాయి, గణేష్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి, వ్యవసాయ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది





**రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి**

**రాజేంద్రనగర్,డిసెంబర్21(జనం సాక్షి)**

రైతులకి, వ్యవసాయ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి అభిప్రాయపడ్డారు. అందరికీ అన్నం పెట్టేది రైతులు, వ్యవసాయ రంగమేనని అటువంటి విద్యని, వృత్తిని ఎన్నుకున్న వారిని అందరూ అభినందించాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్సవంలో భాగంగా రెండో రోజైన శనివారం ఉదయం "విద్యార్థులు.. విద్యావేత్తలు.. పరిశ్రమల ప్రతినిధులు మధ్య చర్చ గోష్టి" కార్యక్రమం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. దీనికి ఆకునూరు మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యి ప్రసంగించారు. ప్రతి వ్యవసాయ విద్యార్థి వృత్తిలో భాగంగా మూడు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతాంగంలో ధనిక, మధ్యతరహా, సన్న, చిన్న కారు రైతులు ఉంటారని వారందరికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతాంగంలో అధిక శాతం మంది పేదరికంలోనే ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అదే సమయంలో వ్యవసాయంలో ఏ ఆవిష్కరణ ప్రవేశపెట్టినా దానివల్ల ఉత్పత్తి, ఉత్పాదకతల పెరుగుదల ఉండాలని, అది సుస్థిరతకి అవకాశం కల్పించాలన్నారు. ఇతర దేశాల వ్యవసాయానికి మన దేశ వ్యవసాయానికి చాలా అంతరాలు ఉన్నాయని మన పరిస్థితులకు తగ్గట్లుగా విధానాలు ఉండాలని ఆకునూరి మురళి సూచించారు. ఈ చర్చా గోష్టిలో లో గెస్ట్ ఆఫ్ హానర్ గా కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకు లపతి డాక్టర్ డి. రాజిరెడ్డి ప్రసంగించారు. వాతావరణ మార్పుల్ని, వర్షాపాత అంతరాలని తట్టుకొని వ్యవసాయం చేయడం అనేది ప్రదానాంశమని ఆయనన్నారు. తెలంగాణలో వరి, పత్తి సాగు అధికంగా ఉందన్నారు. ఉద్యాన పంటలు, కూరగాయలు, పౌల్ట్రీ, పశుసంవర్ధనం లవైపు వైవిధ్యీకరణ జరగాలని అందుకు సంబంధించిన ప్రణాళికపై తమ విశ్వవిద్యాలయం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా వ్యవసాయ యాంత్రీకరణ, మార్కెటింగ్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గత కొన్నాళ్లుగా ఎరువులు, పురుగు మందుల వినియోగం అధికమవడం దురదృష్టకరమని దీన్ని కట్టడి చేయాల్సిన అవసరముందని ఆయనన్నారు. వ్యవసాయ విద్యార్థుల నుంచి కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు వచ్చేలా శాస్త్రవేత్తలు అధ్యాపకులు ప్రోత్సహించాలని రాజిరెడ్డి సూచించారు. ఈ సదస్సులో "మారుతున్న వాతావరణానికి అనుగుణంగా వ్యవసాయ ఆహార వ్యవస్థల పరిణామం" అన్న అంశంపై ఆసియా డెవలప్ మెంట్ బ్యాంక్ ప్రిన్సిపుల్ క్లైమేట్ చేంజ్ స్పెషలిస్ట్ ఎ. శ్రీనివాసన్ కీలకోపన్యాసం చేశారు. రానున్న రోజుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం అత్యుత్తమ ర్యాంక్ ని సాధించాలని ఆయన అభిలషించారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకొనేందుకు స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రణాళికలు అమలు చేయాలన్నారు. కొత్త సవాళ్ళని ఎదుర్కొనేందుకు అవసరం అయిన వ్యూహాల్ని రూపొందించడంలో పిజెటిఎయు వంటి సంస్థలది కీలకపాత్ర అన్నారు. సాగు పద్ధతుల్లో భూమి ఆరోగ్యం, పర్యావరణం, మానవ ఆరోగ్యం వంటి అనేక కోణాల్ని చూడాలన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం భారతదేశం పై కూడా అధికంగా ఉండబోతుందన్నారు. వ్యవసాయంలో శ్రమ తగ్గింపు పద్ధతులు, డిజిటల్, డ్రోన్, అధునాతన టెక్నాలజీలు, యాంత్రికరణలకి పెద్దపీట వేయాలని ఆయన సూచించారు. అప్పుడే యువతని వ్యవసాయం వైపు పెద్ద ఎత్తున ఆకర్షించ గలుగుతామని తద్వారా ఆహార భద్రతను సాధించగలమని శ్రీనివాసన్ అభిప్రాయపడ్డారు. ఈ వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి అయిన కాన్సాస్ యూనివర్సిటీ, యుఎస్ఎ డైరక్టర్ పి.వి వరప్రసాద్ "ఆహార, పౌష్టికాహార, వాతావరణ, భూసార భద్రతలని సాధించ దానికి నవ కల్పనలు" అన్న అంశంపై వజ్రోత్సవ ఉత్సవ ప్రసంగం చేశారు. కొన్నాళ్లుగా ఈ రెండు విశ్వవిద్యాలయాలు అనేక అంశాల్లో కలిసి పనిచేస్తున్నాయన్నారు. వాతావరణాన్ని పరిరక్షిస్తూ ఆహార, పౌష్టికాహార భద్రతలు సాధించడం ప్రధాన అంశమని ఆయనన్నారు. అదేవిధంగా అందరి ఆహార అవసరాలు తీర్చడానికి ఉత్పత్తి, ఉత్పాకదలు పెంచాలన్నారు. డిజిటల్ వ్యవసాయ పద్ధతుల్ని ప్రోత్సహిం చాలన్నారు. తృణధాన్యాలు సాగు అధికం చేయాలన్నారు. పరిశోధనలు, పరిజ్ఞానాన్ని రైతులకి విస్తృతంగా అందుబాటులోకి తీసుకెళ్లాలని వరప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్, అశ్వరావుపేట, రాజేంద్రనగర్ లో బిఎస్సీ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఆరు నవ కల్పనల ప్రజెంటేషన్ ఇచ్చి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎజి హబ్ సిఇఓ విజయ్ అనుసంధాన కర్తగా వ్యవహరించారు. ఈ సదస్సుకి చైర్మన్ గా విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి డాక్టర్ ఎస్. రఘువర్ధన్ రెడ్డి వ్యవహరించారు. నవకల్పనలు, స్టార్ట్ అప్ ల వైపు విద్యార్థులని ప్రోత్సహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక పరిస్థితులకు తగ్గట్లుగా సరసమైన ధరలలో సామాన్య రైతులు ఉపయోగించేలా టెక్నాలజీలు ఉండాలని ఆయన అన్నారు. విశ్వవిద్యా లయం, పరిశ్రమల మధ్య అనుసంధానం నిరంతరము ఉండాలని ఆయన సూచించారు.

# మహిళా స్వయం సహాయక సంఘాల రుణ మంజూరు





**జనవరి 15 నాటికి లక్ష్యాన్ని పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహిళా స్వయం సహాయక సంఘాలు వినూత్న ఆలోచనలతో వైవిధ్య కార్యక్రమాలు చేపట్టి మహబూబ్ నగర్ జిల్లాను అగ్రస్థానంలో నిలుపాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో గ్రామ సంఘాలు, మండల మహిళా సమాఖ్య లకు నూతన బైలాస్ గురించి డి.పి.ఎం.లు, ఏ.పి.ఎం.లు, సి.సి.లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజి కింద ఆర్థిక స్వావలంబనకు రుణం మంజూరు లక్ష్యం జనవరి 15 నాటికి పూర్తి చేయాలని అన్నారు. బ్యాంక్ లింకేజి కింద ఆర్థిక సహాయం అందించడంలో జిల్లా వెనుకబడి ఉందని, 381 కోట్ల గాను 280 కోట్ల రుణం అందచేసినట్లు, జనవరి 15 నాటికి లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పెట్టుబడినిధి, స్త్రీ నిధి రుణ రికవరీ మెరుగు పరచాలన్నారు. మహిళాశక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం మహిళల కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం కింద ఆయా మండలాలలో చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించారు. సవరించిన మార్గదర్శకాల మేరకు స్త్రీ నిది ద్వారా పాలిచ్చే గేదెల యూనిట్ లు పూర్తి చేయాలని అన్నారు.

మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజి రుణంకు ఎం.సి.పి.లు బ్యాంక్ లకు సకాలంలో అందించాలని అన్నారు. అనంతరం డి.అర్.డి.ఓ నర్సింహులు మాట్లాడుతూ అజీనికా డిజిటల్ డేటా ను అప్లోడ్ చేయాలని అన్నారు. బైలాస్ పై గ్రామ సంఘాలు, మండల సమాఖ్యలు, మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కలిగించాలని అన్నారు. ఇంకా స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరని మహిళల్ని చేర్పించాలని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, పి.డి.జోజప్ప తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పోటీ తత్వం, క్రమశిక్షణ పెంపొందించాలి

**జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి**

**ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు**

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 21 :**



విద్యార్థుల్లో పోటీ తత్వం, క్రమశిక్షణ పెంపొందించాలని జిల్లా విద్యా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శనివారం మండల స్థాయిలో మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఆదర్శ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జె.బిక్షం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డీఈవో శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రసంగించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సుజనాత్మకత, పోటీ తత్వాన్ని పెంపొందించాలని అన్నారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఆయన సేవలను కొనియాడారు. క్విజ్ పోటీలో గెలుపొందిన ప్రథమ బహుమతి గెల్చుకున్న జిల్లా పరిషత్ సెకండరీ గుర్జకుంట హై స్కూల్, ద్వితీయ బహుమతి సాధించిన జిల్లా పరిషత్ సెకండరీ హై స్కూల్ అర్జున్ పట్లను, తృతీయ బహుమతిని సాధించిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు ముస్త్యాల, తాడూర్, ప్రోత్సాహక బహుమతి ఆకునూరు పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జంట గ్రామాలను వేర్వేరు గ్రామ పంచాయితీలుగా కొనసాగించాలి

**రాజకీయ లబ్దికోసం కుట్రలు చేయొద్ద**

**రెండు గ్రామాల ప్రజల హెచ్చరిక**

**వనపర్తి,డిసెంబర్21 (జనంసాక్షి):**



అభివృద్ధి నినాదంతో సాధించుకున్న హక్కును స్వార్థ రాజకీయాల కోసం పెద్దమందడి మండలం బలిజపల్లి, జంగమాయపల్లి గ్రామ పంచాయతీలను కలిపి ఒక్కటే చేయాలని అధికార పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారని రైతు బంధు అధ్యక్షులు విట్ట నరసింహ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గట్టు నగేష్,ఆయా గ్రామాల ప్రముఖులు విట్టా సంజీవ్ రెడ్డి కుమ్మరి.బాలస్వామి ఆరోపించారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.గతంలో ఉన్నట్లు కాకుండా ఉమ్మడి గ్రామపంచాయితిగా చేస్తే మరో లగచర్ల ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఆయా గ్రామాల అభివృద్ధి కోసం30 ఏండ్లుగా పోరాటం చేశామని ,తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చొరవతో బలిజేపల్లి, జంగమాయపల్లి గ్రామాలను ప్రత్యేక గ్రామపంచాయతిలుగా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.వేరు వేరు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు అయిన తర్వాత గ్రామాలు శరవేగంతో అభివృద్ధి చెందాయని, రెండు గ్రామాల ప్రజలం ఐకమత్యంతో మెలుగుతున్నామని,మళ్ళీ రెండు గ్రామాలను కలిపి ఉమ్మడి గ్రామ పంచాయితీగా చేసి మామధ్య మనస్పర్థలు, విబేధాలు సృష్టించి లబ్ధిపొందాలని స్థానిక ఎంఎల్ఎ మేఘారెడ్డి,మాజీ జెడ్పీటీసీ రమేష్ గౌడ్ కుట్ర పన్నుతున్నారని అన్నారు. అధికారం ఉందని తమ రాజకీయ లబ్ధికోసం ప్రజాభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని గ్రామాల మధ్య చిచ్చుపెట్టడాన్ని సహించబోమని హెచ్చరించారు .ఎవరికివారు పంచాయితీ భవనాలు నిర్మించుకొని, రెవెన్యూ రికార్డు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి దశలో కొనసాగుతున్న మాపట్ల రాజకీయ కుట్రలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాభిప్రాయం తీసుకోకుండా మళ్ళీ ఉమ్మడి గ్రామ పంచాయితీ చేయడానికి నిర్ణయం తీసుకుంటే తీవ్ర స్థాయిలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. వేర్వేరు గ్రామ పంచాయతీలుగా ఉన్న జంట గ్రామాలను విలీనం చేయవద్దని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశామని వెల్లడించారు. ఈ సమావేశంలో బలిజేపల్లి జంగమాయపల్లి గ్రామాల ప్రముఖులు రాములు, బోయ మంగయ్య,బోయ రాములు,పి. కృష్ణారెడ్డి,జె.జగదీశ్వర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,నరేష్, హరిజన్ వెంకటేష్,బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# 25న ఉపరాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయాలి





**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 21 (జనం సాక్షి ):**

మెదక్ జిల్లాలోని కౌడిపల్లి మండలం తునికిలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ఈనెల 25న జరిగే కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి హాజరుకానున్నారని పర్యటన కోసం అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సిఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులకు తెలిపారు.శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తో మాట్లాడారు.ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటన లో ఏలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటన మధ్యాహ్నం 2:15 నుంచి 4:15 వరకు రెండు గంటల పాటు మెదక్ జిల్లాలో ఉంటుందని, ఈ కార్యక్రమానికి పోలీసు, వైద్య ,ఆర్ అండ్ బి, ఇతర శాఖ ల సమన్వయంతో పని పనిచేస్తామన్నారు.ట్రాఫిక్ నియంత్రణ చేసి, పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని,డయాస్ ను అలంకరి స్తామన్నమని, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఆర్గానిక్ వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారని, ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడతారని, అత్యవసర వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని కలెక్టర్ సి స్ శాంతి కుమారి కి వివరించారు. జిల్లా ఎస్ పి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సీ స్ కు వివరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అణువు నుంచి అంతరిక్షం దాకా..

**ఖమ్మం, డిసెంబర్ 21 (జనంసాక్షి):**





**వెల్లివిరిసిన చిన్నారుల సృజనాత్మకత**

**స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బాల సైంటిస్టుల ఇన్ స్పైర్ -2024**

**ముఖ్య అతిథిగా హాజరైన డిఎంఅండ్ హెచ్ఒ కళావతి బాయి**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఇన్ స్పైర్ 2024... చిన్నారుల మేధస్సును చాటి చెప్పింది. సృజనాత్మకతతో అణువు నుంచి అంతరిక్షం దాకా 200 పైగా ఎగ్జిబిట్స్ ఇన్స్పైర్లో ప్రదర్శించారు. అంతరిక్ష యానం, పర్యావరణ పరిరక్షణ, సోలార్ ఎనర్జీ, ఆహారము, రవాణా రంగం, సౌర కుటుంబం, వాతావరణ మార్పులు, దేవాలయాలు, మానవ శారీరక వ్యవస్థ, అంతర్భాగాలు, వ్యవసాయం, తదితర అంశాలలో విద్యార్థులు పలు రకాల ఎగ్జిబిట్స్ రూపొందించి ప్రదర్శించారు. ఈ ఇన్ స్పైర్ ఎక్స్ పోలో ముఖ్యంగా చిన్నారి లౌక్య కోల్ మైన్స్ ఎగ్జిబిట్ ను, అభయ్ కృష్ణ హైడ్రాలిక్ బ్రిడ్జ్, కీర్తన అయోధ్య రామ మందిరం ఎగ్జిబిట్ ను, మనీష్ శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థను, నిరూప ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ వ్యవస్థను, ఆద్య హెరిటేజ్ ఆఫ్ హైదరాబాద్, ప్రణీత వాయు కాలుష్యం ఎగ్జిబిట్ ను, దియా ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థను, ఉత్కర్ష్ సోలార్ వ్యవస్థను, దీపక్ లేయర్స్ అండ్ సాయిల్స్, మోక్షిత్ కృష్ణ స్టేట్ అండ్ క్యాపిటల్స్ ఎగ్జిబిట్ ను, దక్ష్ స్మార్ట్ సిటీస్, హేయన్ష్ స్మార్ట్ విలేజెస్ ఎగ్జిబిట్స్ , ప్రజ్ఞ గ్యాస్ లీకేజీ ప్రాజెక్టు,దిత్య శివన్య క్లైమేట్ చేంజ్ వ్యవస్థ ను ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. పాఠశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిట్స్ అందరినీ అబ్బురపరి చాయి, ఎల్కేజీ, యూకేజీ చిన్నారుల నుండి మొదలుకొని ఐదో తరగతి విద్యార్థుల వరకు ప్రదర్శించిన సైన్స్ నమూనాలను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సందర్శించి విద్యార్థులను ప్రశంసించారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య అధ్యక్షతన జరిగిన ఇన్ స్పైర్ 2024 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎంఅండ్ హెచ్ఒ కళావతి బాయి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికితీయడానికి ఈ ఎక్స్ పోలు దోహదపడతాయన్నారు. ఈ ఎక్స్ పోలో విద్యార్థులు అన్ని రకాల వైజ్ఞానిక అంశాలలో నమూనాలను తయారుచేసి వారి మేధస్సును తెలియజేశారని తెలిపారు. చిరుప్రాయం నుంచి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చెల ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమా న్యాన్ని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యా ర్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం హర్షనీయమ న్నారు.పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు క్రీడ సాంస్కృతిక, వైజ్ఞానికా ఒలంపియాడ్ ,మహనీయుల పర్వదినాలు, స్కూల్ డే ఇన్ స్పైర్ లతో, విద్యార్థులను నిత్యం ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యూత్ ఫోర్స్ జట్టుదే స్వామినాథన్ క్రికెట్ మెమోరియల్ కప్



**హైదరాబాద్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :**

టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్, అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2025 స్పోర్ట్స్ మీట్ చివరి రోజు స్వామినాథన్ మెమోరియల్ క్రికెట్ కప్ సెమి ఫైనల్స్, ఫైనల్స్ ఆటో పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ కోశాధికారి సయ్యద్ అసదుద్దీన్, కేంద్ర సంఘ క్రీడా కార్యదర్శి బోలిగిద్ద శంకర్, హైదరాబాద్ జిల్లా మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్ పాల్గొన్నారు. పురుషుల ఆట పోటీల్లో షార్ట్‌పుట్, జావీల్యెన్ త్రో, రన్నింగ్, వాలీబాల్, కబడ్డీ పోటీలు జరిగాయి. స్వామినాథన్ క్రికెట్ మెమోరియల్ టోర్నమెంట్ చివరి రోజు సెమిఫైనల్స్ సివిల్ సప్లయస్ జట్టుపై యూత్ ఫోర్స్ జట్టు విజయం సాధించి, ఫైనల్స్‌లో సెంట్రల్ లైబ్రరీపై విజయ దంక మోగించి 11వ స్వామినాథన్ మెమోరియల్ కప్ 2025 కైవసం చేసుకుంది. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సభ్యులు కే.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, ఖాలిద్ అహ్మద్, వైదిక్ శాస్త్ర, ముఖీమ్ ఖురేషి, శ్రీధర్ నాయుడు,ఈ.ఎన్.టీ. రాజు,మొహమ్మద్ వహీద్, ముహమ్మద్ ముస్తఫా షరీఫ్ పాల్గొన్నారు.

### ఉపకార వేతనాలకు దివ్యాంగ విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 21 (జనంసాక్షి)**

2024- 25 సంవత్సరానికి గాను గద్వాల జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రవేట్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న దివ్యాంగ విద్యార్థులు ప్రీ, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం శనివారం నుండి జనవరి- 15- 2025 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సునంద ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలో చదువుతున్న దివ్యంగా విద్యార్థుల వివరాలను ఆన్లైన్ వెబ్సైట్ %వశ్రీఖఅ-స్త్రుఖఝవజూఖం.స్త్రశీజ.ఱఅ% లో దరఖాస్తు చేయాలని పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకున్న సంబంధిత ధ్రువపత్రాలను జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం రూం నెం.33 లో అందజేయాలని తెలిపారు. ఇతర సమాచార నిమిత్తం 9440170160 సంప్రదించాలని ఆమె సచించారు.

# బహుళ సాంస్కృతిక సమ్మేళనం బిర్లా విద్యార్థుల కోలాహలం

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21(జనంసాక్షి) :**



వినూత్నమైన ఆలోచనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను , మన సంస్కృతి ప్రతిబింబించేలా ఎప్పుడు ముందుండే బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ బహుళ సంస్కృతి సమ్మేళనం పేరుతో తెలంగాణ , హర్యానా రాష్ట్రాల సంస్కృతులను మిళితం చేసి ఒక సరికొత్త కార్యక్రమానికి నాంది పలికింది. జాతీయ విద్యా విధానం 2020 సిఫార్సులో భాగంగా కళను విద్యలో ఏకీకృతం చేయాలనే భావనతో విద్యార్థులకు రెండు రాష్ట్రాల యొక్క సంస్కృతి, సాంప్రదాయాలు , నృత్యాలు, జానపద కళలు, పండుగలను విద్యలో మిళితం చేసి అట్టహాసంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన ఆర్టిటిగ్రేషన్ ప్రాజెక్టు, వీధి నాటకాలు , ర్యాంప్ వాక్, కార్ ర్యాలీ, జానపద గీతాలు చూపరులను మంత్రముగ్ధుల్ని చేశాయి. పాఠశాల చైర్మన్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, నేటితరం విద్యార్థులకు మన సంస్కృతిని పరిచయం చేస్తూ.. అందులోని గొప్పతనాన్ని వివరిస్తూ వివిధ రాష్ట్రాల్లో ప్రజల సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించే విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీస్తామని తెలిపారు.

# రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం



• మంత్రి పొంగులేటి

కల్లూరు, డిసెంబర్ 21 (జనంసాక్షి) : రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ పారదర్శకంగా తొలి విడతలో4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఇండ్లు పేదలకు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.శనివారం కల్లూరు లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఐదు లక్షల రూపాయల అంచనా విలువతో చేపట్టినఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి,, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజలతో కలిసి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టారాగమై దయానంద్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి తినేందుకు సరిపడా భోజనం, కట్టు కునేందుకు బట్టలు, ఉండటానికి ఒక చిన్న ఇల్లు ఉండాలని కోరిక ఉంటుందని అన్నారు. పేదలకు సొంత ఇల్లు కల్పించాలని గతంలో వైయస్సార్ హయంలో రికార్డు స్థాయిలో ఇండ్ల నిర్మాణం జరిగిందని, నేడు మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలు ముగిసి ఆరు నెలల గడవక ముందే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం గర్వ కారణమని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు అదనంగా ఇండ్లు కేటాయించాలని ఎంపీ మంత్రిని కోరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలలో అతి ముఖ్యమైనది పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడానికి నమూనా ఇండ్లు నిర్మించడం సంతోషకరమని అన్నారు. దొరల పాలన పోయి ప్రజాపాలన రావాలని ప్రజలు ఆశించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు సహకారం అందించారని, వారి రుణం తీర్చుకునే దిశగా పనిచేస్తామని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో గిరిజన, గ్రామీణ ప్రజలు అధికంగా ఉంటారని, ఇక్కడ అధికంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, మంత్రి పొంగులేటి శీనన్న.ప్రత్యేక దృష్టి సాధించి అదనపు ఇండ్లు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్, బొల్లం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి..

• మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ



మిర్యాలగూడ, డిసెంబర్ 21 (జనంసాక్షి) : వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు,వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామని మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ ఐపీఎస్ అన్నారు. జిల్లాలో పోలీస్ స్టేషన్లో తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తో కలిసి మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు రికార్డులను తనిఖి చేసి సిబ్బంది వివరాలు వారి పని యొక్క తీరు,పోలీస్ స్టేషన్ స్థితిగతులు తెలుసుకొని,సిబ్బంది కిట్లను పరిశీలించి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ప్రజలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వారి పిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని తెలియజేశారు. సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగిన న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించే విధంగా పనిచేయాలని అన్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ వ్యవస్థీకృత నేరాలకు అడ్డుకట్ట వేయుటకు పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని అన్నారు. .ఈ కార్యక్రమంలో డిఎస్పి రాజశేఖర్ రాజు, రూరల్ సీఐలు వీరబాబు, కరుణాకర్,ఎస్సై లు లోకేష్,హరికృష్ణ,, శేఖర్, కృష్ణయ్య, ఏఎస్ఐ ఉమాపతి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం



భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 21 (జనంసాక్షి) : ఆపదలో ఉన్న పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పెద్ద అంబర్పేట్ లోని క్యాంప్ కార్యాలయంలో పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 17 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు7 లక్షల 17 వేల 5వందల రూపాయల చెక్కులను అందజేశారు. ఆపదలో మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలో చేరిన పేదల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

# ముక్కోటి ఉత్సవాల పనులను సకాలంలో పూర్తి చేయాలి

• అధికారులు సమన్వయ లోపంతో పనిచేయాలి

• భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు





భద్రాచలం, డిసెంబర్ 21 (జనంసాక్షి) : సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించే తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం నకు సంబంధించిన ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించిన ప్రకారము అధికారులకు అప్పగించిన విధులను సకాలంలో పూర్తి చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. శనివారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా జనవరి 6 నాటికి పూర్తి చేయాలని అన్నారు. ముక్కోటి మహోత్సవ పర్యవేక్షణ, బందోబస్తు ఏర్పాట్లు ఆర్డీవో పోలీస్ శాఖ సమన్వయంతో చేయడం జరుగుతుందని, లాడ్జి, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించామని అన్నారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని, భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అధికారులను అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏఎస్పి రవీందర్ రెడ్డి, దేవస్థానం ఈవో రమాదేవి, వివిధ శాఖల డివిజన్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో బాల భీముడు జననం



భద్రాచలం, డిసెంబర్ 21 (జనంసాక్షి) : భద్రాచలం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఓ అరుదైన ఘటన చోటుచేసుకుంది. ఆలస్యంగా అందిన సమాచారం ప్రకారం ఈ నెల 19న రాత్రి ఓ మహిళకు ఏకంగా 5.25 కిలోలు బరువున్న పండంటి మగశిశువు జన్మించాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బూర్గంపాడు మండలం ఇరవెండి గ్రామానికి చెందిన మడకం నందిని కాన్పు కోసం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు ఆపరేషన్ చేసి తల్లీబిడ్డలను కాపాడారు. మూడో కాన్పు కాగా ముగ్గురు మగ సంతానమే. సాధారణంగా అప్పుడే పుట్టిన పిల్లలు రెండున్నర కిలోల నుంచి సుమారు మూడున్నర కిలోల బరువు ఉంటారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణ తెలిపారు. కానీ ఈ బిడ్డ 5.25 కిలోలు ఉందని, ఇది ఒక అరుదైన ఘటన అని ఆయన పేర్కొన్నారు. 5.25 కిలోలు బరువున్న మగశిశువుకు జన్మించిన నందినికి ఇది మూడో కాన్పు కాగా ముగ్గురు మగ సంతానమే.

## ప్రభుత్వ పాఠశాల హాస్టల్లో విద్యార్థులకు పురుగుల అన్నం



చౌడాపూర్, డిసెంబర్ 21 (జనంసాక్షి) : చౌడాపూర్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో ప్రతిరోజు పురుగుల అన్నం పెడుతున్నారని ఆ పాఠశాల విద్యార్థులు, తల్లితండ్రులు తెలపడంతో స్థానిక నాయకులు వెళ్లి చూడగా అన్నంలో పురుగులు ఉండడంతో స్థానిక నాయకులు,విద్యార్థులు ఆశ్చర్యానికి గురి కావడం జరిగింది. ప్రభుత్వం ఎన్ని ప్రత్యేక చర్యలు తీసుకున్న విద్యార్థులకు అందుతున్న భోజనంలో నాణ్యత లేకపోవడమే కాకుండా పురుగుల అన్నం పెట్టడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.భోజన సమయంలో అక్కడున్న కొంతమంది విద్యార్థులకు చాలీచాలని భోజనం పెడుతున్నారు అని వంటకాలు రుచిగా లేకపోవడంతో కొంతమంది విద్యార్థులు భోజనం ఇంటి దగ్గరే చేసి రావడం లేదా ఇంటి నుంచి అన్నం తెచ్చుకొని తింటున్నారని తోటి విద్యార్థులు తెలపడం జరిగింది.ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత గల ఆహారాన్ని అందించాలని విద్యార్థులు అధికారులను వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదోడి సొంతింటి కళ సాకారం



దౌల్తాబాద్, డిసెంబర్ 21 (జనంసాక్షి) : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించి సర్వే యాప్ ద్వారా అర్హులను గుర్తించేందుకు మండల పరిధిలోని కొనాపూర్ లో ఇందిరమ్మ ఇళ్ళ సర్వే కొనసాగుతుంది.ఈ సందర్భంగా టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయాలని అవసరమైన భూమి పత్రాలు, ఆహార భద్రతకార్డు,ఇంటి యజమానురాలు ఫోటో సేకరిస్తున్నామన్నారు.తద్వారా యాప్‌లో పొందుపరచి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి రవీందర్, గ్రామ అధ్యక్షుడు పంచమి కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు వినోద్,పంచమి రామస్వామి,మిద్దె బాబు, మైలుగారి యాదమ్మ ఉన్నారు.

## కోయగూడెం ఉపరితల గనిలో పర్యటించిన డైరెక్టర్ (పిపి)

టేకులపల్లి, డిసెంబర్ 21 (జనంసాక్షి) : సింగరేణి సంస్థ డైరెక్టర్(ప్రాజెక్ట్, ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి శనివారం ఇల్లందు ఏరియా కోయగూడెం ఉపరితల గనిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు.రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం వీసం కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు, మేనేజర్ సౌరబ్ సుమన్, సర్వే ఆఫీసర్ గంగాధర్ రావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి,ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



## రైతులకు అందని ద్రాక్షగా రుణమాఫీ, రైతు భరోసా..!



న్యాల్‌కల్, డిసెంబర్ 21 (జనంసాక్షి) : ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైఫల్యం చెందిందని, పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఇంతవరకు రుణమాఫీని శతశాతం మేర అమలు చేయలేక పోయిందని, ఇంతవరకు ఒక్క రైతుకు కూడా రైతు భరోసాను అందించలేక పోయిందని, రైతులకు రుణమాఫీ,రైతు భరోసా అందని ద్రాక్షగా మారిందని మండల బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు ఉమేష్ పాటిల్ అధికార పార్టీపై అసహనం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రమైన న్యాల్ కల్ లో "జనం సాక్షి"తో.. పాటిల్ మాట్లాడుతూ.. ఈ ఏడాది అధిక వర్షాలతో రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రధానంగా పత్తి రైతుల పరిస్థితి మరి దారుణంగా మారిందన్నారు.

## ఈనెల 25లోపు బి వెల్లంల ప్రాజెక్టు కింద ఎడమ కాలువ పనులను పూర్తి చేయాలి

• కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ బ్యూరో, డిసెంబర్ 21 (జనంసాక్షి) : బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు కింద ఎడమ కాలువ పనులను ఈనెల 25 లోపు పూర్తిస్థాయిలో మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ ,ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ మేరకు శనివారం ఆమె నల్గొండ ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ,ఇంజనీరింగ్ అధికారులతో బ్రాహ్మణ వెల్లేముల ఎడమ కాలువ పనులపై సమీక్ష నిర్వహించారు.ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం కింద కాలువల నిర్మాణానికి ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని,ఇందులో భాగంగా ప్రత్యేకించి బ్రాహ్మణ వెల్లేముల లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పనులు మొదలు పెట్టాలన్నారు.ఈ కాలువ వెళ్లే గ్రామాల రైతుల నుండి సేకరించిన భూములకు సంబందించిన పాసుబుక్కులు,ఇతర ధ్రువపత్రాలు,అక్విటేన్స్ లను సేకరించి ఈనెల 25 లోపు పూర్తిస్థాయిలో కాలువ పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ విఠలేశ్వర్, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రజాశాంతి పార్టీ తరఫున యువకులకు అవకాశం

• గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

• ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకుడు కేఏ పాల్



నల్లగొండ బ్యూరో, డిసెంబర్ 21 (జనంసాక్షి) : వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ తరఫున యువ అభ్యర్థులను బరిలో దింపనున్నట్లు ఆ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కే ఏ పాల్ వెల్లడించారు.గత పాలకులు, ప్రస్తుత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని పాల్ ఆరోపించారు.శనివారం నల్గొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీఎం కాగల వ్యక్తి అని,కానీ కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డి బ్రదర్స్ కు అన్యాయం జరుగుతోందని పాల్ అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తన వెంట వస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ ఆర్ ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రజాశాంతి పార్టీలో చేరాలని,కోమటిరెడ్డి బ్రదర్స్ రేవంత్ రెడ్డి కన్నా వెయ్యిరెట్ల బలం కలిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులని తెలిపారు.ఒక బ్రదర్ సీఎం క్యాండిడేట్ అయితే తమ్ముడు హోమ్ మినిస్టర్ క్యాండిడేట్ కలిగిన వాళ్లని,ఇంత బలం ఉన్నా గాని నల్లగొండ జిల్లాకు వీరు చేసిందేమీ లేదని ఆరోపించారు.రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత జిల్లాలో రోడ్లు అద్వానంగా ఉన్నాయని, దేవరకొండ నుంచి నల్లగొండ రోడ్డు మార్గం ప్రయాణం చేస్తే చాలు వీరి పాలన ఎలా ఉందో ప్రజలకు తెలిసిపోతుందన్నారు. గత ప్రభుత్వాలు శంకుస్థాపన చేసిన వాటిని ప్రారంభం చేసి మేమే చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం గప్పాలు కొడుతోందని ఆరోపించారు. నల్లగొండ దత్తత తీసుకుంటా అన్న కేసీఆర్ కనుమరుగైపోయాడన్నారు. కేఏ పాల్ ప్రెస్ మీట్ అనంతరం ప్రెస్ క్లబ్ కు మొదటిసారి విచ్చేసిన డాక్టర్ కేఏ పాల్ కు నల్లగొండ ప్రెస్ క్లబ్ తరఫున జ్ఞాపిక అందజేశారు.

# ప్రతిభను గుర్తించి ఆ దిశగా ప్రోత్సహించాలి

• భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 21 (జనంసాక్షి) : విద్యార్థులను చిన్నతనంలోనే వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ,ఆ దిశగా ప్రోత్సహించి నప్పుడే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. పెద్ద అంబర్పేట్ లోని డిస్కవరీ ఓక్స్ పాఠశాలలో ఖేలోత్సవ్ 2.0 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడుతూ గెలుపు ఓటములు సంబంధం లేకుండా ,ప్రతి విద్యార్థి క్రీడలలో పాల్గొని శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రీడలలో రాణించడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా అత్యంత కీలకమని పేర్కొన్నారు. పలు క్రీడా విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ క్రీడల ప్రాధాన్యతను వివరించారు. విద్యతో పాటు శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమని విద్యార్థులు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. హయత్ నగర్, పెద్ద అంబర్ పేట్, లక్ష్మారెడ్డి పాలెంలో ని డిస్కవరీ ఓక్స్ పాఠశాలలో ఖేలోత్సవ్ 2.0 పేరుతో వార్షిక క్రీడా ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన కవాతు, క్రీడా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జాన్ మనోజ్ , పాఠశాల డైరెక్టర్ లు శరత్ చంద్రారెడ్డి, నీలిమారెడ్డి, ప్రిన్సిపల్ సారా అజాం క్రీడాశిక్షకులు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒకేసారి 4 స్పెషల్ స్కీమ్స్ ప్రకటించిన బ్యాంక్..



చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో పలు బ్యాంకులు కొత్త స్కీమ్స్ కూడా తీసుకొస్తున్నాయి. వీటి కింద ఎక్కువ వడ్డీ రేట్లు అందిస్తున్నాయి. కిందటి రోజు ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒక స్పెషల్ డిపాజిట్ స్కీమ్ తీసుకురాగా.. ఇప్పుడు మరో బ్యాంకు కూడా అదే బాటలో పయనించింది. ఏకంగా 4 స్పెషల్ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. గత కొంత కాలంగా చాలా బ్యాంకులు వడ్డీ రేట్లను ఎక్కువగా ఆఫర్ చేస్తుండటం ఒక కారణం కావొచ్చు. బ్యాంకుల్లో డిపాజిట్లపై వడ్డీ రేట్లను బట్టి గ్యారెంటీ రిటర్న్స్ ఆశించవచ్చు. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు వడ్డీ కాస్త ఎక్కువ ఇస్తాయి. అయితే ఇంకా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఎక్కువగానే ఉంటుందని చెప్పొచ్చు. పలు బ్యాంకులు కొంతకాలంగా డిపాజిట్లకు సంబంధించి కొత్త స్కీమ్స్ ఆఫర్ చేస్తున్నాయి. అంటే నిర్దిష్ట కాల పరిమితితో ఎక్కువ వడ్డీ రేట్లు అందిస్తూ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని తీసుకొస్తున్నాయి. ఇప్పుడు నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఒకేసారి 4 స్పెషల్ ఎఫ్‌డీ పథకాల్ని ప్రకటించింది. దీంతో ఇప్పుడు రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం వడ్డీ అందుతుండగా.. సీనియర్ సిటిజెన్లకు మాత్రం 9.25 శాతం వరకు వడ్డీ అందుతోంది. ఈ మేరకు ఈ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు అధికారిక ప్రకటన విడుదల చేసింది. 2024, మార్చి 18 నుంచే కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. గరిష్టంగా రూ. 5 కోట్ల వరకు డిపాజిట్ చేయొచ్చని వెల్లడించింది.

కొత్త స్పెషల్ స్కీమ్స్ వివరాలు ఇప్పుడు చూద్దాం. 366 రోజుల నుంచి 1095 రోజుల స్పెషల్ డిపాజిట్లపై జనరల్ సిటిజెన్లకు 7.75 శాతం వడ్డీ అందిస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 8.50 శాతం వడ్డీ వస్తోంది.

400 రోజుల టెన్యూర్‌తో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం తీసుకురాగా.. ఇక్కడ రెగ్యులర్ సిటిజెన్లకు 8.4 శాతం, సీనియర్ సిటిజెన్లకు 9.15 శాతం వడ్డీ అందుతోంది. 555 రోజుల స్పెషల్ డిపాజిట్‌పై వరుసగా వీరికి 8.50 శాతం, 9.25 శాతం చొప్పున వడ్డీ ఇస్తోంది బ్యాంకు. 1111 రోజుల స్పెషల్ టెన్యూర్ డిపాజిట్‌పైనా ఇంతే మొత్తం వడ్డీ అందిస్తుండటం గమనార్హం.

ఈ బ్యాంకులో సాధారణంగా 7 రోజుల నుంచి పదేళ్ల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3.25 శాతం నుంచి గరిష్టంగా 850 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే 4 శాతం నుంచి గరిష్టంగా 9.25 శాతం వరకు వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది.

ఇతర స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల విషయానికి వస్తే శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్స్‌కు 3.75 శాతం నుంచి 8.50 శాతంగా ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు 4 నుంచి 9.20 శాతంగా ఉంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్లకు పైమాదిరిగానే ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 9 శాతం వడ్డీ వస్తోంది. సూర్యోదయ్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్లకు 4 నుంచి 9.01 శాతం, 4.40 శాతం నుంచి 9.25 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి.




## లక్షను రూ. 15 కోట్లు చేసిన స్టాక్ ఇది..
# టార్గెట్ ప్రైస్ భారీగా పెంపు!

స్టాక్ మార్కెట్లలో షార్ట్ టర్మ్ కంటే దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లు మంచి రిటర్న్స్ అందుకుంటారన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మనం అలాంటి ఒక స్టాక్ గురించే తెలుసుకుందాం. ఇక్కడ ముఖ్యంగా బోనస్ షేర్లతోనే ఇన్వెస్టర్ల పంట పండిందని చెప్పొచ్చు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు సార్లు బోనస్ షేర్లను ఇష్యూ చేయడం విశేషం. దీంతో పెట్టుబడిపై ఎన్నో రెట్ల రాబడి అందుకున్నారు. దీని గురించి చూద్దాం. మీరు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? లాంగ్ టర్మ్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ కేవలం స్టాక్ ధర పెరగడంతో మాత్రమే లాభం పొందదు. డివిడెండ్లు, బోనస్ షేర్లు, షేర్ల బైబ్యాక్, స్టాక్ స్ప్లిట్ వంటివి ఎన్నో ప్రభావితం చేస్తుంటాయి. దీంతో ఎలాంటి అదనపు పెట్టుబడి లేకుండానే అదిరిపోయే రిటర్న్స్ సొంతం చేసుకోవచ్చు. అందుకే దిగ్గజ పెట్టుబడిదారులు చాలా మంది కూడా స్టాను దీర్ఘకాలం హోల్డ్ చేయాలని చెబుతుంటారు. సక్సెస్ అయింది ఎక్కువగా అలాంటి వారే కావడం విశేషం. అలా దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో రిటర్న్స్ అందించిన స్టాక్స్‌లో ఒకదాని గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. అదే సంవర్ధన మదర్‌సన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్. లాంగ్ టర్మ్ ఇన్వెస్టర్లకు ఇది ఏకంగా 1,38,900 శాతం రిటర్న్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 112 లెవెల్స్‌లో ఉంది. గత కొంత కాలంగా ఈ షేరు కాస్త ఒడుదొడుకులకు లోనైంది. అంతలా రిటర్న్స్ అందించలేదు. ఏడాదిలో 70 శాతం రిటర్న్స్ ఇచ్చినప్పటికీ సుదీర్ఘ కాలంలో మాత్రం భారీగా పెరిగింది. దీని మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 75.62 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 126.50 కాగా.. కనిష్ట ధర రూ. 111.40 గా ఉంది. షార్ట్ టర్మ్‌లో పెద్దగా రిటర్న్స్ అందించని ఈ స్టాక్ లాంగ్ టర్మ్‌లో ఇన్వెస్టర్ల పంట పండించింది. తలరాతనే మార్చేసింది.



1999లో ఈ స్టాక్ ధర పైసా కంటే తక్కువే. అంటే 25 ఏళ్ల కింద కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టి అలాగే హోల్డ్ చేసినట్లయితే ఆ పెట్టుబడి ఇప్పుడు రూ. 15 కోట్లకు చేరింది.

5 సార్లు బోనస్ షేర్లు..

రెండు దశాబ్దాల వ్యవధిలో ఈ కంపెనీ ఏకంగా 5 సార్లు బోనస్ షేర్లను ప్రకటించింది. ప్రతిసారీ 1:2 రేషియోలో అంటే ఇన్వెస్టర్ దగ్గర ఉన్న ప్రతీ 2 షేర్లకు అదనంగా ఒక షేరు ఉచితంగా వచ్చి చేరింది. ఇలా మొత్తం 5 సార్లు ఇన్వెస్టర్లు ఫ్రీ షేర్లు పొందారు.

# రూ.1 లక్షకు ఎంతొస్తుంది? పన్ను ఆదాకు ఏది బెస్ట్?

మీరు పన్ను ఆదా కోసం పెట్టుబడి పెట్టాలనుకుంటు న్నారా? మార్చి 31వ తేదీలోపు పూర్తి చేయండి. అలాగే కేంద్ర పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఎన్ఎస్‌సీ, 5 ఏళ్ల ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్.. ఈ రెండింటిలో ఏది బెటర్? రూ.1 లక్ష డిపాజిట్ పై ఎందులో ఎంతొస్తుంది? ట్యాక్స్ బెనిఫిట్స్ ఎలా ఉన్నాయి.. అనేది తెలుసుకుందాం. పన్ను ఆదా పెట్టుబడుల కోసం చాలా రకాల మార్గాలు ఉన్నాయి. అందులో చాలా పాపులర్ అయినవి కేంద్ర పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, 5 ఏళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్. ఈ రెండింటిలో పన్ను ఆదా బెనిఫిట్స్ తో పాటు ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, ఈ రెండింటిని పోల్చి చూసినప్పుడు ఎందులో ఎక్కువ లాభం? ఈ రెండు పథకాల ప్రయోజనాలు, పరిమితుల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఈ స్కీమ్స్‌లో రూ.1 లక్ష డిపాజిట్ చేస్తే ఎంత లాభం ఉంటుంది? నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్‌లో ప్రస్తుతం 6.8 శాతం వడ్డీ రేటు వస్తోంది. ప్రతి ఏటా కంపౌండింగ్ బెనిఫిట్స్ లభిస్తాయి. అదే ట్యాక్స్ సేవింగ్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయానికి వస్తే వడ్డీ రేట్లు బ్యాంకులను బట్టి 6 శాతం నుంచి 8 శాతం వరకు ఉన్నాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ జమ చేస్తారు. ఎఫ్‌డీ రేట్లు ముందుగా ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తాయి. ఎన్ఎస్‌సీ పెట్టుబడులు సెక్షన్ 80సీ పరిధిలోకి వస్తాయి. దీంతో రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు. ఇది ఓవరాల్ రిటర్న్స్ ని పెంచుతుంది. మరోవైపు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ అనేది ట్యాక్స్ పరిధిలోకి వస్తుందని గుర్తుంచుకోవాలి. రూ. 40 వేల వడ్డీ లిమిట్ దాటితో 10 శాతం టీడీఎస్ కట్ అవుతుంది. ఇది సీనియర్ సిటిజన్లకు రూ.50 వేలుగా ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనా రూ.1.5 లక్షల వరకు పన్ను బెనిఫిట్స్ పొందవచ్చు. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లో కనీసం రూ.100 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్ఠ పరిమితి అంటూ ఏమీ లేదు. 5 ఏళ్ల ఫిక్స్‌డి డిపాజిట్లలో



బ్యాంకులను బట్టి పెట్టుబడి లిమిట్ మారుతుంటుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్ లో 5 ఏళ్ల లాకిని పీరియడ్ ఉంటుంది. ప్రత్యేక సందర్భాల్లో ప్రీమెచ్యూర్ చేస్తే పెనాల్టీలు కట్టాలి. ఎఫ్‌డీలు సైతం 5 ఏళ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. అయితే, కొన్ని బ్యాంకులు ప్రీమెచ్యూర్ విత్ డ్రా ఆప్షన్ అందిస్తున్నాయి. అయితే పెనాల్టీలు ఉంటాయి. ఈ రెండు పథకాలు చాలా తక్కువ రిస్క్ ఉండే పథకాలు. ఎన్ఎస్‌సీ స్కీమ్ కి కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉంటుంది. అలాగే డిపాజిట్లకు రూ.5 లక్షల వరకు ఇన్సూరెన్స్ కవరేజీ ఉంటుంది.

# వెంటనే పూర్తి చేయాలని ఆదేశం!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని ఎంపిక చేసిన బ్యాంకులకు తీవ్ర హెచ్చరికలు చేసింది. సైబర్ దాడులు జరిగేందుకు అవకాశం ఉందని, అలాంటి రిస్క్‌లను ఎదుర్కొనేందుకు సెక్యూరిటీని తీవ్రతరం చేయాలని ఆదేశించింది. సీఎస్ఐటీఈ ప్రత్యేక తనిఖీల్లో లోపాలు గుర్తించినట్లు వెల్లడించింది. బ్యాంకుల పని తీరు, వాటి భద్రతపై ఎప్పటికప్పుడు నిఘా వేస్తుంది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. మార్గదర్శకాలను ఉల్లంఘించిన బ్యాంకులపై చర్యలు తీసుకోవడంతో పాటు సైబర్ దాడుల వంటి రిస్కులు ఎక్కువగా ఉన్న వాటిని హెచ్చరిస్తుంది. తాజాగా అలాంటి హెచ్చరికలే చేసింది. కొన్ని బ్యాంకులకు తీవ్రమైన సైబర్ దాడుల ముప్పు పొంచి ఉన్నట్లు హెచ్చరికలు చేసిందని ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. వాటిని ఎదుర్కొనేందుకు వెంటనే సెక్యూరిటీని బలోపేతం చేసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నాయి. ఈ మేరకు సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎక్జామినేషన్ సిఫార్సుల మేరకు బ్యాంకులకు హెచ్చరికలు పంపించింది రిజర్వ్ బ్యాంక్. తమ తనిఖీల్లో లోపాలు గుర్తించిన ప్రతి చోటా ఆర్‌బీఐ యాక్షన్ పాయింట్లను కూడా అందించింది. సీఎస్ఐటీఈ అనేది ఆర్‌బీఐకి అనుబంధంగా పని చేస్తుంది. విపత్తులను ఎదుర్కొనేందుకు బ్యాంకుల సన్నద్ధత, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ ప్లాట్ ఫామ్స్ సామర్థ్యాలు, మోసాలను గుర్తించే సామర్థ్యం వంటి వివిధ రకాల బ్యాంకుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు సహాయం చేస్తుంది. అన్ని బ్యాంకుల ఐటీ సిస్టమ్స్ లో లోతైనా పరిశీలన చేస్తుంది ఈ పర్యవేక్షణ బృందాలు. గ్రే ప్రాంతాలను గుర్తించి తీసుకువాల్సిన చర్యలను సూచిస్తాయి. అయితే, సాధారణంగా రిజర్వ్ బ్యాంక్ ప్రతి ఏటా నిర్వహించిన యాన్యువల్ రిస్క్ అసెస్మెంట్ తనిఖీలకు సీఎస్ఐటీఈ అనేది వేరుగా ఉంటుంది. బ్యాంకులపై నిఘా పెంచే క్రమంలో ఈ సెబర్ సెక్యూరిటీ ఫ్రేమ్ వర్క్ ప్రారంభించింది ఆర్‌బీఐ. 'బ్యాంకుల్లోని సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాల్లో ఉన్న లోపాలను గుర్తించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సారి ఎక్కడ చర్యలు తీసుకోవాలో సూచిస్తూ కొన్ని యాక్షన్ పాయింట్లు అందించింది. ' అని ఓ బ్యాంక్ పేర్కొన్నట్లు మనీకంట్రోల్ పేర్కొంది. ఈ విషయంపై ఆర్‌బీఐకి ఇ-మెయిల్ పంపించగా ఎలాంటి సమాధానం రాలేదని తన కథనంలో పేర్కొంది. మరోవైపు.. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ టి.రాబి శంకర్ ఫిబ్రవరి 9 వ తేదీన కీలక వ్యాఖ్యలు చేశారు. బ్యాంకింగ్ సెక్టార్ సరికొత్త సైబర్ సెక్యూరిటీ రిస్క్‌లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కస్టమర్ల సౌకర్యం సహా ఇతర అంశాలపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, దాంతో పాటు మెరుగైన సౌకర్యాలను అందించాలన్నారు. ఈ మేరకు ముంబైలో జరిగిన 19 వ బ్యాంకింగ్ టెక్నాలజీ కాన్ఫరెన్స్ లో పేర్కొన్నారు. బ్యాంకులు తమ సెక్యూరిటీ వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలని, లోపాలు గుర్తించిన వాటిని సరి చేసుకోవాలన్నారు.

# జాతీయం అంతర్జాతీయం

# అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్

### కేజ్రీని విచారించేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి



**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్ తగిలింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీని విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో డిసెంబర్ 5న మాజీ సీఎంను విచారిచేందుకు ఈడీ అనుమతి కోరగా.. అందుకు ఎల్జీ తాజాగా పర్మిషన్ ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఎల్జీ కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసినట్లు సదరు వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మే 10 నుంచి జూన్ 1 వరకు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరైంది. జూన్ 2న ఆయన మళ్లీ జైలులో లొంగిపోగా, జూన్ 20న ట్రయల్ కోర్టులో బెయిల్ దక్కింది. బెయిల్‌ను ఈడీ సవాల్ చేయడంతో జూన్ 25న హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. జూన్ 26న ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. జూలై 12న ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ సీబీఐ అప్పటికే అరెస్టు చేయడం వల్ల ఆయన జైలులోనే ఉండాల్సి వచ్చింది. ఇక సెప్టెంబర్ 13న సీబీఐ కేసులోనూ కేజ్రీకి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ దక్కడంతో ఆరునెలల పాటు జైలుజీవితం గడిపిన ఆయన చివరికి సెప్టెంబర్ 14వ తేదీన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులోనే ఈడీ మరోసారి కేజ్రీవాల్‌ను విచారించేందుకు సిద్ధమవుతోంది.

# అరబిష్ భాషలో రామాయణం, మహాభారతం

కువైట్‌లో బుక్ రిలీజ్



**న్యూఢిల్లీ:** భారతీయ ఇతిహాస గ్రంథాలు రామాయణం, మహాభారతం పుస్తకాలను అరబిష్ భాషలో తర్జుమా చేశారు. ఆ ట్రాన్స్‌లేట్ చేసిన పుస్తకాలను కువైట్‌లో ఇవాళ ప్రచురణకర్తలు ప్రదర్శించారు. ప్రధాని మోదీ కువైట్‌లో పర్యటిస్తున్న నేపథ్యంలో.. ఆ రెండు బుక్స్‌ను పబ్లిషర్స్ మీడియాకు ప్రజెంట్ చేశారు. రామాయణం, మహాభారత గ్రంధాలను అరబిక్ భాషలో రాసేందుకు రెండు ఏళ్లు పట్టినట్లు బుక్ పబ్లిషర్స్ పేర్కొన్నారు. రెండు పుస్తకాల నుంచి భారతీయ సంస్కృతిని అర్థం చేసుకున్నట్లు ట్రాన్స్‌లేటర్ తెలిపారు.

# కానిస్టేబుల్ ఇంట్లో 40 కేజీల వెండి లభ్యం



**న్యూఢిల్లీ:** మధ్యప్రదేశ్‌లోని భూపాల్‌లో భారీగా వెండి స్వాధీనం చేసుకున్నారు. లోకా యుక్త జరిపిన తనిఖీ ల్లో సుమారు 40 కిలోల వెండి లభ్యమైంది. రవాణా శాఖలో కానిస్టేబు ల్‌గా చేసిన వ్యక్తి ఇంట్లో లోకా యుక్త తనిఖీలు చేపట్టింది. అయితే ఆ సెర్చ్‌లో వెండి చిక్కింది. దీంతో పాటు కొంత నగదును కూడా సీజ్ చేశారు.

# విరాట్ కోహ్లీకి చెందిన ఓ పబ్‌కు నోటీసులు



**న్యూఢిల్లీ:** టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందిన ఓ పబ్‌కు అధికారులు నోటీసులు జారీ చేశారు. బెంగళూరులోని ఎమ్‌జీ రోడ్డులో ఉన్న కోహ్లీకి చెందిన వన్ 8 కమ్యూన్ పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహానగర పాలిక అధికారులు గుర్తించారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం సమీపంలోని ఎమ్‌జీ రోడ్డులో గల రత్నం కాంప్లెక్స్‌లో ఆరవ అంతస్తులో ఉన్న ఈ రెస్టారెంట్ అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ సహా ఎలాంటి అనుమతులూ లేకుండానే నిర్వహిస్తున్నారని సామాజిక కార్యకర్త వెంటకేష్ బెంగళూరు సివిల్ బాడీకి ఫిర్యాదు చేశారు. ఫైర్ సేఫ్టీ చర్యలు లేకపోవడం వల్ల ప్రమాదం పొంచి ఉందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరిపిన బీబీఎంపీ అధికారులు.. ఆ ఫిర్యాదు నిజమేనని తేల్చారు. ఈ మేరకు నవంబర్ 29న కోహ్లీకి చెందిన ఆ పబ్‌కు నోటీసులు జారీ చేశారు. అయితే, పబ్ యాజమాన్యం నోటీసులకు స్పందించక పోగా దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో విఫలమైంది. దీంతో అధికారులు కోహ్లీ పబ్‌పై మరోసారి చర్యలకు పూనుకున్నారు. ఈ మేరకు తాజాగా నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లోగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన ఎన్‌వోసీని సమర్పించాలని ఆదేశించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, ఈ ఏడాది జులైలో కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్‌పై ఎఫ్ఐఆర్ నమోదైన విషయం తెలిసిందే. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఉజ్జయిని మహాకాలేశ్వర దేవాలయంలో విషాదం



**భువనేశ్వర్:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గల ఉజ్జయిని మహాకాలేశ్వర దేవాలయంలో విషాదం చోటు చేసుకుంది. ఆలయంలోని ఫుడ్ సెంటర్ లో గల యంత్రంలో దుపట్టా చిక్కుకుని మహిళ మృతి చెందింది. శనివారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రజనీ ఖత్రీ అనే 30 ఏళ్ల మహిళ శనివారం ఉదయం ఆలయంలోని అన్న క్షేత్రంలోగల వంటగదిలో పనిచేస్తోంది. ఆ సమయంలో ఆమె మెడకు ఉన్న దుపట్టా బంగాళాదుంపలు కట్ చేసే యంత్రంలో చిక్కుకుపోయింది. అనంతరం దుపట్టా ఆమె మెడకు బిగుసుకుపోవడంతో ఊపిరాడక ప్రాణాలు కోల్పోయింది. గమనించిన సిబ్బంది రజనీ ఖత్రీని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. నివేదిక తర్వాత ఆమె మృతికి గల కచ్చితమైన కారణాలు వెల్లడవుతాయని అధికారులు పేర్కొన్నారు.

# ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్ బీజేపీలోకి కీలక నేతలు



**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల ముందు దేశ రాజధాని ఢిల్లీలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలు బల్బీర్ సింగ్, సుఖ్‌బీర్ దలాల్ రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ, పార్టీ జనరల్ సెక్రెటరీ ఆశీశ్ సూద్, కేంద్ర మంత్రి హర్ష మల్హోత్ర సమక్షంలో ఆ ఇద్దరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బల్బీర్ సింగ్ ఏకంగా ఆరు పర్యాయాలు ఢిల్లీ సిక్ గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. బీజేపీ ప్రభుత్వం తన సూచనను పరిగణలోకి తీసుకోవడం లేదని, ఢిల్లీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే స్కూళ్లలో పంజాబీ టీచర్‌లను నియమించడం లేదని ఆయన ఆరోపించారు. ఢిల్లీ సర్కారు ఏ పనీ సరిగా చేయడం లేదని సుఖ్‌బీర్ దలాల్ విమర్శించారు. కాగా, ఢిల్లీలో వచ్చే ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు

# పారమిత హెరిటేజ్ పాఠశాల టెడ్ ఎడ్ క్లబ్ కళాభారతి ఆడిటోరియంలో ప్రారంభోత్సవం






ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21 (జనంసాక్షి) :**

పారమిత హెరిటేజ్ అంతర్జాతీయ టెడ్ వేదికపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అద్భుత ప్రసంగం స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల టెడ్ ఎడ్ క్లబ్ ప్రారంభోత్సవం కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి ముఖ్య అతిధిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల నుండి ఇద్దరు విద్యార్థులు, పారమిత పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు వారి టెడ్ టాక్స్ ని అద్భుతంగా ప్రదర్శించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శ్రీహిత.యం కె.జి.బి.వి. చొప్పదండి, లక్ష్మీ శ్లోక.డి, జడ్.పి.హెచ్.ఎస్. ఆసిఫ్ నగర్ లు ఈ టెడ్ టాక్ లో అద్భుతంగా ప్రసంగించి రాష్ట్ర విద్యావ్యవస్థ లో సరికొత్త చరిత్ర కు నాంది పలికారు. జిల్లా పాలనాధికారి ఆదేశాలననుసరించి ఈ ఇద్దరు విద్యార్థులు పారమిత హెరిటేజ్ పాఠశాలలో గత రెండు నెలలు గా టెడ్ క్యురేటర్ హన్మంతరావు ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. వీరికి రోజువారీ పాఠ్యాంశాలు, వసతిని పారమిత విద్యాసంస్థలే ఉచితంగా అందించాయి. ప్రభుత్వ పాలనాధికారి అద్భుత ఆలోచన మేరకు జల్లా విద్యాశాఖ , పారమిత విద్యాసంస్థలకు మధ్య జరిగిన ఒప్పందం లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో పారమిత పాఠశాల నిర్వహించిన టెడ్ టాక్ ఎంపిక పోటీలలో పాఠశాల స్థాయిలో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొనగా మండల స్థాయికి 69 మంది విద్యార్థులు ఎంపికయ్యారు ఈ 69 మందికి పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో మండలస్థాయి పోటీలు నిర్వహించంగా అందులో 40 మంది విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. జిల్లాస్థాయికి ఎంపికయిన 40 మంది విద్యార్థులకు పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఉచిత వసతితో కూడిన శిక్షణను అందించారు. ఆ పై నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో 40 మంది విద్యార్థులకు పాల్గొనగా, 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ 20 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ సంవత్సరము పారమిత టెడ్ క్లబ్ వారిచే శిక్షణ ఇస్తారు. విద్యార్థులు ఎంచుకున్న విషయాల్లో సమగ్ర అధ్యయనం చేయడం, పుస్తక పఠనం, పరిశోధనలు చేయడం, బహుకరణలో మెళకువలు నేర్చుకోవడానికి పారమిత ఎడ్, టెడ్ క్లబ్స్ ప్రత్యేక శిక్షణ ఇస్తాయి. ఎంపికైన విద్యార్థులకు శిక్షణతో పాటు పుస్తకాలు, అంతర్జాల సౌకర్యం, ఉచిత భోజన, వసతి గృహ సదుపాయాలు కల్పిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ, ముమ్ముందు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు , అంతర్జాతీయ వేదికపై రాణించడానికి ఈ భాగస్వామ్యం ఎంతగానో ఉపయోగపడు తుందని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రపంచ వేదికపై మాట్లాడేలా శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న పారమిత విద్యాసం స్థలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రభాకర్ రావు మండల విద్యాధికారి గంగాధర, వివిధ మండలాల విద్యాధికారులు, పారమిత విద్యాసంస్థల అధినేత డా.ఇ.ప్రసాద రావు, టెడ్ క్యురేటర్ కె. హన్మంతరావు, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, టి.యస్.వి. రమణ, ప్రధానోపాద్యాయులు గోపీకృష్ణ, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాద్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ముస్తాబాద్ మండలంలో ఆకస్మిక పరిశీలన**

**ముస్తాబాద్ డిసెంబర్ 21 (జనం సాక్షి)**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా కొనసాగుతున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు మండలంలోని పోతుగల్ లో అధికారులు సర్వే చేస్తుండగా, శనివారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా గ్రామాల్లో దరఖాస్తుదారుల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన కింద జిల్లాలోని ఆయా గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అర్జీదారుల పూర్తి వివరాలు తెలుసుకునేందుకు అధికారులు సంబంధిత గ్రామాలు, మున్సిపాలిటీలోని వార్డుల్లో మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే చేస్తున్నారని వివరించారు. క్షేత్ర స్థాయిలో అన్ని వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. సర్వేకు వచ్చే అధికారులకు దరఖాస్తుదారులు సహకరించాలని కోరారు. ముస్తాబాద్ ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో బోరు మోటర్ , ఏర్పాటు చేస్తానన్నారు , మండల రైతులకు వ్యవసాయానికి మానేరు నీరు తేర్లుమద్ది వరకు అందించాలని కలెక్టర్ గారిని కోరిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, వెంట మాజీ ఎంపిటిసి గజ్జలరాజు, గుండెల్లి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు నరేష్, మోహన్ రెడ్డి, రాజు, మామిండ్ల ఆంజనేయులు, భాను, ప్రభుత్వ అధికారులు, హౌసింగ్ డీఈ భాస్కర్, డీఎల్ పీఓ నరేష్, ఎంపీఓ బీరయ్య , పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఆఫర్ బిక్షపతి, రాజు, శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులను ఆదుకుంటున్నాం.**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21 (జనంసాక్షి) :**



ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులను ఆదుకుంటున్నామని అనారోగ్యకారణాల వల్ల ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో ఊరట లభిస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సుడా కార్యాలయంలో లబ్దిదారులకు నరేందర్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మా వంతు కర్తవ్యంగా అర్హులైన వారికి లబ్ది చేకూరే విధంగా కృషి చేస్తున్నామని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఏదో విధంగా ఆదుకుంటున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న వారిలోఎం. మల్లమ్మ, కోయెడ దేవయ్య, కె.పోచయ్య,జాగిరి తిరుపతి, బక్క శాంతమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కొట్టె ప్రభాకర్, అస్తపురం తిరుమల, మామిడి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి నింపిన అల్ఫోర్స్ గణితోత్సవ్ , శ్రీనివాస రామానుజనకు ఘన నివాళి







**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21 (జనంసాక్షి) :**

శ్రీనివాస రామనుజన్ సేవలు చాలా చారిత్రాత్మకమైనవని, భారత దేశం గర్వించదగ్గ గొప్ప గణిత శాస్త్రజ్ఞులని కల్వకుంట రామకృష్ణ ప్రిన్సిపాల్, ఎస్.ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత , ఇతర అతిథులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించినటువంటి అల్ఫోర్న్ గణితోత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులందరు శ్రీనివాస రామానుజన్ మార్గదర్శకాలను పాటించి వారి ఆశయ సాధనకై కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు తరగతి విషయాలతో పాటు సాంస్కృతిక అంశాల పట్ల సమగ్రమైన అవగాహన కల్పించాలని, అందులో పాల్గొనేలా ప్రోత్సాహాన్ని అందించి సమాజంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రత్యేకంగా ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికై, సృజనాత్మకతను పెంపొందించుకోవడానికై వివిధ కళలలో పాల్గొనడం అనివార్యం అని తెలిపారు. సాంస్కృతిక అంశాల పట్ల అవగాహన ఉండడం ద్వారా వివిధ పోటీ పరీక్షలలో సైతం విజయాన్ని పొందడానికై మార్గాన్ని సుగమం చేస్తుందని గుర్తుచేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అత్యుత్తమ ఘనిత భోదనను అందించడం చాలా హర్షదాయకమని, వారి విధివిధానాలు చాలా గొప్పవని ప్రశంసించారు. విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ గణిత శాస్త్రంలో చిన్నతనం నుండే నూతన ఆవిష్కరణలకు నాంది పలికినటువంటి మహనీయుడు శ్రీనివాస రామానుజన్ అని గుర్తుచేస్తూ నేటికి వారు ప్రవేశపెట్టినటువంటి సూత్రాలు, పలు అంశాలు పలు దేశాలలో నేటికి అమలులో ఉండడం వారి కృషికి నిదర్శనం అని తెలిపారు. రామానుజన్ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని కొత్త విషయాలను కనుక్కోవాలని తల్లిదండ్రుల కీర్తిప్రతిష్టలను పెంచాలని సూచించారు. ఇటీవల కాలంలో నిర్వహింపబడినటిన (డిసెంబర్ 15, 2024)న నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ మాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ కరీంనగర్ జోన్ విజేతలకు నేడు బహుమతులు ప్రధానం చేయడం జరిగినదని తెలిపారు.

**కరీంనగర్ జోన్ విజేతలు:**

5వ తరగతి: మొదటి బహుమతి మనీష్, ద్వితీయ బహుమతి యన్. నిరాట్ నందన్, తృతీయ బహుమతి సధన్, 6వ తరగతి: మొదటి బహుమతి కె. శివ కార్తిక్, ద్వితీయ బహుమతి ఎ. కార్తిక్, తృతీయ బహుమతి సాయి రిత్విక్,
7వ తరగతి: మొదటి బహుమతి ఎ. చైత్ర, ద్వితియ బహుమతి జి. కార్తిక్, తృతీయ బహుమతి శివ రామ కృష్ణ, 8వ తరగతి: మొదటి బహుమతి ఎ. ఆరాధ్య, ద్వితీయ బహుమతి జి. రామ్చరన్, తృతీయ బహుమతి సి. హెచ్. అశ్వత్ రెడ్డి, 9వ తరగతి: మొదటి బహుమతి ఎస్. జయవర్ధన్, ద్వితీయ బహుమతి యం. అద్వైత్, తృతీయ బహుమతి కె. అగస్త్య,10వ తరగతి: మొదటి బహుమతి ఎస్. దీరజ్, ద్వితీయ బహుమతి ఎస్. శౌర్య తేజ, తృతీయ బహుమతి ఆసియ,

**అల్ఫోర్స్ విద్యాసంస్థల విభాగం విజేతలు:**

5వ తరగతి: మొదటి బహుమతి టి. శృతి, ద్వితీయ బహుమతి సి. హెచాహర్షిత్ రెడ్డి, తృతీయ బహుమతి వి. ఆర్యన్, 6వ తరగతి: మొదటి బహుమతి జి. సహస్ర, ద్వితీయ బహుమతి డి. దక్త్రకార్, తృతీయ బహుమతి సి.హెచ్.మహా, 7వ తరగతి: మొదటి బహుమతి ఇ. లిఖిత్, ద్వితీయ బహుమతి డి.సుహాన్ ప్రజ్ఞ, తృతీయ బహుమతి యన్. సహర్ష్, 8వ తరగతి: మొదటి బహుమతి పి. వంశీకృష్ణ, ద్వితీయ బహుమతి ఎ. గౌతమ్, 9వ తరగతి: మొదటి బహుమతి యం.ఈశ్వర్ సాయి, ద్వితీయ బహుమతి సంయుతి, తృతీయ బహుమతి తల్హా అదీన్ 10వ తరగతి: మొదటి బహుమతి వై. ఆశ్రిత ప్రియ, ద్వితీయ బహుమతి, అరవింద్, తృతీయ బహుమతి డి. హర్షిత్ పొందారు.

ఈ కార్యక్రమంలో దృమిన్ పాండ్య, ప్రముఖ విద్యావేత్త, వివిధ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

**నిర్మల్ బ్యూరో, డిసెంబర్21 (జనంసాక్షి)**



ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆమె రెవెన్యూ, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక త్రవ్వకాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దారులు ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు.. రెవెన్యూ అధికారులు పోలీసు శాఖ వారి సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. ఇసుకతోపాటు మొరం అక్రమ రవాణా నూ పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడి మైన్స్ రవీందర్, డిపిఓ శ్రీనివాస్, నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి లు, తహసిల్దార్లు, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీటికి తండ్లాట

**నెలరోజులుగా మంచినీటికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులు**

**చిగురుమామిడి, డిసెంబర్ 21(జనంసాక్షి)**



చిగురుమామిడి మండల కేంద్రంలోని ఎనిమిది, తొమ్మిదవ వార్డులో గత నెల రోజుల నుండి మంచినీరు రాకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కాలనీలో మంచినీటి సరఫరా కోసం గత ముప్పై సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పైప్ లైన్ పగిలిపోవడంతో త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. పగిలిన పైపులైన్ల స్థానంలో మరమ్మత్తులు చేసి కొత్త పైపులైన్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. నెల రోజులకు పైగా నల్లాల ద్వారా త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలగడంతో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నుంచి వచ్చే నీరు కూడా నాలుగైదు బిందెలకు మించి రావడంలేదని తెలిపారు.ఆ నీరు కూడా అందరికి రాదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇక్కడి ప్రజల మంచినీటి కష్టాలు తొలగించాలని కోరుతున్నారు.

## ప్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డు అందుకున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21(జనంసాక్షి) :**



గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్ చిట్టుమల్ల.

ఆసియా టు డే ఇండియా సంస్థ వైద్యరంగంలో ఉత్తమ అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్‌కు ప్రతి సంవత్సరం అందజేసే ఫ్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డును కరీంనగర్‌లోని శ్రీసాయి లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్‌కు 2024 సంవత్సరానికిగాను లభించింది. ఈ అవార్డుల ప్రధానోత్సవం శనివారం హైదరాబాద్‌లో ఆ సంస్థ నిర్వహించగా శ్రీసాయి లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ చైర్మెన్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ చిట్టుమల్ల, మాజీ మంత్రి, బీజెపీ నాయకులు ఈటల రాజేందర్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సమక్షంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. వైద్యరంగంలో ఆధునిక చికిత్సలని ముఖ్యంగా మినిమల్ ఇన్వాసీవ్ సర్జరీ (లాపరోస్కోపిక్, లేజర్ సర్జరీ) ని మారుమూల ప్రాంతంలోని పేద ప్రజలకు ప్రదీప్‌కుమార్ అందిచడం అభినందనీయమని ఈ సందర్భంగా గవర్నర్ ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ముఖ్య కార్యానిర్వాహణాధికారి డాక్టర్ కంచన్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై కేసు పూర్తి రాజకీయ కక్ష సాధింపే

**హుజురాబాద్ , డిసెంబర్ 21 ( జనం సాక్షి) :**



కాంగ్రెస్ సర్కారు దుశ్చర్య లకు భయపడేది లేదు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసు పూర్తిగా అక్రమమని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఫార్ములా%-%ఈ కార్ రేసింగ్ అవకతవకల పేరుతో కేటీఆర్‌పై పెట్టిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమని ఆయన ఆరోపించారు. కేటీఆర్‌ను కేసులతో వేధిస్తే బీఆర్ఎస్ శ్రేణుల స్ఫూర్తి దెబ్బతిందని భావిస్తే అది రేవంత్ రెడ్డి సర్కారు భ్రమ మాత్రమే. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న కేటీఆర్ లాంటి నేతలపై తప్పుడు ఆరోపణలు పెట్టడం కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు ఉదాహరణ అని పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై పోరాడుతున్నందుకే కేసులుకేటీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు రాష్ట్ర ఇమేజ్ పెంచేందుకు ఆయన చేస్తున్న కృషికి ప్రజల మద్దతు పెరుగుతుండటమే కాంగ్రెస్ ప్రభుత్వానికి భయాన్ని కలిగించిందని కౌశిక్ రెడ్డి అన్నారు. రేవంత్ సర్కారు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా, రాజకీయ కక్ష సాధింపుతో వేధింపులకు పాల్పడుతోంది. తప్పుడు కేసులతో కేటీఆర్‌ను భయపెట్టే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ ఆగడాలను బహిర్గతం చేస్తోంది అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను అడ్డుకుంటారాని కేటీఆర్ పై పెట్టిన తప్పుడు కేసులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. “రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు చర్యలకు దిగితే, బీఆర్ఎస్ శ్రేణులు ఎదుర్కొంటాయి. కేటీఆర్ లాంటి నేతలపై తప్పుడు కేసులు పెడితే ప్రజా సమస్యలపై పోరాటం ఇంకా ఉధృతంగా సాగుతుంది, అని స్పష్టం చేశారు.రైతుల నుండి యువత వరకు, మద్దతు ఆయనకు ఉంటుందని కౌశిక్ రెడ్డి గారు వెల్లడించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్ పై కేసు పెట్టడం దుర్మార్గం. నిజాలను వెలుగులోకి తీసుకొచ్చి, కాంగ్రెస్ కుట్రలను పటాపంచలు చేయడం బీఆర్ఎస్ నాయకుల కర్తవ్యం,” అని అన్నారు. నిరంకుశ పాలనపై గట్టిగా పోరాటం
కేటీఆర్ పై పెట్టిన తప్పుడు కేసు రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్యాన్ని కించపరిచే చర్య అని అభివర్ణించిన కౌశిక్ రెడ్డి, రేవంత్ సర్కారు విధానాలను ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సమావేశం కోసం పిలుపు రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ ఆగడాలను గమనించి, దీనికి తీవ్రంగా ప్రతిఘటించాలి. కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసును తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం, అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.




# ప్రిన్సిపాల్ వేధిస్తున్నారంటూ విద్యార్థుల ఆందోళన

**విచారణకు కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశం**

**విద్యార్థులతో చర్చలు జరిపిన అదనపు కలెక్టర్**

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 21 (జనం సాక్షి )**



అందోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ తమను వేధిస్తున్నారంటూ శనివారం పాఠశాల విద్యార్థుల ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి వెంటనే పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారి చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో చర్చలు జరిపారు. విద్యార్థులు వివరించిన విషయాలను
కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అయన వెంట అందోల్ ఆర్డిఓ పాండు, టౌన్ సీఐ అనిల్

# కొమరం భీం జిల్లాలో పెద్దపులి హల్ చల్



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 21 (జనం సాక్షి)

**వరుస దాడులతో ప్రజల బెంబేలు**
**భయం గుప్పెట్లో రైతులు, కూలీలు**
**అటవీఅధికారులకు ప్రజల నుంచి పులుల సమాచారం**
**ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అటవీ, పోలీస్ అధికారులు**

తెలంగాణ రాష్ట్రంలో పులులకు ఆవాసం ఎక్కడ..? అని ప్రశ్నిస్తే.. తడబాటు లేకుండా గుర్తుకు వచ్చేది కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అని అధికారులు, ప్రజలు చెప్పక తప్పదు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో అడవులు ఉన్నప్పటికీ పులులు మాత్రం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నే ఎంచుకున్నాయి. ఎందుకంటే .. ఈ జిల్లా మహారాష్ట్రకు ఆను కొని ఉండడం ప్రధానాంశంగా చెప్పవచ్చు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గం మహారాష్ట్రకు పూర్తిగా ఆనుకొని సరిహద్దుగా ప్రాణహిత నది ప్రవహిస్తుంది. సిర్పూర్ కు ఆనుకొని మహారాష్ట్రలోని వీరూర్, బల్లార్షా, చంద్ర పూర్, గడిచాందుర్, గడిచిరోలి పట్టణాలు పూర్తిగా అడవులతో అనుసంధానం చేయబడి ఉన్నాయి. దాదాపు 200 కిలోమీటర్ల పొడవునా అడవులు విస్తరించి ఆనుకొని ఉన్నాయి. గత సంవత్సరం మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఉన్నత అధికారులు పులుల విషయంపై సంయుక్త సమావేశం నిర్వహించారు. తడోబా అభయారణ్యంలో దాదాపు 200 పైచిలుకు పెద్ద పులులు ఉన్నట్లు మహారాష్ట్ర అటవీశాఖ అధికారులు తెలంగాణ అటవీ శాఖ అధికారులకు తెలిపారు. దాదాపు నెల రోజులుగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పుల్ల సంచారం అధికంగా ఉండడం తో పాటు మనుషులను, జంతువులను వేటాడుతున్నాయి. గతనెల నవంబర్ 29 వ తేదీన కాగజ్ నగర్ మండలంలోని విలేజ్ నెంబర్ 9 ,11 గ్రామాల మధ్య చేనులో పత్తి ఏరుతున్న మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన మూర్లె లక్ష్మి ( 21) ని పులి దాడి చేసి చంపివేసింది. మరుసటి రోజు అనగా నవంబర్ 30వ తేదీన సిర్పూర్ టి మండలంలోని దుబ్బగూడా గ్రామానికి చెందిన రౌతు సురేష్ పై పత్తి చేనులో మాట వేసి దాడి చేసింది. అదృశవశత్తు అతని భార్య కేకలు వేస్తూ, రాళ్లతో దాడి చేసి ప్రతిఘటించడంతో పులి సురేష్ ను వదిలి పారిపోయింది. అప్పట్లో అధికారులు సురేష్ను వెంటనే మంచిర్యాల్ హాస్పిటల్కు తరలించి చికిత్స చేయించగా అతను కోలుకుంటున్నాడు. అనంతరం మరుసటి రోజు ఆసిఫాబాద్ మండలంలోని యి ప్పల్ నవేగామ్ గ్రామ సమీపంలో సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మేకలమందపై దాడి చేసింది. డిసెంబర్ 5 వ తేదీన చింతల మన పెల్లి మండలంలోని రాణవెల్లి గ్రామ సమీపంలో గల మహారాష్ట్ర తీరాన ఉన్న కుర్తా ప్రాంతం వద్ద మేకల మందపై రాత్రి దాడి చేసి సుమారు 20 మేకలను ఈనెల ,6 న సిర్పూర్ టి మండలంలోని చీల పల్లి గ్రామానికి చెందిన జిల్లా నాగేష్ కు చెందిన గేదె దూడ పై దాడి చేసి హతమార్చింది. ఈనెల 17న సిర్పూర్ టి మండలంలోని మాకిడి రైల్వే ట్రాక్ పైనుండి పట్టాలు దాటుతుండగా యువకులు సెల్ఫోన్లో వీడియోలు తీశారు. ఈ విషయాన్ని ఆటగా అధికారులు ధ్రువీకరించారు. అలాగే ఈనెల 19 న కౌటాల మండలంలోని గుండె యి పెట్ గ్రామ శివారులో మిరప చేను రైతు జాడి నవీన్ చూసి భయంతో వెన్ను దిరిగి గ్రామంలోకి పరిగెత్తుకొని వచ్చి అటవీ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కాగజ్ నగర్ డివిజన్ అటవీశాఖ అధికారి వినయ్ కుమార్ సాహూ, ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ అటవీ సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని సందర్శించి పులి పాదముద్రల ఆధారంగా విషయాన్ని ధ్రువీకరించారు. శనివారం సిర్పూర్ టి మండలంలోని ఇటుకల పహాడ్ అటవీ ప్రాంతంలో గల యూకలిప్టస్ ప్లాంటేషన్లో పులి పాదముద్రలను గ్రామస్తుల అటవీ అధికారులు గుర్తించారు. పులులు ఎన్ని ఉన్నాయో, వాటి సంఖ్య పై అటవీశాఖ అధికారులు ఇప్పటికీ స్పష్టత ఇవ్వడం లేదు. మహారాష్ట్ర నుంచి వచ్చిపోయే పులులు ఎన్ని, ఇక్కడ ఎన్ని పులులు ఆవాసం ఏర్పరచుకొని ఉంటున్నాయో అన్న విషయం సైతం కూడా ఇక్కడ అధికారులకు, తెలియదు.. మరి వాటి గురించిన అవగాహన లేఖను, విషయాన్ని స్పష్టం చేయడం లేదు. అటవీశాఖ సిబ్బంది, అధికారులు ఉద్యోగాలు గ్రామాల్లో చేస్తూ.. పట్టణాల్లో నివాసాలు ఉండడంతో వారికి పులుల కదలికపై సమాచారం అంత పట్టడం లేదు. పులులకు సంబంధించిన, సంచారంపై, దారుల సంబంధించి ప్రజల నుంచి ఇచ్చే సమాచారం పైనే అటవీశాఖ అధికారులు ఆధారపడి పనిచేస్తున్నారని పలువురు మాట్లాడుకుంటున్నారు. మరి ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండి, ప్రజలకు కురులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుపుతే గాని ఇక్కడి ప్రజలను సంరక్షించే బాధ్యత వారిపై ఉంటుంది.

# పదవున్నా, లేకున్నా ప్రజలతోనే ఉంటా

**-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**





పరకాల, డిసెంబర్ 21 (జనం సాక్షి):

పదవనేది శాశ్వతం కాదని పదవున్నా,లేకున్నా ప్రజలతో ఉంటా ప్రజల్లోనే ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఆర్.ఆర్.గార్డెన్స్ లో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుమిషన్ ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాల, దామెర మండలాలకు చెందిన 650 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందచేసారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పదవున్నా లేకున్నా ప్రజల్లోనే ఉంటానని అన్నారు. సంవత్సర కాలంగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందనీ,బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకే శిలాఫలకాలు పెట్టె పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. సంగెం,గీసుగొండ శివారులో కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు భూసేకరణకు రైతుల సహకారం ఎంతో ఉందని,వారి సహకారంతోనే 1350 ఎకరాల భూమి సేకరణ చేయడం జరిగిందన్నారు. భూమి కోల్పోయిన రైతులకు మంచి ధర కల్పించడమే కాకుండా ఎకరాకు 100 గజాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. వస్త్ర పరిశ్రమలో ఏర్పాటవుతున్న కంపెనీలలో శిక్షణ పొందిన అందరికి ఉపాధి కల్పిస్తామని అన్నారు.

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జనగామలో ఏర్పాటుచేయాల్సిన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను చల్లా ధర్మారెడ్డి కోరిక మేరకు పరకాల నియోజకవర్గంలో ఏర్పాటుచేయడం జరిగిందనీ, ఎవరైతే కుట్టుమిషన్ శిక్షణ పొంది సర్టిఫికెట్ పొందుతారో వారికే కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మిషన్లపై పనిచేస్తూ ఆర్ధికంగా పురోగతి సాధించి కుటుంబాలకు ఆసరాగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ,పరకాల పట్టణ, దామెర మండలాల ప్రజాప్రతినిధులు,మాజీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధనగ్న ప్రదర్శనతో సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన




ములుగు బ్యూరో,డిసెంబర్21(జనం సాక్షి):-

ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె పన్నెండవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా శనివారం వినూత్నంగా అర్ధనగ్న ప్రదర్శన చేసి తమ సమస్యలు పరిష్కరించాలని తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఆలోపు పే స్కేల్ మరియు ప్రభుత్వ ఉద్యోగుల వలె సిసిఎల్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేయాలని, పిటిఐలకు 12నెలల వేతనం, ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా 10లక్షలు, ఆరోగ్య భీమా 5లక్షలు,మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, 61 సం.లు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా,మహిళా అధ్యక్షులు జీవనప్రియ,ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్,కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు రాజేశ్వరి, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి,దేవేందర్, వెంకటేశ్వర్లు, నీలంబాబు ,సుబ్బారెడ్డి,రజిత,అనిత, కళ్యాణి,ఈశ్వరి, చందన,స్పెషల్ ఆఫీసర్లు భాగ్యలక్ష్మి, పుష్పనీల, అశ్విని,వెంకటలక్ష్మి, లలిత,ఉమాదేవి, ప్రతిభ,శాంత ,విజయలక్ష్మి, రమణి తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం కూడలిలో కాంట్రాక్ట్ ఏ.ఎన్.ఎం ల రాస్తారోకో












వరంగల్ ఎంజీఎం, డిసెంబర్ 21(జనంసాక్షి):

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు,ఈ.సీ.ఎ ఎన్. ఎంలు,అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్.ఆర్డి ఏఎన్ఎంలు ఇతర అన్ని రకాల ఏ.ఎన్.ఎంలను రాత పరీక్ష లేకుండ యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ, వరంగల్ లోని ఎంజీఎం కూడలిలో రాస్తారోకో చేయడం జరిగింది. ఈ రాస్తారోకో వలన భారీగా వాహనాలు స్తంభించాయి. ఈ సందర్భంగా తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత,తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు 25 సంవత్సరాల నుండి రెగ్యులర్ కాకుండ,కనీస వేతనాలు అందక,ఇతర చట్టబద్ధ సౌకర్యాలు పొందకుండ దుర్భర జీవితాలను గడుపుతున్నారని, ప్రభుత్వాలు మారిన వీరి బ్రతుకులు మారకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు,గత 25 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు,నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వాలు నేటికీ రెగ్యులర్ చేయకపోవడం వలన రోడ్ ఎక్కవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన చెందారు, కాంట్రాక్టు ఏఎన్ఎం లు అందరు గతంలో రాత పరీక్ష రాసి మెరిట్ ప్రాతిపదికన రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పద్ధతిలో నియమించబడి 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి మళ్లీ రాత పరీక్ష రాయాలని చెప్పడం అత్యంత దుర్మార్గమని, ప్రభుత్వం వెంటనే పునరాలోచించి రాత పరీక్షను వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు,రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు గతంలో సమ్మె చేసిన సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పడిందని,ఆ కమిటీ ఎటూ తేల్చకుండనే ఈ నెల 29న రాత పరీక్ష తేదీని ప్రకటించడం వలన రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు రోడ్డు ఎక్కారని,వీరందరూ తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని, ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి వెంటనే రాత పరీక్షను తాత్కాలికంగానైనా వాయిదా వేసి ఏఎన్ఎంలతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు,లేనియెడల రేపు హైదరాబాదులో జరిగే సమావేశంలో నిరవధిక సమ్మెకు తేదీని ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు నర్మదా,సరోజ చంద్రకళ,ప్రభావతి ,సాంబ లక్ష్మి, మంజుల, పుష్పలత, విజయ,కవిత, భాగ్యలక్ష్మి,అనిత,రోజి పాల్గొన్నారు.

# ప్రేమ పూర్వక వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య**



స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 21 , ( జనం సాక్షి ) :

ప్రేమ పూర్వక వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు జరు పుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కేంద్రంలోని శివునిపల్లి కె ఆర్ గార్డెన్లో అధికారికం గా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదం, ఆ ప్రభు దీవెనలతోనే ఎంపీగా మీముందు ఉన్నానని అన్నారు. మీ అందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు. దేశంలో క్రిస్టియన్లపై బీజేపీ ప్రభుత్వం దాడుల కు పాల్పడుతుందని ఆరోపించారు. మణిపూర్ మైనారి టీలపై జరుగుతున్న దాడులపై కేంద్ర ప్రభుత్వం నిమ్మ కు నీరేత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశా రు. చిన్న పిల్లలు, మహిళలు అని చూడకుండా దాడు లు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూన్నామని అన్నారు. శాంతియుతంగా ఉండే క్రిస్టియన్లపై దాడులు చేస్తున్నా రని, దేశంలో ఎక్కడా ఇలాంటి సంఘటనలు జరగకూ డదని అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిం దని స్పష్టం చేశారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోమ్ మంత్రి రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ ని అవమానించడం సిగ్గు చేటని వెల్లడించారు. మన జీవితాలను నాశనం చేసే అధికారం ఎవరికీ లేదని అన్నారు. దేశంలో అన్నివర్గాల ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ప్రభు త్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, క్రిస్టియన్ సోదర, సోదరిమనుల కు మరోసారి ముందస్తు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో డి ఎస్ వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రవీందర్, తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయ శ్రీ, ఆర్ ఐ లు సతీష్, శ్రీకాంత్, నాయకులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, బూర్ల శంకర్, రాజేష్ నాయక్, కొలిపాక సతీష్, తెల్లాకుల రామకృష్ణ, ఫాతి కుమార్, ఎలిసన్, నీల శ్రీధర్,నరసింహులు,గుర్రం రాజు,వెంకటస్వామి, లక్ష్మి, సరిత, పాస్టర్లు బాలస్వామి, దేవవరం, క్రిస్టియన్ మత పెద్దలు,పాస్టర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లను బ్రతకనిస్తే అమ్మను గౌరవించినట్లే...




**జిల్లా మహిళా సాధికారత జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ పి.రమాదేవి..**

ములుగు/వెంకటాపూర్, డిసెంబర్ 21 (జనంసాక్షి):

శనివారం వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బాలలు %ఌ% మహిళా హక్కుల పరిరక్షణ చట్టాలపై జిల్లా మహిళా సాధికారత కో ఆర్డినేటర్ పి.రమాదేవి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్ట్ ఎన్.స్వప్న మాట్లాడుతూ బాలికలు స్వేచ్ఛగా ఎదగాలని,వారు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఎదగాలని చెప్పారు. అనంతరం బేటీ పడావో - భేటీ బచావో కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. అనంతరం జిల్లా బాలల పరరక్షణ విభాగం ఔట్ రీచ్ వర్కర్ ఎన్.స్వర్ణలత మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ చట్టాలు మరియు చైల్డ్ హెల్ప్ లైన్ -1098గురించి మరియు మహిళా సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్సియల్ లీటరసీ శిరీష మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా బాలికలు, మహిళలకు అందిస్తున్న వివిధ ఆర్థిక స్వావలంబన పథకాలను గురించి వివరించారు. అలాగే భరోసా సిబ్బంది స్వర్ణలత మరియు తిరుమలలు పిల్లలకు సైబర్ క్రైం మరియు పిల్లలపై లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ సర్వర్ అహ్మద్,ఉపాధ్యాయులు ఎం.సుమన్, అంగన్వాడీ టీచర్లు కి సరోజన, డి.సబిత, ఆశ వర్కర్ పి.రాజ్య లక్ష్మి మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయడానికే సైన్స్ ఫెయిర్

**డిఏవి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

గణపురం, డిసెంబర్ (జనం సాక్షి):



విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం గణపురం మండలం చెల్పూర్ కేటిపిపి లోని డి.ఏ.వి పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవిద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్లు శాస్త్రజ్ఞానాన్ని ప్రజలకు చేరవేసే ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో కేటిపిపి సి.ఈ ప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపల్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యతా రంగాలకు రుణాలు అందించాలి..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):




ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో డిఎల్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధికంగా పంట రుణాలను ఇచ్చేందుకు ఉత్సాహం చూపాలని, లబ్ది దారులకు జాప్యం లేకుండా రుణాలు అందివ్వాలని సూచించారు. రుణ లక్ష్యసాధనకు సమన్వయం అవసరమని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణ లక్ష్యం 1344.57 కోట్లు కాగా ఇప్పటివరకు 447.33 కోట్లు రుణ లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఇ, గృహ నిర్మాణాలు, ఎడ్యుకేషన్ రుణాలను క్షుణ్ణంగా సమీక్షించారు. బ్యాంకుల వారిగా వివిధ బ్యాంకు అధికారులతో వ్యవసాయ రుణాలను సమీక్షించారు. ప్రభుత్వ పథకాల అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని ఆదేశించారు. బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులను తరుచూ సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలి అన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్దిదారులకు అవగాహన పరిచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రైతు వేదికలల్లో ప్రతినెల సమావేశాలు చేపట్టి రుణ ప్రగతి పెంచేందుకు మండల స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా కోళ్ల ఫారాలు, సెరికల్చర్ యూనిట్లు నెలకొల్పేందుకు పెద్ద మొత్తంలో రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో వీధి వ్యాపారులకు రుణాలు సకాలములో ఇవ్వాలన్నారు.

అదేవిధంగా రుణ లక్ష్యాలను పెంచుతూ అత్యధిక మంది నిరుపేదలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంక్ అధికారులు సహకరించాలన్నారు. విద్యారుణాలు కూడా అధిక మొత్తంలో ఇవ్వాలని విద్యాభివృద్ధి కృషి చేయాలన్నారు. రికవరీ శాతం పెంచినపుడే బ్యాంకులో రుణాలు ఇచ్చేందుకు సుముఖత ఉంటుందని అధికారులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. జిల్లాలో ఆర్ ఎస్ ఈ టి ఐ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించాన్నారు. రుణాలు పొందిన లబ్ధిదారులు రుణాల వినియోగంలో అధికారులు వెన్నంటి ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ అలీ బాబా, డి.ఆర్.డి.ఏ., పి.నరేష్, ఎల్.డి.ఎం. ఎ.తిరుపతి, జిల్లా అధికారులు బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు, మేనిఫెస్టోలపై బిఆర్ఎస్ అబద్దాలు

- కాళేశ్వరంతో ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదు
- దళితుడిని సిఎం చేస్తానని దగా చేసిన కెసిఆర్
- అసెంబ్లీలో హరీష్ రావు వ్ఆయఖ్యలపై మండిపడ్డ కోమటిరెడ్డి



హైదరాబాద్, డిసెంబర్21 (జనంసాక్షి) : అసెంబ్లీలో కాళేశ్వరం నీళ్లపై జగడం మొదలైంది. మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటి రెడ్డి సవాల్ విసిరారు. నల్గొండ జిల్లాకు కాళేశ్వం నీరు చేరాయన్నా దానిపై సభలో గందగోళం ఏర్పడింది. దీంతో మంత్రి కోమటి రెడ్డి సభలో మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో కాళేశ్వరం నీళ్లు ఒక్క ఎకరానికి ఇచ్చినట్లు నిరూపించినా తాను రాజీనామా చేస్తానని మంత్రి అన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఏం మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. చర్చకు రావాలని హరీష్ రావు, కేటీఆర్ లకు సవాల్ విసిరిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండకు నీళ్లు ఎవరు ఇచ్చారో అడగాలని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాలో ఎకరాకు కాళేశ్వరం నీళ్లు ఇచ్చారని నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వల్లే ఏఎంఆర్‌బీ వచ్చిందని గుర్తు చేశారు. తన బావ, మామ నల్గొండ ప్రజలను చంపేస్తారా? వాళ్ళని చంపేయండి అని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీని సరిచేస్తున్నారన్నారు. అందుకు కూడా తన బావ, మామ అడ్డుపడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంటు ఇవ్వలేదన్నారు. 24గంటల కరెంట్ ఇవ్వలేదని లాగ్ బుక్స్ తెచ్చి చూపిస్తా అన్నారు. ఎక్సైజ్ టెండర్లు ఒక ఏడాది ముందు పెట్టారు.. రూ.2 వేల కోట్లు ముందుగా వసూలు చేశారన్నారు. కేటీఆర్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో కేవలం 14 గంటల కరెంటు మాత్రమే ఇచ్చారన్నారు. నేను సబ్ స్టేషన్ వెళ్లి చెక్ చేశానని తెలిపారు. నేను ఎమ్మెల్యే, ఎంపీగా గత పదేళ్లుగా పని చేశానని సభలో తెలిపారు. కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంటు ఇవ్వలేదన్నారు. ఎక్సైజ్ టెండర్లు 2లక్షలు పెట్టీ రూ.2వేల కోట్లు వసూళ్లు చేశారు? ఆ డబ్బులు ఎక్కడికి వెళ్ళాయో తెలీదన్నారు. తెలంగాణ వచ్చాక నష్టపోయిన జిల్లా నల్గొండ అని తెలిపారు. తెలంగాణ వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తా అన్నారు కేసీఆర్ మాట తప్పారని తెలిపారు. హామీల గురించి, మేనిఫెస్టోల గురించి బిఆర్ఎస్ మాట్లాడడంవిడ్డూరంగా ఉందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన..వందేళ్లు వెనక్కి తీసుకెళ్ళారని కీలక వ్యాఖ్యలు చేశారు. కూలిపోయే ప్రాజెక్టులు మాత్రమే కట్టారన్నారు. ఇంటింటికి నీళ్లు ఇయ్యకపోతే ఓట్లు అడుగా అన్నావ్ అన్నారు. సిరిసిల్లకు పోదాం ఏ ఇంటికి నీళ్లు వస్తున్నాయో తెలుస్తుందన్నారు. నల్గొండ జిల్లా సూర్యాపేటకు వెళ్దాం అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టింది ఎవరు? అని ప్రశ్నించారు. బావ,బామ్మర్దికి నల్గొండ జిల్లాపై కోపం ఎందుకని మండిపడ్డారు. మాకు విషం ఇచ్చి చంపండని మంత్రి తెలిపారు. ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్.. దాని పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దే. భారాస పాలనలో నీళ్లు, విద్యుత్.. ఏమీ ఇవ్వలేదు. వాళ్ల పాలనలో కూలిపోయే ప్రాజెక్టులు కట్టారు. మిషన్ భగీరథ ద్వారా కుళాయి నీళ్లు వచ్చాయని ప్రజలు చెబితే.. మరో సారి ఓట్లు అడగం. మిషన్ భగీరథలో రూ.50 వేలకోట్లు తినేశారు' అని కోమటిరెడ్డి ఆరోపించారు. అయితే మంత్రి ఆరోపణలను భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు. 'మిషన్ భగీరథకు అయిన ఖర్చు రూ.28 వేల కోట్లు. రూ.50 వేల కోట్లు తిన్నారని మంత్రి కోమటిరెడ్డి ఎలా మాట్లాడతారు? మంత్రి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలి. కాళేశ్వరం ద్వారా నల్గొండ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాం. నల్గొండలో వైద్య కళాశాల పెట్టింది కేసీఆర్. ఉమ్మడి నల్గొండలో యాదాద్రి పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశాం' అని హరీశ్ రావు అన్నారు.



# సింగరేణికి ఎనర్షియా అవార్డు ప్రదానం

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

సింగరేణి సంస్థకు జాతీయస్థాయి లో అత్యుత్తమ పర్యావరణహిత మైనింగ్, సోలార్ ఉత్పాదక సంస్థగా ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డును శుక్రవారం రాత్రి విశాఖపట్నంలో బహూకరించారు. ఎనర్షియా 17వ పర్యావరణ మైనింగ్ మరియు సాంప్రదాయేతర ఇంధన వనరుల జాతీయస్థాయిలో ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టైనబుల్ కోల్ మైనింగ్ అండ్ ఆపరేషన్ విత్ రెన్యువబుల్ ఎనర్జీ అనే అవార్డును కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ ఛైర్మన్ ఘన్ శ్యామ్ ప్రసాద్ నుండి సింగరేణి సంస్థ సీఎండీ తరఫున డైరెక్టర్ ఇ అండ్ ఎం. డి సత్యనారాయణ రావు, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి.ఎం సుభాని స్వీకరించారు. శనివారం ఉదయం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జీఎం (కో ఆర్డినేషన్) ఎస్ డి ఎం సుభాని ఈ అవార్డును సంస్థ ఛైర్మన్ మరియు ఎండి ఎన్ఎన్ బలరామ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటు కు సిద్ధం కావడం, భారీ జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాలు తయారీ, భారీగా మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలకు గుర్తింపు లభించిందన్నారు. జాతీయస్థాయిలో ఈ అవార్డు రావడం ఎంతో స్ఫూర్తిని కలిగిస్తుందని, ఇక ముందు కూడా సింగరేణి సంస్థ పర్యావరణహిత మైనింగ్ ను మరింతగా పెంపొందిస్తూ సోలార్ విద్యుత్తు కూడా పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు.

## రైతు నేస్తం ప్రచురణలు సగం ధరకే 50 శాతం రాయితీ

హైదరాబాద్, డిసెంబర్ 21 (జనంసాక్షి) : రైతు నేస్తం పబ్లికేషన్స్ వారు స్టాల్ 330 లో చౌదరి చరణ్ సింగ్ జన్మ దినోత్సవం, జాతీయ రైతు జనోత్సవం నేపథ్యం లో హైదరాబాద్ లో జరుగుతున్న జాతీయ పుస్తక ప్రదర్శన లో 50 శాతం రాయితీ మీద పుస్తకాలు ఇస్తున్నారు. వారి 100 కు పై గా చేసిన పబ్లికేషన్స్ కు ఈ రాయితీ వర్తిస్తుంది. సిరి ధాన్యాలు, పాక సిరి, మిద్దెతోట, ఔషద వేదం, చేపల పెంపకం, సిరి పాకం, కలుపు యాజామాన్యం, జీవాలు యాజమాన్యం తో పాటు వ్యవసాయ,అనుబంధ రంగాల పుస్తకాలు ఎన్నో... ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచారము పంట పొలాలు కు చేర్చటం లో భాగంగా రైతు నేస్తం పబ్లికేషన్స్ వారు తెచ్చిన 100 కు ప్రచురణలు ను సగం ధర కే ఇస్తున్నట్లు రైతు నేస్తం చైర్మన్ డాక్టర్ యడ్లపల్లి వేంకటేశ్వర రావు తెలిపారు

# రైతులపై మొసలి కన్నీళ్లు ఆపాలి

- నిజంగానే వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ పాయల శంకర్



హైదరాబాద్, డిసెంబర్21 (జనంసాక్షి) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ అంటే ఏమనుకుంటున్నావ్ కేటీఆర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ గురించి మాట్లాడితే ఏమైందో తెలుసు కదా? అని వార్నింగ్ ఇచ్చారు. రైతు భరోసా చర్చలో బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. కో-ఆపరేటివ్ బ్యాంకులలో 65 నుంచి 70శాతం రుణమాఫి కాలేదన్నారు. రెండు లక్షల రుణమాఫి ఎప్పటి వరకు పూర్తి చేస్తుందీ స్పష్టం చేయాలన్నారు. రైతుల కాంగ్రెస్ పార్టీని నమ్మారు కాబట్టి అధికారం కట్టబెట్టారన్నారు. పది ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రైతు బంధు ఇవ్వనంటే బాధేస్తుందన్నారు. 25 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న రైతులు ఎక్కువగా ఉండరని తెలిపారు. నాయకులకు ఫామ్ హౌస్ లు ఉన్నాయన్నారు. చివరకు బీజేపీ వాళ్లు కూడా మాట్లాడుతున్నారని కేటీఆర్ అంటున్నారు. ఉమ్మడి పది జిల్లాలను పాలించిన మీకే అంత ఉంటే 750 జిల్లాలను పాలిస్తున్న మాకెంత ఉండాలి అని ప్రశ్నించారు. సభలో చిన్నచూపు చూసి మాట్లాడడం బాధ కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాటలు 2014కంటే ముందు ఈ రాష్ట్రంలో వ్యవసాయం, రైతులు లేనట్లుందన్నారు. భూమి శిస్తు మీదనే ఆధారపడి ఆ నాడు పాలన సాగేదన్నారు. రైతులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తాము చేసినం అంటే తాము చేసినమని చెప్పుకుంటున్నాయని తెలిపారు. రైతులకు కేంద్రం ఇచ్చిన సహాయాన్ని గత ప్రభుత్వం చెప్పలేదని అన్నారు. తెలంగాణలో కోటి ఇరువై లక్షల పత్తి కేంద్రం కొనుగోలు చేయకపోతే వేలాది మంది రైతులు ఇబ్బంది పడేవారన్నారు. రూ.8 లక్షల 50వేల సోయాబిన్ ను కేంద్రమే కొంటుందని తెలిపారు. జనవరిలో రైతు భరోసా ఇస్తామనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు ఉంది సంతోషం అన్నారు. హోటల్ లో టిఫిన్ చేస్తే టిప్పు ఇస్తాం.. రైతు పండించిన టమాటా కిలో పది హేను అంటే పదికి ఇవ్వమని అడుగుతున్నామన్నారు. రైతులను అవమానిస్తున్నామన్నారు. రైతు బిడ్డలకు కార్పొరేట్ విద్యా సంస్థల్లో 90శాతం సబ్సిడీ ఇవ్వాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రిలో రైతులకు 90శాతం సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఆరోగ్య శ్రీ అంటే కార్పోరేట్ ఆసుపత్రులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ పొలాలకు రోడ్లు వేయండి అన్నారు. వర్షాకాలం లో పొలాలకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ పొలాలకు రోడ్లు వేసేందుకు వచ్చే బ్జడెట్ లో నిధులు కేటాయించాలని తెలిపారు. పది లక్షలతో రైతులు ఇళ్లు కట్టుకుంటామంటే బ్యాంకులకు గ్యారంటీ ఇచ్చే అవకాశం లేకుండా చూడాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వ్యవసాయ రంగాన్నీ అనుసంధానం చేయాలన్నారు. పంటల బీమా పథకాన్ని అమలు చేస్తే ప్రభుత్వానికీ భారం తగ్గుతుం దన్నారు. పాతతరం విత్తనాల చట్టాన్ని మార్చాలన్నారు. నకిలీ విత్తనాలు ఇచ్చి రైతులను మోసం చేసిన వాళ్లు కనీసం 90రోజులు జైలు నుండి బయటకు రావద్దని తెలిపారు. ప్రపంచంతో రైతు పోటీ పడేలా ప్రోత్సహించాలని అన్నారు. ఎన్ని సబ్సిడీలు, రుణమాఫీలు ఇచ్చిన రైతులు బాగపడ్డారు అన్నారు. సభా సమయాన్ని వృథా చెస్తున్నారు తప్పైతే సలహాలు, సూచనలు ఇవ్వడం లేదన్నారు. రైతులకు వ్యవసాయ పని ముట్లు అవసరం అన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ పనిముట్ల కింద ట్రాక్టర్లను బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చుకుందన్నారు. వ్యవసాయానికి అనుబంధమైన పరిశ్రమలపైన దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు.

## హైవేపై 8సార్లు పల్టీలు కొట్టిన కారు

జైపూర్, డిసెంబర్ 21 (జనంసాక్షి) : హైవేపై వేగంగా వెళ్లిన కారు అదుపు తప్పింది. రోడ్డుపై 8 సార్లు పల్టీలు కొట్టింది. అయితే అదృష్టవశాత్తు ఆ కారులో ప్రయా ణించిన ఐదుగురు వ్యక్తులకు చిన్నగాయ మైనా కాలేదు. పైగా అక్కడున్న వారిని టీ అడిగారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడి యాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం కొందరు వ్యక్తులు నాగౌర్ నుంచి బికనీర్ వెళ్లేందుకు ఎస్‌యూవీలో ప్రయాణిం చారు. అయితే హైవేపై వేగంగా వెళ్తున్న ఆ కారు ఒక మలుపు వద్ద అదుపుతప్పింది. డ్రైవర్ స్టీరింగ్‌పై కంట్రోల్ తప్పడంతో ఆ కారు రోడ్డుపై ఎనిమిది సార్లు పల్టీలు కొట్టింది. రహదారి పక్కన ఉన్న కారు షోరూమ్ గేట్‌ను బలంగా ఢీకొట్టి ఆగింది. కాగా, కారు పల్టీలు కొడుతుండగా డ్రైవర్ కిందకు దూకేశాడు. కారులోని మిగతా నలుగురు వ్యక్తులు ప్రమాదం తర్వాత కిందకు దిగారు. అదృష్టవశాత్తు ఎవరికీ కూడా చిన్న గాయమైనా కాలేదు. ఈ సంఘ టన తర్వాత కారు షోరూమ్‌లోకి వెళ్లిన ఆ వ్యక్తులు తమకు టీ ఇవ్వాలని అడిగినట్లు అక్కడున్న ఆ ఏజెన్సీ అధికారి తెలిపారు. కారు ఎనిమిది సార్లు పల్టీలు కొట్టినప్పటికీ అందులో ప్రయాణించిన వ్యక్తులు అద్భుతంగా ప్రమాదం నుంచి తప్పించుకున్నట్లు చెప్పారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## శాసన సభ పదినిమిషాల ఆలస్యాన్ని తప్పబట్టిన హరీశ్‌రావు

- గత ప్రభుత్వంలో ఏనాడూ ఇలా జరగలేదు



హైదరాబాద్, డిసెంబర్ 21 (జనంసాక్షి) : గత ప్రభుత్వం హయాంలో ఏనాడూ శాసన సమావేశాలు ఆలస్యంగా ప్రారంభం కాలేదని, ప్రజాప్రతినిధులే సభా నిబంధనలు పాటించకుంటే ఎలా అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ అనుమతితో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడారు. సమయం 10:10 కావొచ్చింది. ఈ సెషన్‌లో ఏ ఒక్క రోజు కూడా అసెంబ్లీ పది అంటే పది గంటలకు ప్రారంభం కాలేదు. మీరు లాస్ట్ సెషన్ చూడండి.. పదేండ్లు సభ నడిపితే.. పది అంటే పది గంటలకు కచ్చితంగా ఠంచన్‌గా సభ నడిపాం. సభ సమయ పాలన పాటించడం ముఖ్యం. ప్రతి రోజు ఈ సెషన్‌లో 5, 10, 15 నిమిషాలు ఆలస్యంగా సభ ప్రారంభం కావడం కరెక్ట్ కాదు. సభ అందరికీ ఆదర్శంగా ఉండాలి. మనమే ఇలా ఆలస్యంగా నడపడం కరెక్ట్ కాదని మనవి చేస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనంతరం స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ ప్రారంభించారు. రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు.

# రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర మీది

- కెటిఆర్‌పై మంత్రి సీతక్క విమర్శలు



హైదరాబాద్, డిసెంబర్21 (జనంసాక్షి) : రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. అసెంబ్లీలో రైతు బంధుపై చర్చ సందర్భంగా కౌలు రైతులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అద్దె ఇంట్లో ఉంటున్న వ్యక్తి యజమాని అయితే కౌలు రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వాలి.. కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నాడు మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమ ప్రేమను చాటుకుంటున్నారని ఆమె అన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ రైతు బంధు ఇవ్వలేదని, పట్టా బంధు, పట్టా ఉన్నవారికే రైతుబంధు ఇచ్చారని, కౌలు రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు పట్టా అందలేదని ఆమె అన్నారు. రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారని, అయితే ఇది రుణమాఫీ కాదని, వడ్డీ మాఫీ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. రుణమాఫీ పేరుతో ఆ రోజు పెట్టిన నిబంధనల వల్ల నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీలో కొందరికి అర్హత లేదన్న మాట వాస్తవమేనని ఆమె అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు అన్నీ చేశామని, ఇంకా రూ.30 వేల కోట్ల రుణమాఫీ ఎందుకు పెండింగ్ లో ఉందో కేటీఆర్ చెప్పాలన్నారు. భూమి లేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.కి గ్యాస్ ఇచ్చింది. రూ.500 ఇవ్వబోతోంది. భరోసా కింద 12వేలు, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో భూమిలేని పేదలకు ఏం ఇచ్చారో మంత్రి సీతక్క చెప్పాలని డిమాండ్ చేశారు.

# సింగరేణి బొగ్గు రవాణాకు పూర్తి సహకారం

- డిమాండ్ మేరకు రేకులను అందుబాటులో ఉంచేలా చర్యలు
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ హామీ

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



రానున్న రోజుల్లో థర్మల్ కేంద్రాల్లో బొగ్గు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు రవాణా సాఫీగా సాగేందుకు ఇకపై రోజుకు కనీసం 40 రేకులను అందుబాటులో ఉంచాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను కోరారు. దీనిపై దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ సానుకూలంగా స్పందించారు. రైల్ నిలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయడం కోసం రోజుకు 40 రేకుల అవసరం ఉందన్నారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ స్పందిస్తూ దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే ఎన్నో ఏళ్ళుగా సమన్వయంతో సేవలు అందిస్తున్నాయని, ఇకపైనా డిమాండ్ మేరకు రేకులను పెంచడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సింగరేణి జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రపతి పర్యటన





హైదరాబాద్, డిసెంబర్ 21 (జనంసాక్షి) : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది, పర్యటన విజయవంతంగా ముగిసింది. భారత రాష్ట్రపతి ఈ నెల 17 న హైదరాబాదుకు చేరుకున్నారు. ఈ 5 రోజుల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ పనులు, సాంస్కృతిక కార్యక్రమాలను రాష్ట్రపతి ప్రారంభించారు. ఈ పర్యటన ముగించుకుని శనివారం హకీంపేట ఏయిర్‌పోర్టు నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్ళిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, భారత గనుల మంత్రిత్వ శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మేడ్చెల్ - మల్కాజగిరి జిల్లా కలెక్టరు గౌతం, ఇతర అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.



# రైతుభరోసాపై తుది నిర్ణయం తీసుకోలేదు

- స్వల్పకాలిక చర్చలో మంత్రి తుమ్మల వెల్లడి



హైదరాబాద్, డిసెంబర్21 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. 'మేం ఇచ్చిన నోట్‌లో రైతు భరోసాపై ఏమీ చెప్పలేదు. గత ప్రభుత్వంలో జరిగిన విధివిధానాలే సభ ముందు ఉంచాం. భారాస ఏది చెబితే.. అది అమలు చేయాలనే ఆలోచన వారికి ఉంది. ఏ పంటకు ఎంత ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదు. సభలో సభ్యుల సూచనల తర్వాతే నిర్ణయిస్తాం. పత్తి, చెరకుకు ఏం చేయాలనేది సభ్యులు చెబితే.. చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రైతుబంధులో కోతలు విధిస్తామని మేం చెప్పలేదు. ప్రజలు, సభ్యుల అభిప్రాయం ప్రకారం విధివిధానాలు నిర్ణయిస్తాం' అని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు 7వరోజు ప్రారంభమయ్యాయి. ఉదయం శాసనసభ ప్రారంభం కాగా స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చను ప్రారంభించారు. రైతు భరోసా పక్రియపై సభ్యులు సలహాలు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలను సంక్రాంతి పండుగ నాటికి ఖరారు చేసి అనంతరం రైతు భరోసా చెల్లింపులు జరుపుతామని మంత్రి ప్రకటించారు. ఈ చర్చలో భాగంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017-18లో రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి సీజన్‌కు ఎకరాకు రూ.4వేలు రైతుల ఖాతాల్లో జమ చేసిందని, 2018-19లో ఈ మొత్తాన్ని రూ.5వేలకు పెంచామన్నారు. ఈ పథకంలో పేర్కొన్నట్లు భూమిని సాగుచేసే రైతులకు మాత్రమే ఇవ్వాలని, అయితే ఈ పథకం అమలులో చాలా తేడా ఉందన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370